PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 157 పేజీలు : 10+4 వెల : 6.50


## తెలంగాణ, ఎపికి
# కొత్త సిజెలు

**కొలీజియం సిఫారసు**

రాష్ట్ర హైకోర్టు సిజెగా జస్టిస్ అలోక్ అరధే, ఎపికి ధీరజ్‌సింగ్ ఠాకూర్

మరో ఐదు రాష్ట్రాలకూ సిజెల నియామకం



తెలంగాణ, ఎపి హైకోర్టు సిజెలుగా జస్టిస్ అలోక్ అరధే, ధీరజ్‌సింగ్ ఠాకూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ / హైదరాబాద్,జూలై 6:** తెలంగాణ హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తి రాబోతున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి కొత్త సీజేగా జస్టిస్ అలోక్ అరధే నియామకానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఎపి హైకోర్టుకు కొత్త సిజెగా ధీరజ్ సింగ్ ఠాకూర్ రానున్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను... పదోన్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సు చేసిన కొలీజియం... ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ పేరును సిఫార్సు చేసింది. కాగా. రాయ్‌పూర్‌లో 1964 ఏప్రిల్ 13న జన్మించిన జస్టిస్ అలోక్ అరధే 1988 జూలై 12న న్యాయవాదిగా ప్రస్థానం ప్రారంభించారు. మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా 2009 డిసెంబర్ 29న నియమితులయ్యారు. జమ్ముకశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా 2016 సెప్టెంబర్ 16న బదిలీ అయిన జస్టిస్ అలోక్ అరధే... ఆ రాష్ట్ర జ్యూడిషియల్ అకాడమీకి,లీగల్ సర్వీసెస్ అథారిటీకి చైర్మన్‌గా చేశారు. జస్టిస్ అలోక్ అరధే 2018లో మూడు నెలల పాటు జమ్ముకశ్మీర్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగాను వ్యవహరించారు. కర్ణాటక హైకోర్టు జడ్జిగా 2018 నవంబర్ 17 నుంచి కొనసాగుతున్న జస్టిస్ అలోక్... కొంతకాలంగా కర్ణాటక తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు.

**మరో ఐదు రాష్ట్రాలకూ సిజెలు**

సుప్రీంకోర్టు కొల్లిజియం ఏడు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధానన్యాయమూర్తుల నియామకానికి సిఫారసులుచేసింది. వీటినికేంద్ర న్యాయమంత్రిత్వశాఖ ఆమోదించి నోటిఫైచేసింది. డాక్టర్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, సంజీవ్‌ఖన్నాలతో కూడినకొల్లిజియం ఈ మేరకు సిఫారసులు

≫2



# 16 రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**వాతావరణశాఖ హెచ్చరిక**

**న్యూఢిల్లీ,జులై 6:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. రుతుపవనాల రాక ఈసారి కాస్త ఆలశ్యం అయినప్పటికీ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. దీనితో పలు రాష్ట్రాల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు పడుతున్నాయి. రానున్న 24 గంటల్లో గోవా, మధ్య మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. వీటితోపాటు ఒడిశా, గుజరాత్, చత్తీస్‌ఘర్, కోస్తా, కర్ణాటక, కేరళలో కూడా పలుజిల్లాల్లో భారీనుంచి

≫2

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల
# డిఎన్‌ఎ ఒక్కటే

రాష్ట్రంలో నిజాం తరహా పాలన సాగుతోంది

ఏ వ్యాపారం చేయాలన్నా బిఆర్‌ఎస్ నాయకులకు వాటా ఇవ్వాలి

మోడీ సభను ప్రజలు విజయవంతం చేయాలి

రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపి సంజయ్

**హైదరాబాద్, జులై 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రెండు పార్టీల డిఎన్‌ఏ ఒక్కటేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిఆర్‌ఎస్‌కు ఓటు వేసినట్టేనని, బిఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు ఓటు వేసినట్టేనని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నగర బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ అధ్యక్షులు బండి సంజయ్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిమయం అయిందని, అన్ని రంగాల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, కల్వకుంట్ల

≫2



2లో

గురువారం భోపాల్‌లో ఆదివాసీ యువకుడి కాళ్లు కడుగుతున్న మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్

**ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన**

## బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన ఎంపి సిఎం చౌహాన్

**రామగుండం మెడికల్ కాలేజీలో**

## సింగరేణి పిల్లలకు 50% రిజర్వేషన్లు

**ఎక్స్‌సర్వీస్‌మెన్ పిల్లలకూ రిజర్వేషన్**

**మార్గదర్శకాలతో జిఒ విడుదల**

3లో

# ధరణి ఫైళ్లు బయట పెడతాం

**ఆధారాలతో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తాం**

**ధరణిలో పెట్టుబడిదారులు ఎవరో కేంద్రం నిగ్గు తేల్చాలి**

**భూమి డిక్లరేషన్‌ను విడుదల చేసిన పిసిసి చీఫ్ రేవంత్**



హైదరాబాద్‌లో గురువారం మీడియాతో రేవంత్

**హైదరాబాద్, జూలై 6 ప్రభాతవార్త:** ప్రజలకు, మీడియాకు ధరణికి సంబందించిన టెర్రాసిస్ కంపెనీ మాత్రమే కనిపిస్తుందని, కానీ దీని వెనుక పెద్ద మాఫియా దాగుందని అందుకు సంబంధించిన ధరణి ఫైల్స్‌ను ఆధారాలతో సహా సీరియల్‌గా బయటపెడతామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. దోపిడీలపై అన్ని ఆధారాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, ధరణిలో పెట్టుబడిదారులు ఎవరో కేంద్ర ప్రభుత్వం నిగ్గుతేల్చాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ విసుతున్నానని అన్నారు. ధరణి రూపేణా ప్రజల ఆస్తులు, భూములు, వ్యక్తిగత వివరాలు విదేశీయుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ధరణి పోర్టల్‌లో బ్రిటీష్ ఐలాండ్‌కు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని అన్నారు. ధరని మొత్తం యువరాజు మిత్రడు గాదె శ్రీధర్‌రాజు చేతిలో ఉందని, దారిదోపిడి దొంగల కంటే భయంకరమైన దోపిడి జరుగుతుందన్నారు. లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం అవుతున్నాయన్నారు. అన్ని వివరాలు మా దగ్గర ఉన్నాయన్నారు. ధరణి పోర్టల్ నిర్వహణ విదేశీయులు చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. అందరి వివరాలు విదేశీయులు గుప్పిట్లో ఉన్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. ధరణిలోని అనేక లోటుపాట్లను ఆసరాగా తీసుకుని నిషేధిత జాబితాలోని భూములను అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసి వెంటనే ప్రొహిబిషన్ లాక్ చేస్తున్నారన్నారు. ధరణి పోర్టల్ మొత్తం కెటిఆర్ మిత్రులు శ్రీధర్ చేతిలో ఉందని, శ్రీధర్ వద్ద ఉన్న తాళంతో ధరణిని ఎప్పుడైనా తెరవవచ్చునని, ఒకరిపేరుతో ఉన్న భూమిని మరొకరి పేరు మీద మార్చేయవచ్చు అన్నారు. ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టించడం, అనంతరం వాటిని బదలాయించడం, ఆ తరువాత లే అవుట్లు వేసి అమ్ముకోవడం ఈ తతంగం నడుస్తుందన్నారు. దేవాదాయ భూములను అక్రమంగా ఫార్మాకంపెనీలకు కట్టబెట్టాలని చూశారన్నారు. ధరని పోర్టల్‌ను రద్దు చేస్తానంటూ కెసిఆర్ భయపడుతున్నారన్నారు. ఈ విషయంలో సిఎం ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. ధరణిని రద్దు చేసి అంతకంటే మెరుగైన పోర్టల్‌ను తీసుకుని వస్తామన్నారు. కెసిఆర్ భూ అక్రమాలను కూడా బయటపెడతామన్నారు. కేంద్రం తలుచుకుంటే ధరణి వెనుకున్న ఆర్థిక నేరాలను బహిర్గం చేయొచ్చు అన్నారు. గజ్వేల్‌లో 1500 ఎకరాల అసైన్డ్ భూములను చట్ట విరుద్దంగా ప్రభుత్వం

≫2

## జల్.. జంగిల్.. జమీన్..
# 'భీం' కల సాకారం

**పోడు హక్కు పత్రాలు పంపిణీ చేసిన మంత్రులు కెటిఆర్, కొప్పుల**

**కుటీర వ్యాపారం పథకం లబ్ధిదారులకు ఆర్థిక సహాయం**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** 70 ఎండ్లలో భారతదేశంలో ఏప్రభుత్వం చేయనంత అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని మంత్రి కేటిఆర్ అన్నారు.పట్టణంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో గురువారం పోడు భూములను సాగు చేసుకుంటున్న 1614 మంది గిరిజనులకు లబ్ధిదారులకు 2558 ఎకరాల హక్కు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ గిరిజనుల దశాబ్ధాల కలను సాకరం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ దే అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయితీలగా చేసి 3వేల గిరిజన సర్పంచులు, 30 వేల గిరిజన వార్డ్ మెంబర్‌లుగా చేయడం జరిగిందాన్నరు.గ్రామ పంచాయితీలుగా చేయడమే కాకుండా సమగ్ర అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నో ఎండ్లు పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనులు, అదివాసుల చిరకాల కోరిక నేరవేరిందని అన్నారు. జెల్ జంగల్ జమీన్ నినాలతో కొమురం భీం కలలను సాకారం చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో లక్ష 51వేల మంది

≫2






పెరిగిన ధరలపై డెహారాడూన్‌లో గురువారం ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల డిఎన్ఎ ఒక్కటే

>> కుటుంబం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కల్వకుంట్ల కుటుంబం పూర్తిగా అధికారం చేతిలో పెట్టుకుని రాష్ట్రాన్ని మోసం చేసిందని విమర్శించారు. ప్రజాధనాన్ని దోపిడి చేస్తుందని, కెసిఆర్ దేశంలోని అన్ని కుటుంబ పార్టీలకు డబ్బులు ఇస్తానన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో ఏ వ్యాపారం చేయాలన్న రాష్ట్రంలో వాటా అడుగుతున్నారన్నారు. ప్రైవేటు బిజినెస్‌లో సైతం వాటా అడుగుతున్నారని అన్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థను కల్వకుంట్ల కుటుంబం నిర్వీర్యం చేసిందన్నారు. తమ కుటుంబానికి అనుకూలంగా వినియోగించుకుంటుందన్నారు. పథకం ప్రకారం సోషల్ మీడియాలో బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పొత్తులు పెట్టుకుంది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అన్నారు. మేము ఎప్పుడు బిఆర్ఎస్‌తో కలవలేదని, దీనిని ప్రజలు ్ర అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. ప్రధాని స్వయంగా కుటుంబ పాలన పోవాలని చెప్పారన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. గతంలో అధికారం పంచుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు బిజెపిని విమర్శించే హక్కులేదన్నారు.

చేయిగుర్తుపై గెలిచి కారెక్కి బిజెపిని విమర్శిస్తున్నారన్నరు. ప్రజల కోసం పోరాటం చేసే పార్టీ బిజెపి, మొన్న ఎన్నికల్లో 19 మందిని కాంగ్రెస్ గుర్తుపై గెలిపిస్తే కెసిఆర్ ముద్దు అని బిఆర్ఎస్‌కు వెళ్లిపోయారన్నారు. శాసనమండలిలో ఎమ్మెల్సీలు అందరూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేరలేదన్నారు.

ఎక్కడ బంగారు తెలంగాణ అయింది. కల్వకుంట్ల కుటుంబం బంగారమైంది. తెలంగాణ సమాజం బంగరమయమైందా? అంటూ ప్రశ్నించారు. దశాబ్ది ఉత్స వాల పేరుతో ప్రజలను మభ్యపెట్టారన్నారు. 21 రోజులు పాటు అబద్దాలు ప్రచారం చేశారని, రూ.100కోట్లు ఖర్చుపెట్టారన్నారు. అన్ని రంగాలలో వఫలం అయ్యారన్నారు. ఇతర రాష్ట్రాల్లో సగటున 15శాతం కేటాయింపులు ఉన్నాయన్నారు. తెలంగాణలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయన్నారు.

ఈనెల 8వ తేదిన ప్రధానమంత్రి నరేంద్రమోడి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారన్నారు. తరువాత బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. 150 ఎకరాల స్థలంలో రైల్ వ్యాగన్‌ల తయారీ యూనిట్‌కు భూమిపూజ చేస్తారన్నారు. నెలకు 200 వ్యాగన్ల తయారీ కెపాసిటీ ఉంటుందన్నారు. మొదటి దశలో కేంద్రం వ్యాగన్ ప్యాక్టరీ కోసం రూ.521 కోట్లు ఖర్చుపెట్టబోతుందన్నారు. వివిధ జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.1.20లక్షల కోట్ల రూపాయలకుపైగా జాతీయ రహదారుల అభివృద్ధికి ఖర్చుచేసినట్లు రూ.550కోట్ల అభివృద్ధి పనులకు 8వ తేదిన ప్రధాని శంకుస్థాపన చేస్తారన్నారు.

# 18న ఎన్డీయే సమావేశానికి వెళ్లనున్న టిడిపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై6:** కేంద్రంలోని అధికార పక్షం ఎన్డీయే ఈనెల 18న కీలక సమావేశం ఏర్పాటు చేసుకుంది. ఈ సమావేశానికి ఏపీ నుంచి టిడిపి హాజరవుతున్నట్లు సమాచారం. గతంలో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ రెండు పార్టీల మధ్య అంతగా సత్సంబంధాలు లేవు. కానీ ఇప్పుడు తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిజెపితో సఖ్యత కోరుకుంటున్నారు. ఈనెల 18న ఢిల్లీలో జరిగే ఎన్డీయే సమావేశానికి హాజరు అయ్యేందుకు చంద్రబాబుకు బిజెపి అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ఈ సమావేశం తర్వాత ఎన్డీయేలో చేరికపై చంద్రబాబు కీలక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వంతో వైఎస్సార్‌సీపీ సఖ్యతో ఉండటంతో పాటు ఆ పార్టీ అధినేత, ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేకసార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలను కలుస్తూనే ఉంటారు. కానీ ఇప్పుడు టిడిపి ఏకంగా ఎన్డీయే సమావేశానికి వెళ్లేందుకు సన్నద్ధమైంది. ఎన్డీయే సమావేశానికి టిడిపితో పాటు ఎల్‌జెపీ, అకాలీదళ్ తదితర పార్టీలు కూడా హాజరుకాబోతున్నాయి. ఇప్పటికే ఎన్డీయేతో ఉన్న భాగస్వామ్యపక్షాలతో పాటు కొత్తగా కూటమిలోకి తీసుకునే వారికి కూడా సమావేశానికి హాజరు కావాలని బిజెపి అగ్రనాయకత్వం నుంచి ఆహ్వానాలు వెళ్లాయి. ఈ క్రమంలోనే టిడిపి, శిరోమణి అకాళీదళ్, లోక్‌జనశక్తి(పాశ్వాన్) పార్టీలు సహా మరికొన్ని పార్టీలకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. 18న ఢిల్లీలోని అశోకా హోటల్‌లో ఈ కీలక సమావేశం జరగబోతోంది. లోక్‌సభ ఎన్నికలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల పార్టీల అధ్యక్షులను మార్చిన బిజెపి పెద్దలు, రెండు రోజుల్లో కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులు చేయనున్నారు. ఎన్డీయేలో చేరే ఒకటిరెండు పార్టీలకు కూడామ కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 273241
2nd Prize Rs.7000/- 00329
3rd Prize Rs.3500/-
02707 24037 42057 42286 43039
47044 48744 54569 65444 85047
4th Prize Rs.200/-
0227 0413 1821 2299 3821 4458 7498
7621 8699 9602
5th Prize Rs.100/-
2659 3481 4032 5013 5577 7899 8092
8214 8545 9178
6th Prize Rs.50/-
0023 1938 3478 4796 6514 7166 9007
0098 1982 3582 5054 6541 7212 9092
0220 2105 3622 5108 6544 7243 9381
0302 2173 3633 5129 6572 7357 9453
0543 2380 3670 5211 6606 7377 9641
0558 2573 3804 5233 6619 7538 9681
0696 2635 3810 5357 6738 7942 9691
1001 2757 3867 5916 6861 8056 9779
1359 2782 4080 6066 6881 8115 9781
1518 2942 4357 6069 7016 8283 9819
1530 3128 4540 6103 7031 8425
1640 3168 4670 6191 7032 8482
1791 3249 4690 6195 7034 8567
1851 3321 4737 6285 7089 8641
1924 3410 4762 6360 7118 8877

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 185697
2nd Prize Rs.7000/- 80608
3rd Prize Rs.3500/-
03142 27888 32314 35547 47905
56161 72718 95633 96488 98056
4th Prize Rs.200/-
0011 0617 0680 0891 3715 5500 6746
8425 8761 9982
5th Prize Rs.100/-
0408 1235 3324 3426 5840 6079 6620
7120 7833 7901
6th Prize Rs.50/-
0076 2114 3234 4756 6021 7257 9035
0228 2359 3253 4888 6057 7312 9068
0334 2472 3387 4907 6120 7371 9160
0599 2505 3557 4949 6159 7651 9218
0742 2529 3704 5076 6365 7931 9262
0913 2547 3754 5104 6459 7959 9366
0967 2771 3774 5239 6522 8143 9406
0969 2984 3781 5264 6523 8178 9483
0996 2985 3967 5323 6551 8193 9843
1099 2990 4094 5349 6659 8303 9845
1466 3002 4239 5393 6717 8654
1577 3039 4390 5426 6722 8860
1588 3068 4660 5536 6772 8974
1730 3126 4667 5638 6847 8992
1895 3165 4704 5981 6921 9018

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 529259
2nd Prize Rs.7000/- 16065
3rd Prize Rs.3500/-
17019 18241 18602 24415 26745
30833 40000 62303 70586 73836
4th Prize Rs.200/-
0786 1877 1991 3020 5041 7275 7488
7883 8708 9404
5th Prize Rs.100/-
0214 1501 2586 2895 3546 3597 5857
6655 8362 9481
6th Prize Rs.50/-
0098 1192 2765 4417 5816 7496 9083
0287 1199 2858 4422 5879 7568 9095
0434 1201 3029 4487 5918 7701 9134
0449 1215 3195 4583 5954 7766 9301
0478 1238 3376 4695 5991 7880 9395
0567 1243 3601 4736 6054 7928 9626
0664 1421 3630 5006 6198 8235 9636
0739 1593 3643 5016 6443 8329 9693
0860 1690 3690 5049 6651 8371 9943
0959 1759 3742 5082 6735 8375 9965
0961 1783 3829 5097 6809 8469
1129 1856 3919 5308 7093 8540
1133 2035 4036 5362 7435 8614
1138 2275 4277 5737 7470 8660
1164 2631 4297 5796 7479 9017

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 453126
2nd Prize Rs.7000/- 80066
3rd Prize Rs.3500/-
15739 22506 33588 34631 56130
58424 69786 70434 76643 82339
4th Prize Rs.200/-
2572 3341 4041 4680 5615 5695 6337
7797 8155 8664
5th Prize Rs.100/-
0150 1118 1256 2510 4572 5624 6941
9126 9399 9416
6th Prize Rs.50/-
0213 1549 3272 4545 6382 7171 9011
0283 1671 3357 4830 6413 7288 9191
0384 1817 3494 4908 6419 7404 9581
0441 1986 3646 5140 6452 7446 9684
0526 2152 3667 5156 6487 7468 9722
0538 2169 3814 5296 6541 7604 9749
0575 2247 4153 5431 6597 7637 9806
0637 2376 4213 5703 6602 8003 9830
0676 2456 4290 5831 6655 8040 9921
0686 2462 4304 5833 6723 8132 9961
0792 2514 4404 5913 6855 8136
0922 2534 4413 5982 6924 8233
1435 2540 4425 6076 6929 8262
1441 2722 4447 6128 6948 8288
1496 3001 4506 6141 6982 8979

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 811645
2nd Prize Rs.7000/- 92240
3rd Prize Rs.3500/-
06412 29178 33377 38172 40250
49351 73032 85575 91805 99136
4th Prize Rs.200/-
1409 1938 2985 4666 4756 7015 7847
8048 8097 8663
5th Prize Rs.100/-
1614 2541 3048 3488 4688 4977 7441
8817 9017 9279
6th Prize Rs.50/-
0176 1216 2642 3921 5466 7422 9214
0521 1289 2793 3942 5658 7444 9396
0614 1452 2820 3949 5708 7474 9447
0643 1636 2856 3994 5769 7599 9484
0709 1642 2963 3999 6104 7610 9621
0758 1824 3033 4509 6146 7637 9702
0772 1835 3087 4672 6530 8142 9874
0853 1845 3143 4731 6559 8218 9924
0883 2006 3174 4831 6573 8321 9928
0914 2220 3231 4838 6748 8494 9933
0946 2332 3608 4851 6868 8539
0954 2333 3635 4920 7037 8564
1023 2362 3638 4960 7231 9037
1134 2404 3868 4967 7327 9159
1155 2631 3880 5151 7407 9196

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 516278
2nd Prize Rs.7000/- 96647
3rd Prize Rs.3500/-
01116 18995 34492 44889 53058
53277 67050 72530 89354 96054
4th Prize Rs.200/-
2467 3431 4634 4836 5527 7077 7093
8845 9304 9814
5th Prize Rs.100/-
0055 0152 2299 2339 3394 4401 6587
6627 7840 9593
6th Prize Rs.50/-
0065 1156 3332 4507 5531 7610 8847
0137 1202 3338 4508 5907 7698 8882
0228 1284 3345 4528 6124 7776 8916
0375 1692 3758 4546 6232 7845 9002
0424 1878 3813 4672 6356 7856 9075
0443 1960 3914 4705 6510 7974 9136
0496 2016 3929 4732 6614 8173 9243
0545 2022 4075 4742 6699 8195 9727
0583 2083 4121 4750 6713 8234 9758
0584 2124 4136 4860 6797 8303 9967
0629 2198 4170 4977 6939 8324
0718 2471 4183 5165 7258 8506
0777 2601 4288 5246 7281 8547
1053 2826 4371 5258 7493 8625
1064 3170 4383 5399 7521 8769

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
08961 22779 34479 38147 54654
61853 85119 86620 87873 98303
4th Prize Rs.200/-
1324 1549 4452 4480 5516 5882 6227
6635 7785 8230
5th Prize Rs.100/-
0745 0936 3009 3407 5621 6236 7337
7663 8803 9320
6th Prize Rs.50/-
0043 2236 4291 5884 7384 8168 9270
0055 2250 4309 5895 7556 8173 9343
0076 2319 4468 5897 7578 8475 9401
0241 3182 4486 5965 7586 8589 9419
0340 3383 4637 6001 7622 8592 9686
0392 3500 4731 6029 7668 8647 9716
0453 3594 4853 6033 7838 8681 9731
0573 3698 4978 6266 7850 8746 9866
0599 3712 5066 6302 7895 8853 9877
0655 3739 5074 6484 7902 8860 9892
0819 3767 5312 6713 8023 9022
0967 3850 5470 7031 8053 9110
1186 3899 5639 7103 8060 9113
1413 4095 5726 7132 8087 9146
2027 4269 5855 7201 8116 9230

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 152260
2nd Prize Rs.7000/- 75209
3rd Prize Rs.3500/-
01877 13059 18883 19725 31335
35780 82199 83717 92198 93769
4th Prize Rs.200/-
2135 5011 6495 7326 7468 7514 7648
7948 8671 9092
5th Prize Rs.100/-
0177 1039 1338 2141 2297 4545 6752
7180 8523 9314
6th Prize Rs.50/-
0260 1933 2947 4246 5484 7114 9060
0370 2084 3021 4453 5489 7153 9181
0687 2096 3166 4474 5565 7189 9418
0943 2099 3173 4548 5869 7444 9535
0961 2242 3293 4639 5914 7604 9603
1048 2324 3373 4677 5926 7954 9644
1089 2386 3391 4751 5956 7985 9833
1180 2472 3445 4936 5990 8004 9940
1184 2507 3508 5212 6023 8079 9980
1438 2697 3517 5221 6151 8245 9994
1455 2730 3613 5265 6184 8357
1483 2757 3808 5282 6246 8661
1837 2793 3881 5318 6735 8679
1869 2805 4112 5320 6944 8728
1893 2877 4220 5483 7009 8832

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 639396
2nd Prize Rs.7000/- 28528
3rd Prize Rs.3500/-
10275 32120 41391 46247 50480
54064 61611 64552 81292 84003
4th Prize Rs.200/-
0307 1909 4292 5052 6478 7569 8723
9153 9556 9663
5th Prize Rs.100/-
1468 2372 3101 5468 5682 6148 6518
6729 8947 9207
6th Prize Rs.50/-
0037 1071 3518 5386 6501 7656 9185
0064 1214 3569 5405 6520 7672 9365
0136 1570 3654 5509 6642 7689 9529
0174 1999 3675 5606 6750 7745 9586
0225 2126 3783 5754 6788 7797 9591
0261 2190 3793 5776 6873 7838 9594
0294 2323 3868 5828 6911 8100 9600
0444 2342 3880 5838 6922 8178 9692
0503 2642 3902 5937 6986 8226 9831
0638 2665 4114 6147 7000 8233 9893
0760 3109 4123 6169 7017 8427
0770 3312 4331 6258 7147 8617
0952 3378 4621 6278 7235 8836
1008 3436 4995 6380 7588 8983
1068 3514 5332 6468 7638 9028

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 943909
2nd Prize Rs.7000/- 64801
3rd Prize Rs.3500/-
07739 15524 17046 38536 82398
83012 84421 88238 89051 92014
4th Prize Rs.200/-
0079 0840 1687 2375 3181 4059 5302
7625 8768 9567
5th Prize Rs.100/-
2679 2855 4536 5707 6152 6311 6855
7574 7761 8257
6th Prize Rs.50/-
0186 2332 3785 5406 6444 7441 9132
0396 2408 3949 5492 6562 7519 9394
0452 2427 4007 5505 6722 7532 9488
0565 2660 4243 5603 6786 7618 9542
0665 2883 4282 5606 6800 7759 9605
1126 2884 4398 5655 6941 7811 9701
1210 2958 4632 5695 6974 7880 9708
1377 2967 4788 5791 7051 8091 9789
1399 3102 4894 5849 7065 8427 9909
1413 3241 5067 5868 7079 8470 9921
1467 3385 5156 6089 7084 8505
1488 3415 5193 6260 7145 8586
1592 3494 5214 6350 7272 8876
1949 3501 5220 6354 7283 8923
2205 3527 5369 6363 7322 9050

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 396802
2nd Prize Rs.7000/- 85196
3rd Prize Rs.3500/-
17829 28208 39901 41623 52545
63539 74487 85468 96100 96307
4th Prize Rs.200/-
0119 1495 1539 3321 3517 4988 5443
7604 8081 8161
5th Prize Rs.100/-
0973 1520 3645 3761 4685 4920 8168
8999 9133 9202
6th Prize Rs.50/-
0037 1776 3028 4385 6036 7884 9115
0296 1805 3111 4509 6119 7908 9124
0393 1871 3147 4596 6168 8016 9662
0428 1874 3218 4716 6191 8106 9721
0430 1946 3326 4723 6196 8126 9740
0576 1985 3346 4856 6299 8465 9744
0681 2055 3632 4926 6372 8516 9751
0731 2325 3633 5054 6670 8541 9762
0820 2352 3685 5349 6713 8659 9771
0898 2497 3713 5458 6740 8707 9819
0989 2525 3980 5645 6893 8710
1108 2559 4069 5681 6944 8724
1147 2687 4256 5889 6963 8956
1185 2888 4349 5897 6985 8995
1536 2939 4382 5906 7080 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 795832
2nd Prize Rs.7000/- 73981
3rd Prize Rs.3500/-
16505 27818 38156 49353 49688
51894 62418 73590 84323 95124
4th Prize Rs.200/-
0301 0853 1973 3493 4789 5368 5430
6190 7295 9702
5th Prize Rs.100/-
0259 4062 5185 5664 6589 6727 7257
7539 8566 9113
6th Prize Rs.50/-
0155 1392 2675 3931 5655 6904 9232
0167 1548 2687 4105 5694 7014 9297
0218 1562 2706 4233 5695 7147 9541
0399 1597 2951 4259 5842 7249 9687
0419 1656 2969 4321 5867 7556 9736
0425 1688 2980 4366 5954 7559 9824
0440 1819 3123 4733 5964 7714 9834
0452 1838 3190 4772 6089 7960 9908
0461 1853 3216 4827 6181 8026 9924
0464 1892 3444 4956 6345 8342 9994
0865 2320 3610 5061 6394 8639
0965 2471 3813 5149 6435 8661
1016 2480 3878 5209 6546 8787
1244 2502 3890 5266 6731 9150
1263 2520 3899 5453 6894 9164

ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..

# బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన ఎంపి సిఎం చౌహాన్

**భోపాల్, జులై 6:** ఆదివాసీ యువకుడిపై మూత్రం పోసిన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. నిందితుడు ప్రవేశ్ శుక్లాను అరెస్టు చేయడంతోపాటు అతడి ఇంటిని ప్రభుత్వం కూల్చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బాధితుడి కాళ్లు కడిగారు. గురువారం బాధితుడిని భోపాల్‌లోని తన నివాసానికి పిలిపించిన సిఎం చౌహాన్, స్వయంగా అతడి కాళ్లు కడిగారు. అనంతరం అతడిని పరామర్శించారు. ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. 'ఘటనకు సంబంధించి విడియో నన్నెంతో బాధించింది. ఈ విషయమై క్షమాపణలు కోరుతున్నా. ప్రజలే నాకు దేవుడితో సమానం' అని అతనితో అన్నారు. ఈ తరహా దుశ్చర్యలను సహించేదే లేదని, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవం తన గౌరవమేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇక్కడి సీధీ జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోలీసులు జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనను ప్రతిపక్షాలు ఖండించాయి. నిందితుడికి బిజెపితో సంబంధం ఉందని, కాంగ్రెస్ ఆరోపించింది. ఈ దాడులు మానవతకు సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బిజెపి విద్వేష సంస్కృతికి ఇది అద్దం పడుతోందన్నారు.

# తెలంగాణ, ఎపికి కొత్త సిజెలు

>> చేసింది. బాంబే, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, ఒడిశా, కేరళ రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులను నియమించింది. గుజరాత్ హైకోర్టుకు మొట్టమొదటి మహిళా చీఫ్‌జస్టిస్‌గా సునీత అగర్వాల్ నియమితులవుతున్నారు. అంతేకాకుండా అలహాబాద్ న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయను బాంబే హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను, జస్టిస్ అలోక్ అరాధేను కర్నాటక్ హైకోర్టులో ఉన్న న్యాయమూర్తినితెలంగాణ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను నియమించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌కు బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించింది. ఢిల్లీహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ్ మృధుల్‌ను మణిపూర్ చీఫ్‌జస్టిస్‌గాను, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తల్‌పాత్రను అదే కోర్టు చీఫ్‌జస్టిస్‌గాను నియమించింది. జస్టిస్ ఆశీస్ జెదేశాయి ప్రస్తుతం గుజరాత్ హైకోర్టులో ఉన్నారు. ఆయన్ను కేరళ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించారు. జస్టిస్ సునీత అగర్వాల్ అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తిగా 2011 నవంబరులో నియమితులయానయరు. ఆమె ఇప్పటివరకూ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. 11ఏళ్లకుపైబడి న్యాయశాఖలో ఉన్నందున ఆమెను గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేసారు.

# ధరణి ఫైళ్లు బయట పెడతాం

>> గుంజుకుంటుందన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి దేవాదాయ భూములను ఫార్మాకంపెనీలకు కట్టబెట్టారన్నారు. అందుకే ధరణిని రద్దు చేస్తామంటే తండ్రి, కొడుకులు పెడబొబ్బలు పెడుతున్నారన్నారు. మంత్రి కెటిఆర్ ఢిల్లీ పర్యటనతో బిజెపి, బిఆర్ఎస్ ఫెవికాల్ బంధాన్ని బలోపేతం చేసేందుకు బీజం పడిందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ ఎన్నికల అభ్యర్థులను మొట్టమొదట ప్రకటించాలని పార్టీలో చర్చలు జరపామన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ ఉందని చాటే ప్రయత్నం చేసే దిశగా అదిష్టానం ఆదేశాలు ఇచ్చిందన్నారు. బిజెపి ఈటల రాజేందర్‌ను ఫిరాయింల కమిటీ నుంచి ఎన్నికల కమిటీకి మార్చారు. రాజేందర్‌ను బిజెపి మోసం చేసింది, రాజేందర్‌కు భద్రత పెంచినా అనుమానితుడిపై ఎందుకు కేసు పెట్టలేదు. ఎవరి వల్ల ప్రమాదం ఉందో రాజేందర్ స్పష్టంగా చెప్పారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసులు పెట్టలేదు అన్నారు. నా రక్షణ విషయంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోని ప్రభుత్వం రాజేందర్‌కు భద్రత ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.

**భూమి డిక్లకేషన్‌ను విడుదల చేసిన రేవంత్**

ధరణిలో తప్పుల వలన లక్షల మంది రైత్చులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ-వ్యవస్థను రద్దు చేసి దీని స్థానంలో భూమి వాస్తవ పరిస్థితికి అద్దంపట్టి, తప్పులు లేని, అందరికి అందుబాటులో ఉండే కొత్త కంప్యూటర్ రికార్డును రూపొందిస్తాం. ఇప్పుడున్న రికార్డు సమస్యలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులో నిర్వహించి పరిష్కరిస్తాం అన్నారు.

నిషేదిక జాబితాలో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా తొలగిస్తాం అన్నారు.

అన్ని రకాల భూముల సమగ్ర సర్వే చేసి కొత్త రికార్డులు రూపొందిస్తాం, వ్యవసాయ భూములకు, ఇంటి స్థలాలకు కొత్త పట్టాలు ఇస్తాం, భద్రతమైన హక్కులు కల్పిస్తామన్నారు.

వందకుపైగా ఉన్న భూచట్టాల స్థానంలో ఒకే భూమి చట్టం తెస్తాం అన్నారు.

2006లో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులందరికి పోడు భూములకు పట్టాలు ఇస్తాం.

కాంగ్రెస్ తెచ్చిన భూ సంస్కరణల ద్వారా ఇప్పటి వరకు పేదలకు పంచిన పాతిక లక్షల ఎకరాల భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తాం అన్నారు.

భూపరిపాలన వ్యవస్థను బలోపేతం చేస్తాం. గ్రామ నుంచి రాష్ట్రస్థాయి వరకు సిబ్బందిని నియమించి రైతులకు హక్కుల చిక్కులు లేకుండా చేస్తామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి జిల్లాకొక భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం అన్నారు.



గురువారం సిరిసిల్లలో లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్

# 'భీం' కల సాకారం

>> ఏకకాలంలో 4లక్షల ఎకరాలకు యాజమాన్య హక్కు పట్టాలు అందించడం జరిగిందాన్నరు. మా హక్కులు మాకు ఉండాలని అనే నినాదంతో ముందుకు సాగడం జరుగుతుందని అన్నాంతు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1614 మంది గిరిజినలకు 2558 పట్టాలను అందజేశామన్నారు. పట్టాలు పొందిన వారికి రైతు బంధు, రైతు భీమా వర్తిస్తుందని అన్నారు. భవిష్యత్తులో భూ వివాదలు తలెత్తకుండా పక్బందీగా అటవీ యాజమాన్యం హక్కులు కల్పించామన్నారు. తెలంగాణ గడప గడపకు సంక్షేమ పథకాలను అందలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ హరితహారం ద్వారా 5లక్షల 13వేల ఎకరాల్లో కొత్తగా అడవిని సృష్టించామని గుర్తు చేశారు. గుంట భూమి ఉన్న రైతు కు రైతు భీమా అమలు చేస్తున్నామన్నారు. ఎస్టిలకు 6శాతం రిజర్వేష ను 10 శాతం పంచామన్నారు. కేసిఆర్ గుండె చప్పుడు అదివాసుల ఆత్మ బంధువు అయ్యారని అన్నారు. 73వేల కోట్ల రుపాయాలు 65లక్షల రైతుల ఖాతలో రైతు బంధు సోమ్ము వేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ నినాదం నీళ్ల నిధులు, నియమాకలు అంటు ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. 2లక్షల 20వేల ఉద్యోగాలు ప్రభుత్వ రంగలలో భర్తి చేసుకుంటు, టిఎస్ఐపాస్ ద్వారా ప్రవేటు రంగాలను తీసుకవచ్చి పరిశ్రమలను స్థాపించుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యమ పునాదికి న్యాయం జరుగుతుందని అన్నారు. అంతకుముందు సమీకృత కార్యాలయంలో కుటీర వ్యాపార పథకం క్రింద 124 మంది ఎస్సిలకు లబ్ధిదారులకు ఆర్ధిక సహాయం అందజేయాడం జరిగిందన్నారు. దళితుల అభ్యునతికి దళిత బంధు అందించడం జరిగిందన్నారు. దళిత బంధు పథకంతో కూలిలు నేడు యజమానులయ్యారు అని అన్నారు.

**అటవీ భూములకు పట్టాలు అందించడం సాహసోపేతమైన నిర్ణయం: మంత్రి కొప్పుల ఈశ్వర్**

వందలాది గిరిజనులకు అటవీ భూముల పట్టాలను అందించడం సాహసోపేతమైన నిర్ణయం అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విదంగా అనేక అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గిరిజనల అభివృద్ధికి పోడు భూముల పట్టాలను అందించడం జరుగుతుందని అన్నారు. 9 సంవత్స రాలు గడవక ముందే తెలంగాణ దేశానికి మోడల్‌గా నిలిచిందన్నారు. గిరిజనలకు ప్రతేక పాలన అందించడం కోసం తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చడం జరిగిందన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మంజూరు చేసిన గ్రామ పంచాయితీలకు అన్ని రకాల మౌళిక వసతులు వైకుంఠదామం, మిషన్ భగీరథ, వంటి సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారతు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టిపిటిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, గ్రంథాయల చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాధవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్, జడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

7-7-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
చవితి ఉ.08-00; త.పంచమి తె.05-33
శతభిషం తె.03-51
వర్జ్యం మ.12-12 ల 01-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అంతంత మాత్రంగా ఉంటుంది. అధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 16 రాష్ట్రాల్లో భారీ వర్షాలు

>> అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఇక బీహార్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీ, రాజస్థాన్ లలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తా యని కూడా వాతావరణశాఖ హెచ్చరించింది. దీనితోసముద్ర తీరప్రాంతాలప్రజలు అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించింది.

ఢిల్లీలోకనిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 26.5 డిగ్రీల సెల్సియ స్‌కు పడిపోయాయి. ఈ సీజనలో సగటు ఉష్ణోగ్రతలకంటే తక్కువగా ఉంది. కాగా వర్షాల కారణంగా ఢిల్లీలోని పలుప్రాంతాల్లోట్రా ఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. ఇక ముంబయిలో రాత్రినుంచి వర్షాల తీవ్రతపెరిగింది.

దాదర్, మహిమ్, ఖార్, మాతుంగా, కుర్లా వంటిపలుప్రాంతాల్లో గడచిన 12 గంటల్లో 40 నుంచి 70 మిల్లీమీటర్లమేర వర్షం కురిసింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కేరళలోని కొట్టాయంలో ఇళ్లలోకి నీరుచేరింది. మరోవైపు కక్కాడ్‌నది పొంగి పొర్లడంతో కన్నూర్‌కు వరద పోటెత్తింది.

ఆప్రాంతంలో నివసిస్తున్న వారి ఇళ్లన్నీ వర్షపునీట మునిగిపో యాయి. మరో 24 గంటలపాటు హెచ్చరికలు జారీచేయడంతో లోతట్టు ప్రాంతాలన్నింటినీ అధికారులు ఖాళీచేయిస్తున్నారు. ఈ ప్రాంతాల వారికోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 7, 8 తేదీల్లో ఇదే పరిస్థితి కొనసాగే వీలుందని వెల్లడించింది. రాష్ట్రంలోని కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపింది. దీంతో ఆయాప్రాంతాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే నల్లగొండ, భువనగిరి, రంగారెడ్డి సిద్దిపేట్, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే వీలుందని వివరించింది. మరికొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు.

## ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పనిచేయండి

### ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై డిజిపి అంజనీకుమార్ సమీక్ష

### వరంగల్ సిపి రంగనాథ్‌తో విడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** ఈనెల 8వ తేదీన రాష్ట్రంలో పర్యటించనున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు డిజిపి అంజనీకుమార్ తెలిపారు. ఈనెల 8న ప్రధాని మోడీ హన్మకొండలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో బందోబస్తు, భద్రతా పరమైన అంశాలపై గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్,ఇతర సీనియర్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిపి సమీక్షించారు. అడిషనల్ డిజి సంజయ్‌కుమార్ జైన్, ఐజి షా నవాజ్ కాసీం, సంప్రీత్‌సింగ్ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, రైల్వే,రోడ్లు భవనాలు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, అయితే,సామాన్య ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ప్రధాని పర్యటన రోజు ఒకవేళ భారీ వర్షమంటే తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు హాజరయ్యేవారు ఏ మార్గంలో చేరుకోవాలని,ఎక్కడ పార్కింగ్ సౌకర్యం కల్పించామన్న వివరాలను ముందస్తుగానే తెలియజేయాలని చెప్పారు. వరంగల్‌లో ప్రధాని దిగే హెలిపాడ్‌తో పాటు వేదిక వద్దకు చేరుకునే మార్గాల్లో ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదిక వద్ద పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లూబుక్‌లోని నియమ నిబంధనలను అనుసరించి తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, 8వ తేదీన ఉదయం ప్రధాని కార్యక్రమాలు ఉన్న మామునూర్, భద్రకాళి ఆలయం, ఆర్ట్స్ కాలేజీలో సీనియర్ పోలీసు అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించి పకడ్బందీగా సెక్యూరిటీ ఏర్పాట్లను చేశామని వెల్లడించారు. ఇప్పటికే హన్మకొండ పౌరులకు ట్రాఫిక్,సెక్యూరిటీ ఏర్పాట్లపై అడ్వయిజరీలను జారీ చేశామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ నుంచి సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## బీహార్‌లో పిడుగుల వానకు 32 మంది మృతి

**పాట్నా, జులై 6:** బీహార్‌లో గడచిన కొన్ని రోజులనుండి ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో చాలాచోట్ల పిడుగులు పడటంతో ఒక్క మంగళవారం రోజే 32 మంది మృత్యువాతపడ్డారు. 14 జిల్లాలపరిధిలో పిడుగుపాటుమరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. మృతులు కుటుంబాలకు సీఎం నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీచేసారు. మరో నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణసంస్థ వెల్లడించింది. ఈశాన్య,నైరుతి ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతోకూడిన భారీ వర్షాలు కురుస్తాయంటూ ఈమేరకు పసుపురంగు హెచ్చరికలు కూడా జారీచేసింది.

## నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు!

### ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టే అవకాశం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 12 నుంచి 18 వరకు జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. అయితే ఫలితాల విడుదలను అధికారికంగా మీడియా ద్వారా చేపట్టకుండా ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చాలనే ఆలోచనలో ఇంటర్ బోర్డు అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. ఫలితలను మధ్యాహ్నం 3 గంటలకు లేదా 4 గంటలకు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జనరల్ క్యాంపులతోపాటు ఒక కేంద్రంలో ఒకేషనల్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని కొనసాగించారు. జూన్ 18న ప్రారంభమైన మూల్యాంకనం ప్రక్రియ నెలాఖరుతో ముగిసింది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 12 నుంచి 18 వరకు జరిగాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 80 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

**మధ్యాహ్నం ఎస్‌ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు**

10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేయనున్నారు. ఫలితాలను ఎస్‌ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చ నున్నారు. పరీక్షలకు 52వేల మంది దరఖాస్తు చేసుకోగా..వారిలో సుమారు 40వేల మంది పరీక్షలకు హాజరయ్యారు.

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు 12 వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది అనుమతి ఇచ్చిన 14 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆర్‌సీవో ఆఫీసులో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఆయా కాలేజీల్లో అతిథి అధ్యాపకుల నియామకాల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తులను కూడా 12 తేదిలోపు సమర్పించాలని సూచించారు.

# ప్రధాని మోడీ పర్యటనకు ఓరుగల్లు సిద్ధం

- ఉత్సాహంగా ఏర్పాట్లలో బిజెపి శ్రేణులు
- ఏర్పాట్లను పరిశీలించిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల

**ప్రభాతవార్త-హన్మకొండ:** ప్రధాని నరేంద్ర మోడీ ఓరుగల్లుకు విచ్చేయనున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు తల మునుకలయ్యారు. గురువారం బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ అండ్ సైన్ కాలేజీ గ్రౌండ్ హనుమకొండలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రావు పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఓరుగల్లు గడ్డమీద ముప్పై సంవత్సరాల తర్వాత దేశ ప్రధాని అడుగు పెట్టబోతున్నారు. వరంగల్ జిల్లా బిజెపిని అక్కున చేరుకొని అండగా నిలిచిన జిల్లా దేశంలో ఇద్దరే ఎంపీలు ఉన్న రోజు హన్మకొండ నుంచి ఎంపి అందించారు. ఆ ప్రేమను, ప్రజల రుణం తీర్చుకోవడానికి, వరంగల్ అభివృద్ధిలో భాగంగా పంచుకోవాలి అని ప్రధాన నరేంద్రమోడి వస్తున్నారన్నారు.

ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్లో పార్టీ ఉవ్వెత్తున ఎగిసింది. ప్రజలకు విశ్వాసాన్ని ధైర్యాన్ని కల్పించడానికి నేనున్న అనే భరోసా కల్పించబోతుందన్నారు. ఎన్నో సంవత్సరాల కల వ్యాగన్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయబోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బిజెపి అధికారంలోకి వచ్చే వరకు కేవలం 2450 కిలోమీటర్ల హైవే మాత్రమే ఉండగా.. బిజెపి వచ్చాక అది డబుల్ అయ్యాయి. ప్రధాని మోదీకి ఈ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలకాలని వినమ్రంగా కోరుతున్నా. సమయానికి రావాలి అని విజ్ఞప్తి చేస్తున్న మోది ఉదయం 9.30 కే వస్తారు. మోదీకి మేము ఉన్నాం అని ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలు ఇవ్వాలని కోరుతున్నా బిజెపిని ప్రేమించే ప్రజలు ఇక్కడ ఉన్నారు. మా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మీటింగ్ బాధ్యులను ఏర్పాటు చేశారన్నారు.మా పార్టీ యంత్రాంగం ఆ పనిలో నిమగ్నం అయ్యింది. సమయం తక్కువ ఉన్నా కనీవిని ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతామన్నారు. మా మీద గుడ్డి ద్వేషంతో... వారి కాళ్ల కింద భూమి కదిలిపోతుందని కుట్రలు చేస్తున్నారు. కొన్ని మీడియా సంస్థలు, పేపర్లు, యూట్యూబ్ చానళ్లు కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలారా ఆలోచన చేయడండి బీఆర్ఎస్‌ను ఎదురొడ్డి నిలిచిన పార్టీ బిజెపి. 2019 నుండి బిజెపి విజయపరంపర మొదలయ్యింది. 4 పార్లమెంట్ స్థానాలు గెలిచింది. అదే ప్రజలు బిజెపికి ఇచ్చిన సంకేతం. జీహెచ్‌ఎంసీ, దుబ్బాక, హుజురాబాద్ గెలిచాం. మునుగోడులో కూడా నైతికయం సాధించాం. కాంగ్రెస్ ఎక్కడ గెలువలేదు. బిజెపి ఎవరితో కలవలేదు. కలగదు. ప్రధాని హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఎక్సిక్యూటీవ్ కమిటీ మీటింగ్లోనే నడ్డా, అమిత్‌షాలకు తెలంగాణలో గెలిచేందుకు ప్రణాళిక చేయాలని దిశా నిర్దేశం చేశారు.



గురువారం హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

ఎట్టి పరిస్థితుల్లోనూ కేసీఆర్ కుటుంబ పాలనను దోపిడిని వదిలపెట్టేది లేదు. తప్పించుకోలేరన్నారు. దేశంలో ఉన్న స్వారదృపరుల పట్ల మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా ప్రధాని చెప్పారు. 20 లక్షల కోట్ల ప్రజల ధనాన్ని అక్రమంగా దోచుకున్నారు. అలాంటివారికి గెలిస్తే వారి కుటుంబాలు బాగుపడుతాయని. బిజెపి గెలిస్తే ప్రజలకు లాభం కలుగుతుందన్నారు. పార్టీల గ్రాఫన్ల టక్కుమని పెరగడానికి సిన్సెక్స్ కాదు. భారతీయ జనతా పార్టీని కాపాడుకునేలా వేలాది మంది నాయకులు లక్షలాది మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. చాపకింద నీరులా మా పని కొనసాగుతుంది. ప్రజాక్షేత్రంలో వెల్లువలా వచ్చి మీకే ఓట్లు వేస్తామని చెప్తున్నారని, కావాలని సృష్టించే వార్తలు తిప్పి కొట్టండి. ప్రజలు అమయాకులు కాదు వారిని మభ్య పెట్టలేరు. మాయ చేయలేరు. అప్రమత్తంగా ఉండండి. నిశితంగా గమనించాలన్నారు. నాలుగు ఏళ్ల అయినా రుణమాఫీ ఎందుకు ఇవ్వలేక పోయారని, రైతులు మీద ఇష్టం లేకనా? డబ్బులు లేకనా? తనది కాకపోతే ఢిల్లీ దాక దేక మున్నట్లు.. ఎన్నికల హామీలు ఇస్తున్నారు. తెలంగాణలో పెన్షన్లు, జీతాలు, ఇవ్వలేనీ పరిస్థితి ఉంది. అయినా ప్రజల కష్టం తెలిసిన పార్టీగా వారికి కావలసినవి చేస్తాం. కేంద్రం అండదండలు ఉంటే అన్ని చేసే శక్తి ఉంటుందన్నారు. కేసీఆర్‌లాగే మేము మాట్లాడలేము. 57 ఏళ్ల పెన్షన్ అందిస్తాం, ఒంటరి మహిళల పెన్షన్ ఇస్తాం, ఒకవేళ పెన్షన్ మీద బ్రతికే కుటుంబం అయితే భార్య భర్తలు ఇద్దరికి పెన్షన్ ఇస్తాం, ప్రస్తుతం భీమా 75 లక్షల మందికి ఉంది. తెలంగాణలో 1.05 లక్షల కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణలో పేద కుటుంబాలకు బీమా సౌకర్య కల్పిస్తామన్నారు. కలిసికట్టుగా కొనసాగుతాం, బిజెపిని అధికారంలోకి తీసుకొని వస్తామన్నారు.

# ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు అదనంగా 14,565 సీట్లు మంజూరు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఈ ఏడాది 2023-24 అదనంగా సీట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈ ఏడాది అదనంగా 14,565 సీట్లు పెరగనున్నాయి. అయితే పెరిగిన సీట్లలో ఇప్పటికే ఉన్న కోర్సు ల్లో కొన్ని సీట్లను తగ్గించుకొని అదనంగా కంప్యూటర్ సైన్స్‌లో సీట్లను పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 6930 సీట్లు అదనంగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవి కాకుండా కొత్తగా కోర్సులను మంజూరు చేస్తూ వాటి ద్వారా 7635 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇస్తూ జీవో ఆర్ నంబర్ 114ను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జారీ చేశారు. దీంతో ఉన్న కోరుల్లోని సీట్లను తగ్గించుకొని అదనంగా సీట్లను పొందిన వాటితో ప్రభుత్వానికి ఆర్థిక భారం లేకపోయినప్పటికీ.. కొత్తగా పెంచిన 7635 సీట్ల ద్వారా ప్రభుత్వంపై అదనంగా రూ. 27.39 కోట్ల భారం పడనుంది. మొత్తంగా ఈ ఏడాది 14,565 సీట్లు పెరిగాయి. ఇటీవల ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా రాష్ట్రంలోని మొత్తం 137 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 80,091 సీట్లు ఉండగా.. ఇప్పుడు అదనంగా పెరిగిన 14,565తో కలిపితే ప్రైవేటు కాలేజీల్లో 94,656 సీట్లు కానున్నాయి. మొత్తంగా రాష్ట్రంలో మొన్న 86,106 సీట్లు ఉండగా.. అదికాస్త ఇపుడు 1,00,671కి పెరిగింది. అయితే రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లను పెంచినప్పటికీ ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో మాత్రం ఈ ఏడాది గత ఏడాది కంటే ఎక్కువ సీట్లను పెంచకపోవడం గమనార్హం.

**రాష్ట్రంలో లక్షకు చేరిన సీట్లు.. ప్రభుత్వ కాలేజీల్లో పెరగని వైనం**

# తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా భూపాల్‌రెడ్డి

- స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా మఠం బిక్షపతి
- ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మహమ్మద్ తన్వీర్



వి.భూపాల్ రెడ్డి



మఠం భిక్షపతి



మహమ్మద్ తన్వీర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు పదవుల పందేరం ప్రారం భించారు. పలువురు కీలక నేతలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చారు. ఈ మేరకు గురు వారం సా యంత్రం మూడు కా ర్పొరేష న్లకు చైర్మన్లను నియామకం చేశారు. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్సీ వి.భూపాల్ రెడ్డిని ముఖ్యమంత్రి కెసిఆర్ నియమించారు. కమిషన్ సభ్యులుగా హైదరాబాద్‌కు చెందిన గోసుల శ్రీనివాస్ యాదవ్,నారాయణ్‌పేట్ జిల్లా,మద్దూర్ మండలం రెనెవట్లకు చెందిన మొహమ్మద్ సలీంలను నియమించారు. తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మార్వెల్లికి చెందిన మఠం భిక్షపతిని నియమించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన మహమ్మద్ తన్వీర్‌ను నియమించారు. వీరంతా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మఠం భిక్షపతి 2004 నుంచి అందోల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో విస్తృతంగా పాల్గొన్నారు. ఆయన బిఎస్సీ,ఎల్ఎల్‌బి చదివారు. మొహమ్మద్ తన్వీర్ మాజీ మంత్రి మహమూద్ ఫరీరుద్దీన్ కుమారుడు. ఆయన సివిల్ ఇంజనీరింగ్ బీఈ చదివారు.

# మోడీ సభకు భారీ జనసమీకరణ.. బిజెపి ప్రణాళిక

### వరంగల్‌లో రూ.6,050 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** ఈనెల 8న ఓరుగల్లులో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జన సమీకరణకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జిని నియమించింది. ఉమ్మడి ఖమ్మం,నల్లగొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాలోని నియోజకవర్గాలకు ఇద్దరికి బాధ్యతలు అప్పగించింది. కేటాయించిన నియోజకవర్గాలకు వెళ్లి జన సమీకరణకు సంబంధించిన సమీక్షా సమావేశాలను నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నేతలను ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసేందుకు ఈనెల 8న రాష్ట్రానికి రానున్నారు.

కాజీపేటలో వాగన్ ఓవర్ హాలింగ్,టెక్స్‌టైల్ పార్క్, జాతీయ రహదారులకి శంకుస్థాపన చేయనున్నారు. అధికార కార్యక్రమాలు ముగిసిన తర్వాత.... హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వేదికగా బిజెపి భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది.

ఆ సభకు ప్రధాని మోడీ.... హాజరై ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. అంతేకాకుండా బిఆర్ఎస్,కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పించనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి.

ఈ సభకు హాజరయ్యే ముందు ప్రధాని మోడీ కాజీపేట ఆయోధ్యాపురంలో 160 ఎకరాల్లో నెలకొల్పనున్న రైలు వ్యాగన్ తయారీ పరిశ్రమకు మోదీ శంకుస్థాపన చేస్తారు. రూ.500 కోట్ల వ్యయంతో... అధునాతన,సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్న ఈ వ్యాగన్ పరిశ్రమలో నెలకు 200 వ్యాగన్లు తయారవుతాయి. రూ.5550 కోట్ల విలువైన పలు జాతీయ రహదారులకు ప్రధాని ఇదే కార్యక్రమంలో శంకస్థాపన చేయనున్నారు.

కరీంనగర్,వరంగల్ జిల్లాల మధ్య 68 కిలోమీటర్ల మేర జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరించే ప్రాజెక్టుకు... మంచిర్యాల-వరంగల్ మధ్య జాతీయ రహదారికి ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారుల నిర్మాణంతో వరంగల్, కరీంనగర్ రహదారిపై మధ్య ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయి.

వరంగల్-మంచిర్యాల మధ్య 34 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. శంకుస్థాపనల అనంతరం... ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అవరణలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు.

ఇక ప్రధాని రాకను పురస్కరించుకుని నిర్వహించే సభ కోసం మైదానంలో భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. వర్షం పడినా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్‌పీజీ బలగాలు ఇప్పటికే తనిఖీలు విస్తృతం చేశాయి. వరంగల్ పర్యటన ముగించుకుని ప్రధాని మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రాజస్థాన్ వెళ్తారు.

## జిఎస్టీ స్కామ్‌లో రూ.10 వేల కోట్లు హాంఫట్

### 2,600 బోగస్ కంపెనీల గుర్తింపు

### హైదరాబాద్‌లోనే 326 నకిలీ కంపెనీలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జీఎస్టీ కుంభకోణానికి సంబంధించి అధికారుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా 2.600 బోస్ కంపెనీలు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో హైదరాబాద్ కేంద్రంగా 326కు పైగా బోగస్ కంపెనీలు నకిలీ పత్రాలతో జీఎస్టీ సొమ్మును స్వాహా చేసినట్లు తేల్చారు. ఈ విధంగా ఢిల్లీ కేంద్రంగా దాదాపు 10 వేల కోట్ల రూపాయలకు పైగా కుంభకోణానికి పాల్పడినట్లు తేల్చారు.

రాత్రికి రాత్రే బోగస్ గోదాంలను జీఎస్టీ ఫేక్ బిల్లింగ్ మాఫియా సృష్టించారు. ఇతరుల ఆధార్, పాన్ కార్డులతో నిందితులు నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు జరిపినట్లు వెల్లడైంది. బోగస్ కంపెనీల నుండి వ్యాపారులు బిల్లులు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఎలాంటి నిల్వలు లేకుండా 4 నుండి 6 శాతానికి బోగస్ కంపెనీల నుండి వ్యాపారవేత్తలు బిల్లులు కొనుగోలు చేస్తున్నారు. బోగస్ కంపెనీల నుండి కొంటున్న బిల్లులను 15 నుండి 18 శాతానికి వ్యాపారవేత్తలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బిల్లులు లేకుంటే కంపెనీలు స్టాక్ రిజెక్ట్ చేస్తుండటంతో జీఎస్టీ మాఫియా బోగస్ కంపెనీలు సృష్టించి సొమ్ము దండుకుంటున్నాయి.

బోగస్ కంపెనీల పేరిట జీఎస్టీ మాఫియా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు తేల్చారు. పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడిన బోగస్ కంపెనీలపై దాడులకు జీఎస్టీ అధికారులు సన్నద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది.

## గ్రూప్-2 దరఖాస్తుదారులకు ఎడిట్ ఆప్షన్

### 8 నుంచి 12 వరకు అవకాశం: టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టులో నిర్వహించనున్న గ్రూప్-2 పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ ఆప్షనున కల్పిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఎడిట్ ఆప్షన్‌ను ఈ నెల 8 నుంచి 12 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించినట్టు కమిషన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది.

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 29న నోటిఫికేషన్ నంబర్ 28-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-2 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 783 పోస్టులు ఉన్నాయి. ఒక్కో పోస్టుకు సుమారు 705 మంది పోటీ పడనున్నారు. గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించనున్నట్టు కమిషన్ ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే గ్రూప్-2లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల్లో ఏమైనా పొరపాట్లు దొర్లి ఉంటే వాటిని సరి చేసుకోడానికి అవకాశం కల్పిస్తూ ఎడిట్ ఆప్షన్‌ను కల్పించారు. ఎడిట్ ఆప్షన్‌ను 8 నుంచి 12 వరకు కల్పించారు.

## దేశంలో తాజా కరోనా కేసులు - 42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,449కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,087మంది కోలుకోగా 1452 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,910కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69, 885కి చేరగా, 80,21,249 మంది వరకు కోలుకున్నారు. 1,48,555మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07, 012కి చేరింది.అందులో 68,34, 035మంది కోలుకున్నా రు.71, 944 మంది మరణించారు.

తెలంగాణ ప్రభుత్వం
మెడికల్ సూపరింటెండెంట్ ESI హాస్పిటల్ కార్యాలయం, రామచంద్రపురం, సంగారెడ్డి జిల్లా
ఫోన్ నం.9848229554 & 9177530906
ఇ-టెండర్
నం.766/ESI/HL/RCP/స్టోర్స్/2023, తేది: 04.07.2023
సమోదిత మరియు లైసెన్స్‌డు డైట్ కాంట్రాక్టరుల నుండి ఇన్-పేషెంట్ మరియు డ్యూటీ డాక్టర్‌లకు క్యాంటీన్ ద్వారా ఈ హాస్పిటల్‌లో డైట్ సరఫరా కొరకు టు బిడ్ పద్ధతిలో ఇ-టెండర్ కోరబడుతున్నది. తదుపరి వివరాలకు https://tender.telangana.gov.in వద్ద.
సం/- మెడికల్ సూపరింటెండెంట్
DIPR.No.936-DP/CL/Advt/1/2023-24, తేది: 06.07.2023

# రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు

- ఎక్స్‌సర్వీస్‌మెన్, సర్వీస్‌మెన్ పిల్లలకు 1 శాతం
- పోలీసు అమరవీరుల పిల్లలకు 0.25 శాతం
- మెడికల్ అడ్మిషన్ల రిజర్వేషన్లకు సర్కారు సవరణలు
- మార్గదర్శకాలతో జిఒ విడుదల

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల అడ్మిషన్లకు సంబంధించి సవరణలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈ ఏడాది నుంచి మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల అడ్మిషన్లలో ఎటువంటి రిజర్వేషన్లను అమలు చేయనున్నారో పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన సవరణల మార్గదర్శకాలతో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ జీవో ఎంఎస్ నంబర్ 75ను జారీ చేశారు. ఇందులో భాగంగా రాగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో 5 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సైన్యంలో పనిచేసిన ఎక్స్ సర్వీస్ మెన్‌ల పిల్లలకు, ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న వారి పిల్లలకు 1 శాతం రిజర్వేషన్లను కొనసాగించనున్నారు. అలాగే పోలీసు అమర వీరుల పిల్లలకు 0.25 శాతం రిజర్వేషన్లను అమలు చేయనున్నారు. ఆంగ్లో ఇండియన్స్‌కు 1 శాతం ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లలో రిజర్వేషన్లను అమలు చేయాలని సవరణలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటితోపాటు ఎన్‌సీసీలో రిపబ్లిక్ డే క్యాపర్(ఆర్‌డీసీ) సర్టిఫికెట్ ఉన్న వారికి నీట్‌లో వచ్చిన మార్కులకు అదనంగా 7 మార్కులను చేర్చనున్నారు. టీఎస్‌సీ, వీఎస్‌సీ, ఎన్ఎస్‌సీ సర్టిఫికెట్ ఉంటే 5 మార్కులను, ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ ఉంటే 3 మార్కులను కలపనున్నారు. ఈ మార్కులను కలిపిన అనంతరం రాష్ట్ర ర్యాంకులను ఇచ్చి తరువాత కౌన్సెలింగ్‌కు అనుమతిస్తారు.

**సింగరేణి ఉద్యోగులకు, వారి పిల్లలకు శుభవార్త**

**మంత్రి హరీశ్‌రావు ట్వీట్**

పెద్దపల్లి జిల్లా రామగుండం మెడికల్ కాలేజీ పేరును సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎస్ఐఎంఎస్)గా మార్చడంతో పాటు.. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు. సింగరేణి ఉద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రామగుండం మెడికల్ కాలేజీలో మొత్తం 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా.. వాటిలో 23 సీట్లు ఇండియా కోటాకి వెళ్తాయి. మిగతా 127 సీట్లలో 5 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరుగుతుందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పరిగణనలోకి తీసుకుంటారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, సంగారెడ్డి ఫోన్: 08455-270180
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నెం.04/2023-24 తేది:05.07.2023
నీటిపారుదల శాఖ ఓ & ఎం- సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండలం, సింగూర్ గ్రామంలోని ఎమ్ భాగారెడ్డి సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కట్ట ఎగువ భాగంలోని కృంగిన రిప్-ర్యాప్‌కు తాత్కాలిక మరమ్మతులు గురించి తేది: 11.07.2023 నుండి 18.07.2023 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ: రూ.36.78 లక్షలు. కృష్ణుడు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు తేది: 11.07.2023 నుండి చూడగలరు.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, నీటిపారుదల సర్కిల్, సంగారెడ్డి.
DIPR.No.3968-PP/CL/Advt/1/2023-24 తేది: 06.07.2023

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ
నం./ఇ1 AE/ENGG/2023-24 తేది: 05.07.2023
ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీలో TUFIDC పనుల కొరకు DPRs తయారీ/డిజైన్ టైప్/వివరమైన అంచనాలకు ఆసక్తి గల సంస్థలు/ఆర్గనైజేషన్‌లు/కన్సల్టెన్సీ సర్వీస్‌ల నుండి సీల్డు కొటేషన్‌లు కోరుతున్నారు. ఏజన్సీలు, ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ మునిసిపల్ కమిషనర్ పేరిట రూ.5,000/- డిపాజిట్ తిరిగి చెల్లింపబడని విధంగా మొత్తాన్ని మరియు షెడ్యూల్ ధర రూ.500/- డిడి రూపేణా సంబంధిత డాక్యుమెంట్‌లతో 10.07.2023నే మ.3.00గం. వద్ద లేదా ముందుగా దాఖలు చేయవలెను. తదుపరి వివరాలకు మునిసిపల్ కమిషనర్ (7386704867) మునిసిపల్ ఇంజనీర్ (9963613622) కార్యాలయ వేళలలో సంప్రదించండి.
సం/-. కమిషనర్, ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ, రంగారెడ్డిజిల్లా.
DIPR.No.3965-PP/CL/Advt/1/2023-24 తేది: 06.07.2023

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

-ఆడమ్స్ బెక్

# దేవుళ్లకీ 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్లరూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవున్ని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాదాయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూ ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. దేవాలయాల ఆస్తులు కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. ఎందరో భక్తులు, మరెందరో పాలకులు దేవాలయాల ఆస్తులను కాపాడడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీలిచ్చారు. వాగ్దానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవుళ్ల మంత్రి దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్లు మంగళవారం ప్రకటించారు. దేవుళ్ల ఆస్తులను అక్రమించేవారికి దుర్వినియోగపరిచేవారిని వదిలిపెట్టమని క్రిమినల్ చర్యలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. గతంలో కూడా ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలున్నాయి. కానీ ఎవరు ఎంత అరిచి గీ పెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా నివారించలేకపోతున్నారు. ఒక్కిక్క వారుపోతారు వందకణి వీరుపోతారన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొన్ని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలున్నాయి. అందులో పదిశాతం దేవుళ్లు నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులను ఆక్రమించడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో ఉన్న విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖ కానీ, పాలకులు కానీ శ్రద్ధతీసుకోవడం లేదేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో వాస్తవంగా దేవాదాయ భూములు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖవద్ద స్పష్టంగా లేవనిచెప్పొచ్చు. తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం, పరిశీలిస్తున్నాం అంటూ నెలలు, సంవత్సరాలుకాలం గడుపుతున్నారే తప్ప అసలు లెక్క తేల్చడం లేదు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలన్నీ రికార్డుల్లో నమోదు చేయడమేకాదు జమాబందిరూపంలో తనిఖీలు కూడా చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమో అనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములు ఉన్న దేవుళ్లకు నిత్యపూజలు జరగడంలేదంటే ఏమనుకోవాలి? ఏదో నామమాత్రపు కౌలు ఇచ్చే సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో ఇటు తెలంగాణలో కానీ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ భూముల విలువ ఎంత పెరిగాయో అందరికి తెలుసు. వాస్తవంగా ఈ భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలం నుంచి ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదుచేసేవారు. తెలంగాణ రెగ్యులేషన్స్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయ భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం, తదితర అంశాలను నమోదు చేసేవారు. ఆదాయ, ఖర్చులకు సంబంధించి కూడా ఆర్డీఓఅధికారితో జమాబంది పేరుతో పరిశీలించే వారు. ఏమాత్రం దేవుడిసొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగాఉండేవి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో ముజాయిదార్లు అమలులోఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాతపద్ధతిన్నే అమలుచేశారు. 1966లో 17/66 చట్టంద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాలయశాఖలను కలిపివేశారు. కానీ రానురాను దేవుళ్ల భూములు అన్యాక్రాంతం కావడం ఆక్రమణలు పెరిగిపోయాయి. దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్లభూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇక భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు పక్కదారిపడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కన్నాలు వేస్తున్నారు. ఇప్పటికైనా దేవుళ్ల ఆస్తులను కాపాడే విషయంలో పాలకులు శ్రద్ధ చూపాలి. దేవాలయాలకు సంబంధించి ఎక్కడెక్కడ భూములున్నాయి? వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఆక్రమణలకు గురైనవి ఎన్ని? తదితర వివరాలను బయటకు తీసి చర్యలు తీసుకోగలిగితే దేవుళ్లకు ఎంతోసేవ చేసినవారవుతారు. అలాగే సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించేఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారినే ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

సర్వశక్తి నీలో నిగూఢమై ఉంది. నీవు ఏదైనా చేయగలవు. అన్నీ చేయగలవు.



స్వామి వివేకానంద

మానవుడు పక్షిలా ఎగరడం, చేపలా ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## విలువ లేని నోటా

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరికీ ఓటు వేయడం ఓటరుకు ఇష్టం లేకపోయిన సందర్భంలో నోటా ఐచ్ఛికాన్ని అతనుఎంపిక చేసుకోవచ్చు అని కేంద్రఎన్నికల సంఘం 2013లో నోటాను ప్రవేశపెట్టింది. ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో భారీగా నోటాకు ఓట్లు పడుతున్నాయి. కొంతమంది పార్టీ అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువఓట్లు పడుతున్నాయి. నోటాకు ఎక్కువగా ఓటు పోలైనప్పటికీ వాటితో సంబంధం లేకుండా అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారినే విజేతగా ప్రకటిస్తామని ఎన్నికలసంఘం పేర్కొంది. దీనివల్ల నోటా ఐచ్ఛికాన్ని ఎంచుకున్న ఓటర్ల ఓట్లు శూన్యం అవు తాయి. దీని ద్వారా ఎన్నికల ఫలితాల్లో, వ్యవస్థల్లో మార్పేమిరాదు. కాబట్టి ఎన్నికల సంఘం సంస్కరణలు చేపట్టి అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే ఆ అభ్యర్థుల ఎన్నికను రద్దు చేసి కనీసం ఐదు నుంచి పది సంవత్సరాలు వరకైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలి.

-సోమేష్, సోగనూర్, కర్నూల్‌జిల్లా

## పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి జగన్ పాలనఅంతా అవినీతిమయంఅంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదే మాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీపాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగే ముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారి పాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వం 40 శాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ఈ కారణంతోనే ఆ రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ఇక మూడు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్న గుజరాత్‌లో చాపకింద నీరులా అవినీతి జరుగుతోంది. వీటిగురించి మాత్రం మాట్లాడరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అర్హులకు పింఛన్ అందించాలి

చాలామందికి అర్హత ఉన్నప్పటికీ కొత్తగా పింఛన్‌లు మంజూరు కావడంలేదు. ప్రభుత్వ యంత్రాంగంనూతన పింఛన్‌ల కొరకు నిధులు విడుదల చేయాలి. అర్హత కలిగిన పింఛన్‌దారులు ఎలాంటి షరతులు లేకుండా పింఛన్‌లు మంజూరు చేయాలి. నూతనంగా పింఛన్‌లు మంజూరు చేస్తే చాలామంది. ఏ ఆధారం లేనివారికి ఆర్థిక చేయూత అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## భగ్గుమంటున్న టమోట

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈ మధ్యకాలంలో ఉల్లిని తలదన్నే రీతిలోటమోటాధరలు ఒక్కసారిగా ఆకాశాన్నిఅంటాయి. దాంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బేంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనీవిని ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూలేని విధంగా కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. అదే విధంగా మనం తినే ఆహారంలోకి ఏ కూర వండుకోవాలన్నా టమోట అన్నది అత్యంత అవశ్యకం. దీంతోతప్పనిసరి పరిస్థితుల్లో కొంతమంది సామాన్య ప్రజానీకం టమోటను ఏ పావుకిలోనో అరకిలోనో కొంటూ ఎలాగోలా సర్దుపాటు చేసుకొనే ధోరణిలో ముందుకు వెళుతున్నారు. మరి కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమోటను వాడటం సైతం మానివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతేకాదు ఒక్క టమోట ధరనే కాదు బజారులో దొరికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఇలాగే అసాధారణ రీతిలో పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నాయి.

-బి.మధుసూదన్‌రెడ్డి, నంద్యాలజిల్లా

## వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఖాళీల భర్తీ మాటేమిటి?

గత నాలుగు సంవత్సరాలలో ఒక్కఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధనలేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అనేక పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచినీటి సౌకర్యం లేని పరిస్థితి. పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

# ప్రభుత్వ ఆదాయ వనరు, ప్రజారోగ్యం చేజారు

ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బానిసగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగి పోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి.



మేకిరి దామోదర్

మనిషి ప్రశాంత జీవనాన్ని చేదగొట్టి అనర్థాలు, అనారోగ్యానికి గురిచేసే మద్యపాన వ్యసనాన్ని తక్షణమే నియంత్రించుకుంటూ పూర్తిగా మానివేయాలని దుర్భర పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. సామాజిక బాధ్యతతో ప్రభుత్వాలు కూడా వెనువెంటనే నిషేధించాల్సి ఉంది. తాత్కాలికంగానో, సరదాల పేరుతో మద్యపాన వ్యసనానికి బానిసై కుటుంబ బాధ్యతలను, బంధాలను సామాజిక బాధ్యతలను విస్మరించి వయో(లింగ) బేధాలు మరిచి చిత్తుగా తాగేస్తూ ఇల్లును, ఒల్లును గుల్ల చేసుకుని అనారోగ్యం పాలవుతున్నారు. మనసును, నాలుకను అదుపు చేసుకొనలేని స్థితిలో మద్యానికి బానిసగా మారి పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. మద్యం అమ్మకాలపై ప్రభుత్వ నివేదికలే ప్రస్తుత దుర్భర పరిస్థితిని రూఢీ చేస్తున్నాయి. గుడి, బడి అనే తేడా లేకుండా ఇలా అడుగడుగునా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు దర్శనమిస్తున్న వాస్తవాన్ని కాదనగలమా! వ్యక్తులు, వ్యవస్థలు మద్యం వినియోగం(వ్యాపారం) జోరుపెంచుకుంటూ ఆ ఆదాయంతోనే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ అబ్బే తప్పు చేశామని చింతిస్తూ, తిరిగి మళ్లీ అదే తప్పులు చేస్తుంటే దానిని పశ్చాత్తాపమంటారా! ఆ పశ్చాత్తాపానికి విలువేముంది. ప్రజారోగ్యానికి పట్టం కట్టాల్సిన ప్రభుత్వాలు, వ్యక్తుల తొందరపాటు నిర్ణయాలు, చర్యల మూలంగా రేపటి సమాజం ఎన్నో అనర్థాలు, మానసిక బలహీనతలతో రోగగ్రస్తంగా మారబోతుందని గమనించండి. ఆ సమాజం ముందు నేటి వ్యక్తులు, వ్యవస్థలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వాలు, మనుషులు సమష్టిగా ఈ మద్యం వల్ల జరిగే అనర్థాలు, నష్టాల నుండి చైతన్యవంతులై అవగాహన పెంచుకుంటూ క్రమేణా నియంత్రిస్తూ, నిషేధించే విధానాలు రావాలి. ఈ ప్రశ్న అడిగేవారు లేరు. ఎందుకంటే క్రమక్రమంగా అందరినీ ఈ ఊబి (మద్యం వ్యసనం)లోకి ప్రభుత్వాలు నెట్టి వేస్తున్నాయి. బాధితులు ఊగిపోతున్నారు. వీరు, వారు ఎలా సమర్థించుకుంటారంటే అబ్బే నేనేమీ ఎక్కువ మద్యం తాగడం లేదు. తినే ముందు రోజుకు ఒక పెగ్ వేస్తుంటా అంతే!

కొందరు అదే అప్పుడప్పుడే పట్టాలు, స్నేహితులు వస్తే కొద్దిగా మరి తప్పదుగా అంటారు. ఇంకొందరు ధనవంతులు, ధనవంతులని నమ్మించడానికి నేనైతే చాలా ఖరీదైన మద్యం తాగుతాను అంటారు. నేనైతే ఫారెన్ సరుకునే తీసుకుంటానంటారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదవారు పొద్దస్తమానం కాయకష్టం చేసి రాత్రి ఆ బాధను మర్చిపోవడానికి చీప్ లిక్కర్‌తో సరిపెట్టుకుంటారు. మనుషులు వారి వారి స్థాయిలను బట్టి ప్రతిరోజు మద్యం తాగడం



పరిపాటిగా మారిపోతుంది. మద్యం లేని పెళ్లిలేదు. పుట్టుక లేదు, పండుగ లేదు. కాలక్షేపం లేదు. చివరకు చావుకు కూడా అది లేకుండా అంతిమయాత్ర సాగదు. ఇది ఎవరు కాదనలేని పచ్చి నిజం. ఈ పరిస్థితి మార్చలేమా? మద్యం తాగడం వల్ల జరిగే అనర్థాలు, అనారోగ్యాలకు ముమ్మాటికీ మనమే కారణం. వైద్యులు ఒకవైపు మద్యం కొంత తాగినా ఎంత తాగినా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఈ మద్యం తాగడం మూలంగా అనర్థాలు, అనారోగ్యంపై అంతర్జాతీయ పరిశోధన ద్వారా వెల్లడైన కీలక అంశాలు ఇలా ఉన్నాయి. తాజాగా ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ పేకింగ్ యూనివర్సిటీ పరిశోధకులు చాలా కాలంగా సుమారు ఐదు లక్షల మంది మద్యం బాధితులపై కీలక పరిశోధన చేసి విస్తుపోయే నిజాలను వెల్లడించారు. గతంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ మద్యం 28 రోగాలకు కారణం అవుతుందని తేల్చి చెప్పింది. కానీ నేడు మద్యం తాగడం వల్ల ప్రత్యక్షంగా 61 రోగాలకు, పరోక్షంగా 206 వ్యాధులకు కారణమవుతుందని తాజా పరిశోధన స్పష్టం చేయడం గమనార్హం. మద్యం ఎక్కువ తాగినా తక్కువ తాగినా మనిషి శరీరంలోని అన్ని అవయవాలపై దాని దుష్ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మద్యం తాగడంవల్ల యేటా 30లక్షల మంది చనిపోతున్నారని కోట్ల మంది అనారోగ్యం, అంగవైకల్యానికి గురవుతున్నారని తెలిపింది. ఈ తాజా అధ్యయనం నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైనది. వివిధ వయసులకు చెందిన 5,12,724 మంది పై చైనాలో విస్తృతంగా అధ్యయనం చేశారు. సుమారు లక్ష మందికిపైగా మద్యం తాగిన బాధితుల ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. వారి జీవనశైలి, ప్రవర్తన, మద్యం అలవాటు, జరుగుతున్న చికిత్స వివిధ అవయవాలపై దాని దుష్ప్రభావం, క్రమం తప్పకుండా తాగేవారిని, అప్పుడప్పుడు తాగేవారిని ఇలా 12ఏళ్ల పాటు ఆస్పత్రుల రికార్డులు అనుసంధానం చేసి అంచనా వేశారు. జన్యు విశ్లేషణ కూడా చేశారు. మద్యం తాగే వారు 35 ఏళ్ల నుండి 84 ఏళ్లలోపు ఆస్పత్రుల్లో చేరడమే, మరణించడమో జరిగిందని గుర్తించారు. చివరగా తెలిసి వచ్చే అంశం ఏమిటంటే మద్యం తాగడం వల్ల మనకై మనమే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే అని తెలుస్తుంది. ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బానిసగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగి పోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి. అయినా పాలకుల్లో పాలితుల్లో మార్పురాలేదు. రోజు రోజుకు మద్యం తాగడం పెరిగిపోతూనే ఉంది. ఇలా అయితే ఎలా? మద్యంసృష్టించే విధ్వంసం అణువిస్ఫోటనం కన్నామిన్నగా స్లోపాయిజనై ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే సోయి కూడా లేదు. కావున పాలకులు, పాలితులు మద్యాన్ని నిషేధించాలి. మద్యం ప్రియులు దీన్ని మానేయడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, మానేయడమే పరిష్కారమని భావించాలి. పాలకులు మానవీయ కోణంలో ఆలోచించి నియంత్రిస్తూ, నిషేధంవైపు అడుగులువేయాలి. పాలకులు ప్రజారోగ్యాన్ని నిర్ణయానికి కట్టుబడాలి. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు. ఆనందానికి మించిన ప్రశాంతత లేదు. ●

# జనాభా పెరుగుదలను అరికట్టలేరా?



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్య్రం లభించే 1947 నాటికి మన దేశ జనాభా 38 కోట్లు ఉండేది. ఈ సంవత్సరం జనవరి నాటికి 142కోట్లు దాటి ప్రపంచంలోని 196 దేశాలలో అగ్రగామిగ నిలిచింది. జనాభాను అరికట్టడంలో చైనా జాగ్రత్తపడుతూ ఉంది. కాబట్టి ప్రథమస్థానం నుండి రెండో స్థానంలోకి వచ్చింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఇంత వేగంగా ఎందుకు అభివృద్ధి చెందింది. మనం పారిశ్రామిక రంగంలో, నీటి పారుదల రంగంలో, వ్యవసాయరంగంలో విద్యా, వైజ్ఞానిక రంగాలలో చివరకు అణు అంతరిక్ష రంగాలలో కూడా ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తున్నాం. కాని ఏంలాభం? అన్నింటి కంటె జనాభా పెరుగుదలలో వాయువేగంతో అభివృద్ధి చెందుతున్నాం. ఈ అధిక జనాభా వల్ల మానవుని మనుగడ అన్ని రంగాలలో కష్టాల్ని ఎదురుకొక తప్పదు. ఉదాహారణకు పద శతాబ్దంలో మన దేశ జనాభా పదికోట్లు ఉండేదట. వర్షాలతో కురిసిన నీరు కాలువలుగా పారుతూ, వాగులలో కలిసేవి. ఆ తరువాత వాగులు నదులలో కలిసేవి. ఆ నదులు పారుతూ సముద్రంలో కలిసేవి. అయితే ఈ కాలువలుగా, వాగులుగా, నదులుగా పారే నీళ్ల మనం వాడుకునే వాళ్లం. స్నానాలకు, బట్టలు ఉతుక్కోవడానికి, తాగడానికి, వ్యవసాయానికి వాడుకున్నాం. అందుకే గ్రామాలన్నీ కూడా ఈ పారే నీటి సమీపంలోనే ఏర్పడ్డాయి. 15వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 20 కోట్లు దాటింది. ఈ పారేనీళ్ల సరిపోక వర్షంనీటిని అదిమిపట్టుకొని చెరువులు తవ్వుకొని బంధించుకున్నాం. మన అవసరాలన్నింటికి ఆ నీళ్ల వాడుకోవడమే కాకుండా చిన్నచిన్న కాలువలు తవ్వుకొని వ్యవసాయానికి కూడా వాడుకున్నాం. 19వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 35 కోట్లు దాటింది. నీటి వాడకం ఎక్కువై చెరువులు ఎండిపోవడం మొదలైంది. అప్పుడే వ్యవసాయానికి మోటబావులు, మన అవసరాలకు చేద బావులు తవ్వుకోవడం మొదలైంది. అంటే భూమిలో ఇనికిన నీరునుమనం వాడుకోవడం ప్రకృతి విరుద్ధమేకదా. 1950 నాటికి జనాభా



40కోట్లకు చేరింది. ఆ బావులు ఎండిపోవడం మొదలయ్యాయి. బోరింగులు తవ్వడం మొదలయ్యాయి. ప్రస్తుతం మన జనాభా 142 కోట్లు దాటింది. ఇల్లు కట్టుకోవాలంటే ముందు బోరింగులు వేసుకుంటున్నారు. ఇలాగే జనాభా పెరుగుతూఉంటే బోరింగులలో నీళ్లురావు నదులు కూడా ఎండిపోతాయి. అధిక జనాభా వల్ల ఇంకా ఎన్నో నష్టాలు కలుగుతాయి. అందరికి జీవనోపాధి లభించదు. వసతికై ఇళ్లు లభించవు. లభించినా విపరీతమైన రద్దీ ఉంటుంది. యాభైగజాల ఇంట్లో ఇరవై, ముప్పైమంది ఉండవలసి ఉంటుంది. ఇందుకు ఉదాహరణ ముంబైలోని దారావి ప్రాంతం. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో మూడున్నర లక్షల మంది నివసిస్తున్నారట. ప్రపంచంలోనే రికార్డు. విస్తీర్ణంలో మనదేశానికి రెట్టింపు ఉంటుంది ఆస్ట్రేలియా దేశం. కానీ అక్కడి జనాభా కేవలం రెండు కోట్ల ఎనభై లక్షలు. అంటే ఒక్క ముంబాయి నగర జనాభా కంటే తక్కువ. జనాభా పెరిగే కొద్దీ ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయి. జనాభా పెరుగుతున్నకొద్దీ గ్రామాలు కూడా బాగా విస్తరిస్తున్నాయి. దీనివల్ల అడవులు, చెట్లు తగ్గిపోతున్నాయి. జలకాలుష్యాలు, వాతావరణ కాలుష్యాలు సర్వసాధారణమైనాయి. వాహనాలు విపరీతంగా పెరిగి రోడ్లన్నీ రద్దీగా ఉంటున్నాయి. నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వీటన్నింటికి అధిక జనాభానే కారణం. ప్రపంచంలో చాలా దేశాలు జనసాంద్రత పాటిస్తున్నాయి. ఆ జనసాంద్రత విషయమై మన భారతదేశంలో 50కోట్లలోపే జనాభాఉండాలి. కాని 2024 వరకు 150కోట్లు అవుతుంది. జనాభా పెరుగుతుంటే మనుషుల మధ్యపోటీతత్వం పెరుగుతుంది. స్వార్థం పెరుగుతుంది. దొంగతనాలు, రౌడీయిజం, గుండాయిజం పెరుగుతుంది. అంతేకాకుండా రకరకాల రోగాలబారిన పడుతుంటారు. ఏదిఏమైనా ఈ అధికజనాభాను నియంత్రించాలి తప్పదు. ఈవిషయంలో కొంత మతపిచ్చి కూడా తోడైందని చెప్పవచ్చు. హిందువుల గ్రోత్‌ఆఫ్ పాపులేషన్ 12.3 శాతం ఉంటే ముస్లింలది 25.7 శాతంఉంది. అంటే హిందూవుల కంటే రెట్టింపు కన్నఎక్కువ. ఈ అధిక జనాభా విషయంలో కేంద్రం ఇప్పటికైనా కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఇద్దరికంటె ఎక్కువ మంది సంతానం ఉన్న వాళ్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి రాయితీలు ఇవ్వదు. కఠిన నిర్ణయాలు తీసుకుంటేతప్పఅధిక జనాభాను నియంత్రించలేము. అందువలన పాలకులు రాజకీయపార్టీలు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. ప్రజలను చైతన్యపరచాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# ఏకరీతి పౌరస్మృతి అమలు సాధ్యమేనా?

జి.అశోక్ కుమార్

ఒకే దేశం, ఒకే చట్టం. అసలు ఈ ఏకరీతి పౌరస్మృతి అంటే ఏంటి? మనం అనుకునేంత సులువు కదా! అసలు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏం సూచిస్తున్నాయి. ఈ చట్టాన్ని అమలు పరిస్తే మతం స్వేచ్ఛకు ఏమైనా భంగం కలిగిస్తుందా? ఈ యూనిఫాం సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. దీనిపై ఎందుకింత అపోహలు, మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్ర సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం 1998, 2019లో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీనిని అమలు చేస్తుందా. ప్రస్తుత సమయంలో దీనిపై వేడివేడిగా చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్ రెండూ కలిపి ఈచట్టాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. కానీ మేధావి వర్గం మాత్రం అభివృద్ధి చెందిన దేశాలలో ఇది బాగా పనిచేస్తుంది. అది కూడా ఒకే మతం అమలులో ఉన్న దేశాలలో మాత్రమే విజయవంతంగా పనిచేస్తుంది. అన్యమతస్తులు కలిసి జీవిస్తున్న మనదేశంలో అంతగా ప్రభావం చూపకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 25,30లను ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ వైలేషన్ చేస్తుందని కొందరి వాదన. దేశంలో రెండూ న్యాయవ్యవస్థ ప్రధానంగా రాజ్యాంగ ద్వారా నడుస్తున్నాయి. క్రిమినల్ లా, సివిల్ లాస్ ద్వారా న్యాయవ్యవస్థలో చట్టాలను అమలుపరుస్తున్నాయి. అయితే క్రిమినల్ లా అనేది మొదటి నుండి కులం, మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా భారతీయులందరికీ సమానంగా చట్టాలను వర్తింపబడతాయి. కానీ సివిల్ లాస్ మాత్రం మతం, కులాల ప్రాతిపదికన ఏ మతం ఆచరణలు ఎలా ఉన్నాయో ఆ విధంగా వర్తించేలా చూస్తుంది. కానీ ఇప్పుడు తీసుకువచ్చే చట్టం మాత్రం మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం. దీన్ని హుటాహుటిన ఏం తీసుకురాలేదు. గుర్తింపు పొందిన మత సంస్థలు అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2018 ఆగస్టు 21న చేసిన సూచనల మేరకే ఈ ప్రక్రియను ఇప్పుడు ప్రారంభించడం అనీ జస్టిస్ రితురజ్ అవస్తీ అధ్యక్షతన ఉన్నటువంటి 22వ లా కమిషన్ పేర్కొంది. అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు కూడా ఎన్నో సందర్భాల్లో ఈ ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వివాదంలో సుప్రీంకోర్టు ఎన్నో పరిశీలనల తర్వాత ఒక్క వ్యక్తి తన మతం ఆచరణతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒకే చట్టం వర్తిస్తుంది అని తన తీర్పులో పేర్కొంది. దాని ప్రకారం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగబేధాల్లేకుండా, భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపచేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఈ చట్టాన్ని 2019లో చట్టసభల్లో ఆమోదం కోసం ప్రవేశపెట్టిన దానికి అంత మెజారిటీ రాక వివాదాలు తలెత్తడంతో దానిని విరమించుకున్నారు. 2020లో మళ్లీ చర్చలోకి వచ్చింది. ఎన్నో వివాదాల్లో కోర్టు లింగం, కులం, మతంతో సంబంధం లేకుండా భారతీయులంతా భారత రాజ్యాంగం సూచించిన విధంగా అందరూ సమానమైన హక్కులను కలిగి ఉంటారని పేర్కొన్నాయి. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఏకరీతి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. ఇక క్రైస్తవులు మెజార్టీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే కానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కమాన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకుంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఏకరీతి పౌరస్మృతి మతపరమైన ప్రాతిపదికన వివక్షను తొలగిస్తుంది. ప్రతి మతం సమానంగా పరిగణించబడుతుందని నిర్ధారిస్తుంది. కానీ ప్రతి మతం స్వయంప్రాతిపదికన వారి వారి ఆచారాలను నిర్మించుకున్నారు. దాన్ని ఒకేసారి రద్దు చేయడం అనేది ఒక్క ప్రశ్నార్థకమే. ఇది మహిళలందరికీ సమాన హక్కులను కల్పిస్తుంది. వారిపై మతపరమైన దురాగాతాలను ఆపడానికి సహాయపడుతుంది. మైనారిటీల మనుగడ కొనసాగింపు అనేది ప్రశ్నార్థకమే అని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే దానికి కేంద్ర ప్రభుత్వమే కారణం అనుకోవచ్చు. ఇప్పటివరకు ఏకరీతి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి 22వ లా కమిషన్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ముగిశాక ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది ఆసక్తిగా మారింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చెప్పినమాటలు ఈ సందర్భంలో గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఎంత మంచిదైనా దానిని అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. దానిని మంచి మార్గంలో ఉపయోగిస్తే అది మంచిగానే కనిపిస్తుంది. అదే అమలు చేసే వ్యక్తి దానిని చెడుకోసం ఉపయోగిస్తే అది మనకు చెడుగా కనిపిస్తుంది. ఈ ఏకరీతి పౌరస్మృతి చట్టం కూడా అంతే. ఈ చట్టం మంచిదైనప్పటికీ అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. ●

# నోరు జారి చిక్కుల్లో పడిన నేపాల్ ప్రధాని

**ఖాట్మండు, జులై 6:** నేపాల్ ప్రధాని ప్రచండ పుష్పకమల్ దహల్ నోరు జారి చిక్కుల్లో పడ్డారు. తాను ప్రధాని పీఠం ఎక్కడానికి తెరవెనుక ఏం జరిగిందో చెప్పి సమస్యలను ఆహ్వానించారు. రోడ్స్ టు ద వ్యాలీ ద లెగసీ ఆఫ్ సర్దార్ ప్రీతమ్ సింగ్ ఇన్ నేపాల్ అనే పుస్తక



విష్కరణ కార్యక్రమానికి ప్రధాని ప్రచండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేపాల్లో స్థిరపడిన భారత వ్యాపారవేత్త సర్దార్ ప్రీతమ్ సింగ్‌పై ఈ పుస్తకం తీసుకు వచ్చారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రధాని ప్రచండ మాట్లాడుతూ, తాను ప్రధానమంత్రి కావడానికి కారణం సర్దార్ ప్రీతమ్ సింగ్ అని వెల్లడించారు. తనను ప్రధాని పీఠం ఎక్కించడానికి సర్దార్ ప్రీతమ్ సింగ్ అనేక పర్యాయాలు ఢిల్లీ వెళ్లి సంప్రదింపులు జరిపారని, ఖాట్మండులోని రాజకీయ వర్గాలతో చర్చలు జరిపారని తెలిపారు. తాను ప్రధానిగా రావడం వెనుక సర్దార్ ప్రీతమ్ సింగ్ చాలా ఉందని కొనియాడారు. నేపాల్-భారత్ సంబంధాలను మెరుగు పరిచేందుకు ఆయన తన వంతు సహకారం అందించారని వివరించారు. అయితే ప్రధాని ప్రచండ వ్యాఖ్యలతో విపక్షాలు భగ్గుమన్నాయి. ప్రధాని రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. నేపాల్ ప్రధానిని న్యూఢిల్లీ నియమించినట్లు స్పష్టమవుతోందని ప్రధానిగా కొనసాగేందుకు ప్రచండ అనర్హుడని మండిపడ్డారు. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ పార్లమెంటులో దీనిపై నిరసనలు వ్యక్తం చేసింది. సభా సమావేశాలకు అడ్డుతగిలిన సిపిఎన్-యుఎంఎల్ పార్టీ ప్రధాని పదవి నుంచి ప్రచండ తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేసింది. మాజీ ప్రధాని కేపీ ఓలీ కూడా ప్రచండ వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశ సమగ్రత, పార్లమెంటు, రాజ్యాంగ వ్యవస్థలకు భంగకరమని అని పేర్కొన్నారు. అయితే తన వ్యాఖ్యల పట్ల ప్రధాని ప్రచండ వివరణ ఇచ్చారు. నేపాల్ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుందని చెప్పడం తన అభిమతం కాదని, సర్దార్ ప్రీతమ్ సింగ్ రాజకీయాల పట్ల కూడా ఆసక్తి చూపేవారని చెప్పడమే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. 60వ దశకంలో నేపాల్లో అడుగుపెట్టిన సర్దార్ ప్రీతమ్ సింగ్ అక్కడ ట్రాన్స్ పోర్ట్ కింగ్‌గా పేరు తెచ్చుకున్నారు. రవాణా రంగంలో స్థానిక సంస్థలను వెన్నెక్కి నెట్టి తాను స్థాపించిన సంస్థను నంబర్ వన్‌గా నిలిపారు.



# శరద్‌పవార్ సమావేశానికి చట్టబద్ధత లేదన్న అజిత్ కూటమి

## ఎన్నికల సంఘం నిర్ణయమే వివాదానికి పరిష్కారం

**ముంబయి,జులై 6:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ఎలాంటి హేతుబద్ధత లేదని రెబెల్‌నేత అజిత్‌పవార్‌ప్రకటించారు. అయితే ఢిల్లీలోనిర్వహించిన భేటీలో శరద్‌పవార్ ప్రఫుల్‌పటేల్, సునీల్ తత్కారే, మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలను బహిష్కరించినట్లు శరద్‌పవార్‌ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని 27 యూనిట్లు కూడా శరద్‌పవార్‌తోనే ఉన్నాయని, అన్ని యూనిట్లు శరద్‌పవార్‌కు మద్దతుగా నిలిచాయని, మహారాష్ట్ర యూనిట్‌కూడా పవార్‌కే మద్దతునిచ్చిందని భేటీ తర్వాత ఎన్సీపీ నేతలుప్రకటించారు. ఇపుడు నిజమైన ఎన్సీపీ ఎవరిది అన్న అంశంపైనే వాడివేడి చర్చలుజరుగుతున్నాయి. ఎన్నికల సంఘానికి అజిత్‌పవార్ లేఖరాస్తూ గుర్తు, పేరు వంటివి తమకే కేటాయించాలని అభ్యర్థించారు. ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో ఉందని, ఏ ఒక్కరూ కూడా నేషనల్ ఎగ్జిక్యూటివ్,నేషనల్ వర్కింగ్ కమిటీ, నేషనల్ ఆఫీస్ బేరర్స్, రాష్ట్రపార్టీ అధ్యక్షులను పిలిచి సమావేశం నిర్వహించే అధికారాలు ఉండవని, ఎన్నికల సంఘం ఈ వివాదం పరిష్కరించేంద వరకూ యధాతథ స్థితి కొనసాగుతుందని అజిత్‌పవార్ వర్గం వాదిస్తోంది. దీనితో భవిష్యత్తు కార్యాచరణపై శరద్ పవార్ అటు న్యాయ పరంగాను, ఇటు పార్టీ సీనియర్ల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. మరోవైపు రెబెల్‌వర్గం నేతలు కూడా ఢిల్లీలోనే మకాంవేసారు. అయితే పార్టీ ఆఫీస్‌కు దూరంగా ఉన్నారు. ఇక ఢిల్లీలో 83 ఏళ్ల శరద్‌పవార్‌కు మద్దతుగా అనేక పోస్టర్లు వెలిసాయి. అజిత్‌వర్గం ఎన్సీపీ అధినేతగా గతనెల 30వ తేదీనే తాము అజిత్‌పవార్‌ను ఎన్నుకునామని, అధికార కూటమిలోకి చేరేముందే తాము ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల సంఘానికి కూడా తెలిజయేశామని చెపుతున్నారు. అలాగే 40 మందిపార్టీనాయకులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అఫిడవిట్లుకూడా అందచేసినట్లు చెపుతున్నారు. ఈ ఆధారాలతోనే అజిత్‌పవార్ డిప్యూటిసిఎంగా పదవీ ప్రమాణంచేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి పార్టీగుర్తు, పేరు, జెండా తమకే కేటాయించాలని డిమాండ్‌చేసారు. 53 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేల్లో 36 మంది ఎమ్మెల్యేల మద్దతు ఆయనకు అవసరం అవుతుంది. మొత్తం 32 మంది ఎమ్మెల్యేల మద్దతు అజిత్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా కూడా ఒక ముంబయి హోటల్‌లోనే భేటీ అయ్యారు. వారిని అక్కడే ఉంచారు. కొందరు అజిత్‌వర్గంలోని ఎమ్మెల్యేలు కూడా మనసు మార్చుకున్నట్లుప్రకటించినా వారి అఫిడవిట్లు అప్పటికే ఎన్నికల సంఘానికి వెళ్లాయి. రెండు ఎన్సీపీ వర్గాలుకూడా వేరువేరు సమావేశాలునిర్వహించడంతో ఇపుడు మహారాజకీయాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. 14 మంది ఎమ్మెల్యేలుశరద్‌పవార్ సమా వేశానికి హాజరయితే మెజార్టీ ఎమ్మెల్యేలు రెబెల్ సమావేశానికి వెళ్లారు. అంతేకాకుండా అజిత్‌పవార్ తనకు సిఎం కావాలన్న లక్ష్యం ఉందని, వృద్ధనేతగా మీరు ఇక విశ్రాంతి తీసుకోవాలంటూ హితోక్తులు విసిరారు. ఇపుడు అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలు సీఎం ఏక్‌నాథ్‌షిండే కూటమి ప్రభుత్వంతో చేరడంతో షిండే వర్గం ఎమ్మెల్యేల్లో మంత్రివర్గ ఆశావహులకు నీళ్లచల్లినట్లయింది. అజిత్‌తోపాటే తొమ్మిది మందికి కేబినెట్‌పదవులు దక్కడంతో మంత్రిపదవులపై ఆశలుపెట్టుకున్నషిండేవర్గం శివసేన ఎమ్మెల్యేల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. దీనితో షిండే అన్ని అపాయింట్‌మెంట్లను రద్దుచేసుకుని తన నివాసంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. షిండేవర్గం ఎమ్మెల్యేలు ఈ కూటమిని వ్యతిరేకిస్తున్నట్లు తేలింది. సేనా వ్యవస్థాపకుడు బాలాసాహెబ్‌థాకరే ఎప్పుడూ ఎన్సీపీతో కలవలేదని గుర్తుచేస్తూ వారు అభ్యంతరాలుపెడుతున్నారు.

# అమెరికా పౌరసత్వ పరీక్ష కఠినతరం

**వాషింగ్టన్, జులై6:** అమెరికాలో పౌరసత్వం పొందదలచిన వారికి నిర్వహించే పరీక్షలో మార్పులు చేయబోతున్నారు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం బాగా తక్కువగా ఉండే విదేశీ అభ్యర్థులకు ఇది అవరోధంగా పరిణమించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. 2008లో తగు మార్పులు చేర్పులతో పౌరసత్వ పరీక్ష విధానాన్ని ఖరారు చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తరువాత 2020లో ఈ పరీక్షను మహా కఠినంగా మార్చి విదేశీ అభ్యర్థులను నిరుత్సాహపరిచారు. జో బైడెన్ అధ్యక్షుడైన తరువాత పరీక్షను మళ్లీ 2008 నమూనాకు మార్చారు. అయితే ప్రతి 15 ఏళ్లకు ఒకసారి పౌరసత్వ పరీక్షలో



మార్పులు చేయాలని నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. కొత్త పరీక్షా విధానం వచ్చే ఏడాది నుంచి అమలులోకి వస్తుంది. నాచురలైజేషన్ పరీక్షగా వ్యవహరించే ఈ పరీక్ష అమెరికా పౌరసత్వం పొందడానికి తొలిమెట్టు. నెలరోజులపాటు సాగే ఈ పరీక్షలో నెగ్గినవవారు మాత్రమే పౌరసత్వం కోసం దరఖాస్తుకు అర్హులు. కొత్త విధానంలో అభ్యర్థులు దైనందిన కార్యకలాపాలు, వాతావరణం, ఆహారానికి సంబంధించిన ఫొటోలు చూసి ఆంగ్లంలో వాటిని వివరించాల్సి ఉంటుంది. నైజీరియా వంటి దేశాల నుంచి వచ్చే వారు మౌఖిక ప్రశ్నలకు తడుముకొంటూ ఎలాగోలా సమాధానం చెప్పగలిగినా ఫొటోలు చూస్తూ జవాబులివ్వడానికి చాలా కష్టపడతారు. అధికారులను చూడగానే అభ్యర్థులకు బెరుకు వస్తుంది. దాంతో సరైన సమాధానాలు చెప్పడానికి బాగా ఇబ్బందిపడతారు. అమెరికా చరిత్రపై ప్రశ్నలకు గతంలో మౌఖికంగా చిన్న చిన్న జవాబులిస్తే సరిపోయేది. కొత్త విధానంలో ప్రశ్నలకు ఐచ్ఛిక సమాధానాలుగా ఇచ్చిన వాటిలో ఖచ్చితమైన జవాబును మాత్రమే చెప్పాలి. అమెరికా చరిత్రపై ఎక్కువ పరిజ్ఞానం ఉంటేనే సరైన జవాబులివ్వగలుగుతారు. ఇది వర్ధమాన దేశాల అభ్యర్థులకు కష్టసాధ్యం కావచ్చు. ముఖ్యంగా యుద్ధ సంక్షుభిత దేశాల నుంచి శరణార్థులుగా వచ్చేవవారు స్వదేశాలలో పాఠశాల విద్యకు నోచుకొని ఉండరు. వారు అమెరికా చరిత్ర గురించి తెలుసుకునే అవకాశం లేదు. అలాంటటి శరణార్థులకు అమెరికాలో ఆశ్రయం దుర్లభమవుతుంది. కొత్త పరీక్షా పత్రంపై అమెరికా ప్రభుత్వం ప్రజలు, నిపుణుల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించ దలచింది. వాటిలో ఉత్తమమైన వాటటిని స్వీకరించి వచ్చే ఏడాది పరీక్షా పత్రంలో పొందుపరుస్తారు. 2022లో 10 లక్షల మందికి పైగా అమెరికా పౌరసత్వం పొందారు.



# మెక్సికోలో ఘోర ప్రమాదం 27 మంది మృతి

**మెక్సికో, జులై 6:** మెక్సికోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికుల బస్సు ఒకటి అదుపు తప్పి లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులలో 27 మంది అక్కడికక్కడే చనిపోగా, తీవ్ర గాయాలతో మరో 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మెక్సికో సిటీ నుంచి ఓ బస్సు శాంటియాగో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కొండ ప్రాంతంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయిందని చెప్పారు. సుమారు 25 మీటర్ల ఎత్తునుంచి కిందపడడంతో బస్సు నుజ్జునుజ్జు అయిందని అధికారులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు బస్సులో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించాయన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డవారిలో ఆరుగురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువు నష్టం దావా

**న్యూఢిల్లీ,జులై 6:** కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్ దాఖలుచేసిన పరువునష్టం దావాకు సంబంధించి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై విచారణజరిపిన ఢిల్లీకోర్టు ఆగస్టు



7వ తేదీ గహ్లోత్ న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రాజస్థాన్‌లో నాలుగేళ్ల కిందట భారీ కుంభకోణం వెలుగుచూసింది. సంజీవని క్రెడిట్ కోఆపరేటివ్‌సొసైటీ, ఫోర్జరీచేసిన అకౌంట్‌షీట్లు, పేమెంట్‌రికార్డులు, వార్షిక లావాదేవీలనుచూపించి దాదాపు లక్షన్న మంది ఇన్వెస్టర్లను మోసగించింది. 900 కోట్లమేర కుంభకోణానికి పాల్పడింది. దీనిపై రాజస్థాన్ పోలీసులు 2019లో కేసునమోదుచేసి ఆ సొసైటీ వ్యవస్థాపకుడు విక్రమ్‌సింగ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటన అప్పట్లో రాజకీయ దుమారం రేపింది. అయితే ఈఏడాది ఫిబ్రవరిలో సంజీవని కుంభకోణం బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్‌పై తీవ్ర ఆరోఫణలుచేసారు. ఈ కుంభకోణంలో షెకావత్ ఆయన కుటుంబసభ్యుల పాత్ర ఉందని ఆరోపించారు. ప్రజల సొమ్మును వారుదోచుకున్నారని దుయ్య బట్టారు. దీనితో ఈ ఏడాదిమార్చిలో కేంద్ర మంత్రి షెకావత్ ఢిల్లీకోర్టులో పరువునష్టం దావావేసారు.

రాజకీయంగా తన పరువుప్రతిష్టలకు భంగం కలిగించేందుకే గెహ్లోత్‌ఇలాంటి నిరాధార ఆరోపణలుచేసారని మండిపడ్డారు. ఈ పిటిషన్‌పై కోర్టునేడు విచారణజరిపి గహ్లోత్‌కు సమన్లుజారీచేసింది.

# షిండే రాజీనామా యోచన లేనేలేదు

## శివసేన నేత ఉదయ్‌సావంత్

**ముంబయి, జులై6:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనమా చేసే ఆలోచన చేయడం లేదని, తమ కూటమిలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపి చేరడంతో తమ పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని శివసేన తెలిపింది. షిండే రాజీనామా చేస్తారంటూ వస్తున్న వార్తలను శివసేన నేత ఉదయ్ సావంత్ కొట్టిపారేశారు. తాము రాజీనామా లేఖలు వచ్చేవాళ్లం కాదని, తీసుకునేవాళ్లమన్నారు. ముంబైలో ఆయన మీడియాతో మాట్లాడుతూ షిండే ప్రతి ఒక్కర్ని కలుపుకుని వెళతారని చివరి వరకు ఓపిక పట్టడమే ఆయన నాయకత్వ లక్షణమన్నారు. ముఖ్యమంత్రి షిండే తన అధికారిక కార్యక్ర



మాలు అన్నింటినీ రద్దు చేసుకుని ఎమ్మెల్యేలు, ఎంపిలతో తన నివాసంలో భేటీ అయ్యారు. అజిత్ పవార్ వర్గం ఎన్సీపి అధికార కూటమిలో చేరడంశివసేనకు నచ్చలేదని, అందుకే సిఎం పదవికి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రచారం సాగింది. దీనిపై చర్చించేందుకే నిన్న సమావేశమైనట్లుగా వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఉదయ్ సావంత్ అలాంటిదేమీ లేదన్నారు. నిన్న ఎమ్మెల్యేలు అందరూ ఏక్‌నాథ్ షిండేకు మద్దతు పలికారని, రాజీనామా అనే ప్రచారం షిండే ప్రతిష్టకు మసకబార్చేందుకు అన్నారు. ఎన్సీపీతో వెళ్లకూడదని ఓ ఎమ్మెల్యే చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయని, అలాంటిదేమీ లేదన్నారు. ప్రస్తుతానికి తమ ప్రభుత్వానికి 200 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణ మెజార్టి ఉందన్నారు. ఇప్పుడు అజిత్ పవార్ తమతో కలవడం అంటే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి కూటమి సరిగ్గా లేదనే అర్థం చేసుకోవచ్చని చెప్పారు.



# ప్రిగోజిన్ స్థావరాల నుంచి బంగారం స్వాధీనం!

**మాస్కో, జులై6:** కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ కార్యాలయం, ఇంటిపై రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో దాడులు జరిగాయి. దాడులు నిర్వహించిన వివిధ ప్రాంగణాల నుంచి భారీగా బంగారం, నగదు, విగ్గులు, ఆయుధాలు, పాస్‌పోర్టులు, ఓ స్లెడ్జి హ్యామర్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు క్రెమ్లిన్ అనుకూల మీడియా సంస్థ ఇజ్వెస్టియా పేర్కొంది. ఈ మేరకు ఓ భవనంలోని ఫొటోలు, వీడియోలను పబ్లిష్ చేసింది. ఈ నెల 5వ తేదీన ఈ దాడులు జరిగినట్లు వెల్లడించింది. ప్రిగోజిన్ బెలారస్‌లో లేడని వెల్లడించిన సమయంలో ఈ కథనాలు వెలువడటం గమనార్హం. అతడు సెయింట్ పీటర్స్‌బర్గ్ లేదా మాస్కోలో ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అత్యంత విలాసవంతమైన ఇంట్లో ప్రిగోజిన్ ఉంటున్నట్లు ఫొటోలను చూస్తే తెలుస్తుంది. మార్బుల్‌తో నిర్మించిన ఇంటిలో అత్యంత ఖరీదైన పియానో, స్పా, ప్రైవేట్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్, కీలకమైన చర్చల్లో వాడటానికి అని రాసి ఉన్న భారీ సుత్తి బిలియర్డ్స్ రూమ్, ప్రైవేట్ ప్రార్థనామందిరం వంటివి ఉన్నాయి. దీంతోపాటు భారీగా పతకాలతో అలంకరించచిన సైనిక యూనిఫామ్, పెద్ద మొత్తంలో నగదు కూడా ఉన్నట్లు ఎఫ్‌ఎస్‌బి పేర్కొంది. మరోవైపు వాగ్నర్ దళాలు ఇప్పటికీ ఉక్రెయిన్ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్నాయి. వీటిల్లో చాలా భాగం రష్యా దళాల్లో విలీనం చేశారు. వాగ్నర్ తిరుగుబాటు విరమణ సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సేనలు రష్యా సైన్యంతో ఒప్పందంపై సంతకాలు చేశాయి.

# హిందూ దేశం కోసమే ఉమ్మడి పౌరస్మృతి

## మూర్ఖపు ఆలోచనగా అభివర్ణించిన అమర్త్యసేన్

**న్యూఢిల్లీ, జులై 6:** దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం జరుగుతున్న ప్రయత్నాలపై నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ గురువారం మండిపడ్డారు. కోల్‌కతాలోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో అమర్త్యసేన్ కామన్ సివిల్ కోడ్ అమలు కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్ని తీవ్రంగా తప్పుబట్టారు. హిందూ దేశం ఆలోచనలో భాగంగానే కేంద్రం సివిల్ కోడ్ తేవాలనుకుంటోందని, ఇదో తెలివి తక్కువ ఆలోచన అని సేన్ విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్‌ని అమలు చేసే ప్రయత్నాలను నోబెల్‌గ్రహీత అమర్త్యసేన్ తప్పుబట్టారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల ఎవరికి లాభం అని ప్రశ్నించారు. ఈ కసరత్తు కచ్చితంగా హిందూ రాష్ట్ర ఆలోచనతో ముడిపడి ఉందని, తెలివి తక్కువ ఆలోచన కూడా అని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలులో ఇక జాప్యం జరగకూడదని కేంద్రం చెబుతున్నట్లుగా గురువారం పేపర్లలో చూశానన్నారు. ఇంత తెలివితక్కువ ఆలోచన ఎక్కడి నుంచి వచ్చిందని సేన్ ప్రశ్నించారు. తాము వేలాది సంవత్సరాలుగా సివిల్ కోడ్ లేకుండానే ఉన్నామని, భవిష్యత్తులో కూడా అది లేకుండా బతకగలమని అమర్త్యసేన్ తెలిపారు. దేశం పురోగమించే ఏకైక మార్గం హిందూ రాష్ట్రం' కాదని, ఈ ప్రశ్నలను విశాల దృక్పథంతో చూడాలని ప్రొఫెసర్ సేన్ అన్నారు. కచ్చితంగా హిందూమతాన్ని దుర్వినియగం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసే ప్రయత్నాలు ప్రజల మధ్య చాలా వ్యత్యాసాలతో ఉన్న సంక్లిష్టమైన సమస్యను బహిరంగంగా సరళీకృతం చేయదమేనని ఆయన అన్నారు.



మైనారిటీ హక్కులపై భారతదేశాన్ని విడదీయవచ్చంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యల్ని గుర్తుచేస్తూ, దేశంలో కుల, మత, లింగ బేధాలు ఉన్నాయని, అవి అన్నింటికీ దారితీయగలవని అమర్త్యసేన్ తెలిపారు. ఒబామా వ్యాఖ్యలు తనకు సంతోషం కలిగించాయన్నారు. కానీ మనలో చాలా మంది వాటిని తప్పుబట్టారని సేన్ గుర్తుచేశారు. మరోవైపు విశ్వభారతి యూనివర్సిటీ విద్యార్థుల బృందాన్ని తన ఇల్లు 'ప్రతిచి'లో కలుసుకున్న సేన్, తన పూర్వీకుల ఆస్తి నుంచి తనను గెంటేయడానికి ప్రయత్నిస్తున్న విశ్వభారతి యూనివర్శిటీ యాజమాన్యం తీరును ప్రశ్నించారు. ఇంత మంది తమ వైఖరిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో యూనివర్సిటీ అధికారులు తమను తాము ప్రశ్నించుకోవాలన్నారు.

# దక్షిణాది ప్రపంచ శాంతి సుస్థిరతకు కట్టుబడి ఉన్న భారత్

## ఐఎన్ఎస్ త్రిసూల్ డెక్‌రిసిప్షన్ వేడుకలో విదేశాంగమంత్రి జైశంకర్

**జాంజిబార్‌సిటీ,జూన్ 6:** టాంజానియాలో పర్యటిస్తున్న యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్ రాకసందర్భంగా నిర్వహించిన డెక్‌రిసిప్షన్‌లో భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌పాల్గొన్నారు. ఐఎన్ఎస్ త్రిశూల్ ఈ ప్రాంతంలో మొహరించడం ఎంతో



అవసరమని, ఈ ప్రాంతంలోని వ్యవస్థలకు పూర్తిభద్రత కల్పించేందుకు భారత్ ఉన్న చిత్తశుద్ధి అంకితభావాలకు నిదర్శనమే ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్‌లో మొహరింపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంజిబార్ అధ్యక్షుడు హుస్సేన్ ఆలీ ఎంవిన్యీకూడా పాల్గొన్నారు. భారత్ యుద్ధవాహిక నౌక ఇక్కడ మొహరించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సాగర్‌ప్రణాళిక కింద గ్లోబల్‌సౌత్ కార్యాచరణలోభాగంగానే ఐఎన్ఎస్ త్రిశూల్ టాంజానియా, జాంజిబార్ ప్రాంతాల్లో పర్యటిస్తోందనిఅన్నారు. అదేవిధంగా జాంజిబార్‌లో ఐఐటి మద్రాస్ క్యాంపస్ ఏర్పాటుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలుచేసాయి. భారత్‌కు పశ్చిమతీరప్రాంతం, ఆఫ్రికా తూర్పు తీరంతో ఉన్న సంబంధాలకు గొప్పవారధిగా నిలుస్తుందన్నారు. జైశంకర్ మాట్లాడుతూ జి20 భారత్‌ప్రాధాన్యతలను కూడా ఏకరువుపెట్టారు. అభివృద్ధిచెందుతున్న దేశాల అవసరాలు ప్రత్యేకించి ఆఫ్రికా ప్రాంత దేశాల అభివృద్ధి కీలక అజెండాగా ఉంచినట్లు తెలిపారు. టాంజానియా రాజధాని దారేసలామ్‌ను కూడా సందర్శించారు.

టాం జానియా విదేశాంగ మంత్రితో సమావేశం అయి ఉన్నతస్థాయి చర్చలు నిర్వహించనున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. టాంజానియాతో పదవ జాయింట్‌కమిషన్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి.


# ఐస్లాండ్‌రాజధానిలో 1600 భూప్రకంపనలు!

**రేక్‌జావిక్(ఐస్‌ల్యాండ్), జులై 6:** ఐస్లాండ్ రాజధాని రేక్జావిక్‌నగరంలో 1600 సార్లు భూమి కంపించిందని, ఈప్రకంపనలు సత్వరమే అగ్నిపర్వతం బద్దలయి లావా వెలువడుతుందన్న సంకేతాలిస్తున్నట్లు ఆదేశ వాతావరణశాఖ ప్రకటించింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఫగ్రదాల్స్‌జాల్ పర్వత శ్రేణుల్లో ముందు భూమి కంపించిందని తెలిపారు. ఈ పర్వతశ్రేణుల్లో అత్యున్నత శిఖరం వద్ద అగ్నిపర్వ లావా వ్యవస్థలున్నాయని మరో రెండుసార్లు ప్రకంపనలు సంభవించినట్లు వాతావరణశాఖ ప్రకించింది. గడచిన



ఏడాదిలోనే రెండుసార్లు భూమి కంపించిందని, దీన్నిబట్టిచూస్తే రానున్న కాలంలో రేక్‌జాన్ ప్రాదేశిక ప్రాంతంలో ఐస్‌ల్యాండ్ దక్షిణ ప్రాంతంలో ఈ ప్రకంపనలుమరింతగా ఉంటాయని హెచ్చరించింది. రాజధాని ప్రాంతంలోనే సుమారు 1600 భూకంపాలు సంభవించే ఆస్కారం ఉందని ఈప్రాంతంలోనే అతిపెద్ద భూప్రకంపనల ప్రమాదం కూడా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. రిక్టర్‌స్కేలుపై నాలుగు డిగ్రీల అయస్కాంత ప్రభావంతో ఉన్నందున తేలికపాటి భూకంపాలుగానే ధృవీకరించారు. అయితే ముందస్తు హెచ్చరికల నిమిత్తం ప్రస్తుతం ఉన్న ఆకుపచ్చ సంకేతాలను ఆరెంజ్ రంగు హెచ్చరికలకు మార్చింది. ఐస్‌ల్యాండ్‌ప్రాంతం యూరోప్ ఖండంలోనే అతిపెద్ద అగ్నిపర్వతశ్రేణులున్న ప్రాంతం. ఉత్తర అట్లాంటిక్ ఐస్లాండ్ సరిహద్దులు, ఆర్కిటిక్ వలయం, అట్లాంటిక్ మధ్య ప్రాంతాల్లో యూరేసియన్; ఉత్తర అమెరికా టెక్టానిక్‌ప్లేట్లను వేరుచేస్తూ బీటలు వెలువడినట్లు వాతావరణశాఖ, భూకంపాల సర్వే విభాగంప్రకటించింది. గతంలో 2021, 2022 సంవత్సరాల్లో అగ్నిపర్వతం బ్రద్దలయి 40 కిలోమీటర్లమేర లావాప్రవహించిందని, రాజధాని రేక్‌జావిక్‌ప్రాంతంనుంచి సుదూర ప్రాంతం వరకూ ఈ లావా ఎగజిమ్మిందని సీస్మాలజీ విభాగం హెచ్చరించింది.

# అసెంబ్లీ ఎన్నికల కోసం రాజస్థాన్‌నేతలతో ఖర్గేభేటీ



**న్యూఢిల్లీ,జులై 6:** రాజస్థాన్‌శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. మరోసారి విజయం సాధించడంకోసం వ్యూహరచనకోసం రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో ఆ పార్టీ అగ్రనేతలు గురువారం సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్, యువనేత సచిన్ పైలట్‌ల మధ్య సయోధ్యకుదిర్చేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సుఖ్‌జిందర్ సింగ్ రణధవా, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గోవింద్‌సింగ్ దోత్సారా, సచిన్‌పైలట్ మరికొందరు సీనియర్‌నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శాసనసభ ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాల కాంగ్రెస్ నేతలతో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వరుసగా సమావేశం అవుతున్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం వ్యూహరచనపై చర్చిస్తున్నారు. సచిన్‌పైలట్ చాలాకాలంనుంచి అశోక్‌గెహ్లోత్‌ప్రభుత్వంపై విమర్శలుచేస్తున్న సంగతి తెలిసిందే.

# విషవాయువు లీక్: 16మంది మృతి మరో పది మంది పరిస్థితి విషమం

**జోహాన్స్‌బర్గ్,జులై 6:** దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్‌బర్గ్ మురికివాడల్లో ప్రమాదకర విషవాయువు వెలువడటంతో 16 మంది చనిపోయారు. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ముందురోజు రాత్రి ఈ ప్రమాదం సంభవించిందని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలవల్లనే ఈ ప్రమాదంజరిగిందని స్థానికులు చెపుతున్నారు. ఏంజెల్లో ఇన్‌ఫార్మల్ సెటిల్‌మెంట్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. జోహాన్స్‌బర్గ్‌కు తూర్పు వైపున ఉన్న బోక్స్‌బర్గ్ జిల్లాలో ఈగనులున్నాయి. ఇప్పటివరకూ 16 మంది అక్కడికక్కడే చనిపోయినట్లు తేలిందని, మరికొందరిని ఆసుపత్రికి తరలించామని, వారిపరిస్థితి విషమంగా ఉన్నట్లు మెడికల్ సేవల ప్రతినిధి విలియమ్ ఎంట్లాడి ప్రమాద ప్రాంతంలో తెలిపారు. ఆసుపత్రిలో నలుగురి పరిస్థితి విషమిస్తే మరో 11 మందికి ఇప్పటికీ సీరియస్‌గానే ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారిలో ఐదుగురు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు.



అత్యవసర సర్వీసులకు రాత్రి ఎనిమిది గంటలప్రాంతంలో గ్యాస్‌పేలుడు జరిగిందని సమాచారం వచ్చిం దని, వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని అధి కారులు తెలిపారు. ఒక సిలిండర్‌నుంచి గ్యాస్ లీక్ అవుతున్నదని, ఈ గ్యాస్ విషపూరితమైనదని ఎంట్లాడి వెల్లడించారు. ఈగ్యాస్‌ను అక్రమ మైనింగ్‌కోసం వినియోగిస్తారని ఆయన తెలిపారు. దక్షిణాఫ్రికాలో నిరుద్యోగిత 32శాతం కాగా వేలాది అక్రమ మైనర్లు వీరికి ఉపాధినిస్తారు. వీరిని జమజమాస్‌గా పిలుస్తుంటారు. రిజిస్టరు కాని వేలాదిమంది అక్రమ గనుల యజమానులు కూడా బంగారం కోసం కష్టమైన వాతావరణంలో కూడా తవ్వకాలు జరుపు తుంటారు. 1880నుంచి కూడా జోహాన్స్‌బర్గ్‌పరిసర ప్రాంతాల్లో గనులనుంచి తవ్వితీసిన మట్టిగుట్టలు పర్వతాల్లా కనిపిస్తుంటాయి.

బోక్స్‌బర్గ్ జిల్లా ఒక మధ్యతరగతి సబర్బన్‌గా ఉంటుంది. గత ఏడాది క్రిస్మస్ సందర్భంగా జరిగిన తవ్వకాల్లోనే 41 మంది చనిపోయారు. ఎల్పీజీని తీసుకు వెళుతున్న ట్రక్ ఒక వంతెన కింద చిక్కుకుని పోయి లీక్ అయి పేలి పోవడంతో అతిపెద్ద ప్రమాదం సంభవించింది.

# ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే



గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర చీఫ్ రేవంత్‌రెడ్డి

### బూత్‌ల వారీగా లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించాలి
### బిజెపి, బిఆర్ఎస్‌ను వేర్వేరుగా చూడొద్దు: రేవంత్‌రెడ్డి
### ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం
### బూత్‌లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఎన్నికల చట్టాల్లో మార్పులను ఉపయోగించుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని, దీన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బూత్‌లెవల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జాతీయ నాయకులు కొప్పుల రాజు, ఏఐసిసి కార్యదర్శి విష్ణునాథ్, సంపత్‌కుమార్, జాతీయ నాయకులు శశికాంత్ సింథిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, హార్కర వేణుగోపాల్, డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ నాయకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీలను ఎన్నికల్లో ధీటుగా ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా ఉండాలన్నారు. గాంధీభవన్ నుంచి, గ్రామ స్థాయి వరకు అందరూ అప్రమత్తంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను ఎదుర్కొనేందుకు మన శ్రేణులను ఎన్నికలకు సంసిద్ధులను చేసుకోవాలన్నారు. మండల, డివిజన్, జిల్లా, పట్టణ అధ్యక్షులకు బోయిన్‌పల్లిలోని రాజీవ్ నాలెడ్జ్ సెంటర్‌లో జులై 18న ట్రైనింగ్ ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదీలోగా మండలాలు, డివిజన్ అధ్యక్షుల నియామకాలు పూర్తిచేస్తామన్నారు. పదిహేను ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో 34,654 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. గతంలో పార్టీ బూత్ ఏజెంట్లను బిఎల్ఏలుగా ఉన్నారు. యాక్టివ్‌గా ఉన్న బూత్ ఏజెంట్లను బిఎల్ఏలుగా నియమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఓటరు జాబితాలో అవకతవకలను జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు వచ్చే 12వేల ఓట్లను తొలగించారన్నారు. కుటుంబానికి ఐదు ఓట్లు ఉంటే రెండు ఓట్లను తొలగించారన్నారు. బూత్‌లు మార్పు ఓటరును గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీటన్నింటిని ఎదుర్కోవడంలో బూత్ లెవల్ ఏజెంట్‌లే కీలకం అన్నారు. బూత్ వారీగా ఓటరు లిస్టును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను విడిగా చూడవద్దన్నారు. ప్రతిపక్షం అప్రమత్తంగా ఉండాలన్నారు. 120 రోజులు ఇంటికి సెలవు పెట్టి కష్టపడి పనిచేయాలని,రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలన్నారు. జాతీయ నాయకులు కొప్పు రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బిఎల్ఏలు కీలకం అన్నారు. బిఎల్ఏలు వీలైనంత త్వరగా బిఎల్ఏలను నియమించుకోవాలన్నారు. నిర్దేశ గడువులోగా అందరికి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఆగస్టు 2లోగా ప్రతి బిఎల్ఏ చేతికి డ్రాఫ్ట్ ఓటరు జాబితా ఉండాలన్నారు. అక్టోబరులోగా జాబితాలో అవకతవకలను గుర్తించి సరిచేయాలన్నారు. అప్రమత్తంగా పనిచేసి బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను ఎదుర్కోవాలన్నారు.

## 38 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడేషన్

### ప్రభుత్వంపై యేటా రూ. 7.60 కోట్ల భారం
### విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 38 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఈటిలో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, 2024-25లో ద్వితీయ సంవత్సరంలో తరగతులు ప్రారంభం అవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసకున్న ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ. 7.60 కోట్ల భారం పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 475 కేజీబీవీలు ఉండగా ఇప్పటి వరకు 245 కేజీబీవీలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసినట్టు మంత్రి తెలిపారు. వీటిలో ప్రస్తుతం 26,027 మంది బాలికలు ఇంటర్ విద్యను చదువుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 38 కేజీబీవీలను అప్‌గ్రేడ్ చేయడం వలన ఈ ఏడాది అదనంగా 3040 మంది బాలికలకు ప్రయోగజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు ఇప్పటి వరకు 475 కేజీబీవీల్లో మొత్తం 1,33,879 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీల్లో రెండు గ్రూపులను ఏర్పాటు చేస్తున్నట్టు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

## అచ్ఛేదిన్‌లో 25శాతం ఖాళీలు

### మంత్రి కెటిఆర్ ఎద్దేవా

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు కొత్తశిఖరాన్ని చేరుకున్నాయని ఐటి,పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఎద్దేశా చేశారు. ఈ మేరకు గురువారం ట్వీట్ చేశారు. 2004 నాటికి కేంద్రంలో ఖాళీలు 12.1శాతం ఉండగా, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ముగిసే సమయానికి దాదాపు 11శాతానికి చేరుకుందన్నారు. తిరిగి మోడి హయాంలో ఆ సంఖ్య 25శాతం చేరుకుని కొత్త శిఖరాన్ని చేరుకుందని ఎద్దేవా చేశారు. భారత వెలిగిపోతున్న సమయంలో సెంట్రల్ గవర్నంట్‌లో ఖాళీలు 12.1శాతానికి చేరాయంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. హోంమంత్రిత్వశాఖలో 11.1శాతం, రైల్వేలో 20.5శాతం, డిఫెన్స్ 40.2శాతం, రెవెన్యూలో 41.6 శాతంతోపాటు తదితర విభాగాల్లో ఖాళీలున్నాయని పేర్కొన్నాయన్నారు.

## పోస్టులను భర్తీ చేసేలా చొరవ తీసుకోండి

### రేవంత్‌రెడ్డిని కలిసిన 2017 గురుకుల పిఇటి అభ్యర్థులు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** పరీక్షలు రాసి ఐదేళ్ల గడిచిన ప్రభుత్వం పోస్టులను భర్తీ చేయడం లేదని 2017 గురుకుల పిఈటి అభ్యర్థులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముందు వాపోయారు.. గురువారం గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. 2017లో గురుకుల పిఈటి పరీక్షలు రాసామని పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోస్టులను భర్తీచేసేలా చూడాలని కోరగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రేవంత్‌రెడ్డి హామి ఇచ్చారు.

## టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం దగ్గర తీవ్రఉద్రికత్త చోటుచేసుకుంది. పిఇటి ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు కార్యాలయాన్ని ముట్టడించారుతమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు.దీంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జాం కలిగింది.దీంతో రంగంలోకి దిగిన బేగంబజార్ పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పిఈటి అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతుంది. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు.పూల రమేష్‌కు హైటెక్ మాస్ కాపీయింగ్‌లో సహకరించేలా ఒప్పందం కుదుర్చుకున్న ఇద్దరిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రశ్నపత్రాలు లీకేజీ, హైటెక్ మాస్‌కాపీయింగ్ నిందితులు ఉన్నట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

## బాలానగర్ ఫ్లైఓవర్‌కు బాబూజగ్జీవన్‌రాం పేరు

### పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:**స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబూజగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని ఆయన గౌరవర్థాం బాలనగర్‌లో నిర్మించిన ప్రభుత్వం నిర్మించిన బాలానగర్ ఫ్లైఓవర్‌కు డా.బాబు జగ్జీవన్‌రాం ఫ్లైఓవర్‌గా నామకరణం చేసింది. ఈమేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దేశంలో సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు, అద్భుతమైన పార్లమెంటేరియన్‌గా దేశానికి ఆయన అందించిన సేవలు చిరకాలం గుర్తుండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## కోఠి మహిళా వర్సిటీ విసిని దుర్భాషలాడిన బిఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (గోషామహల్), జులై 6, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ పై సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.కోఠి మహిళా విశ్వ విద్యాలయం వీసి విజ్జులత ఫిర్యాదు చేయడంతో గడ్డం శ్రీనివాస్ యాదవ్‌పై పోలీసులు చేశారు. సుల్తాన్‌బజార్ ఎస్.ఐ మధు సూధన్ కథనం ప్రకారం...జూలై 1వ తేదిన తనకు తాను సోషల్ వర్కర్ నంటూ బాలికలకు ఉచిత విద్య,స్కాలర్ షీప్‌లను అందిస్తున్నట్లు వీసి విజ్జులతకు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు.మహిళా విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఆర్థికంగా సహకారం అందించాలని వీసి విజ్జులత కోరారు.దీంతో తాను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో ఉన్నానని వీసిపై అ గ్రహం వ్యక్తం చేసినట్లు తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.నువ్వు ఏమైనా ఐఎఎస్,ఐపిఎస్ అధికారిణి అనుకుంటున్నావా వీసి అయ్యాక నీ కళ్ల నెత్తికెక్కాయి అంటూ మరింత గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ ఎస్ఐ మధుసూదన్ దర్యాప్తు చేస్తున్నారు.

## సోషల్ మీడియాలో పార్టీ వ్యతిరేక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి

### మోడీ బహిరంగసభకు భారీఎత్తున తరలిరావాలంటూ కార్యకర్తలకు పిలుపు
### శంషాబాద్ నుంచి నేరుగా బర్కత్‌పుర సెంట్రల్ కార్యాలయానికి బండి సంజయ్



గురువారం బర్కత్‌పురలోని బిజెపి సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న రాష్ట్ర మాజీ చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న తరువాత తొలిసారిగా నగరానికి వచ్చిన బండి సంజయ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. భారీ ఎత్తున కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి బర్కత్‌పుర పార్టీ సెంట్రల్ జిల్లా కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వద్దకు వెళ్లి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో కష్టపడి పనిచేసిన నాయకుడు కిషన్‌రెడ్డి అన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అనేక బాధ్యతలు నిర్వహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడిన కూడా పార్టీని శక్తివంతంగా తయారు చేశారు. పోరు యాత్రతో అనేక ఉద్యమాలు నిర్వహించారు.

పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు బిజెపికి మద్దతు తెలపడంతో క్రియాశీల పాత్ర పోషించిన నేత కిషన్‌రెడ్డి అన్నారు. మా ఇద్దరి మధ్య సాన్నిహిత్య ఉందన్నారు. వారి నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, అమిత్ షా, జెపి నడ్డా స్ఫూర్తితో కుటుంబ, అవినీతి పాలనకు చరమగీతం పాడి, బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా హన్మకొండలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. దీంతో పాటు నాకు వ్యతిరేకంగా, కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా, పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనికి అడ్డుకట్టవేయాలన్నారు. నా మీద అభిమానంతో, కోపంతోనే పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం ముమ్మాటికి ద్రోహం అవుతుందని, అలాంటి వాటిక అడ్డుకట్ట వేయాలన్నారు.

## పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు 11 వరకు అవకాశం

### 14న సీట్ల కేటాయింపు.. 17లోపు కాలేజీల్లో చేరాలి
### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు నేడు వెలువడనున్న నేపథ్యంలో పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం జారీ చేశారు. 8, 9 తేదిల్లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 10వ తేదిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నారు. 8 నుంచి 11 వరు వెబ్ ఆప్షన్లు ఇవ్వడాకికి అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14 నుంచి 16 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు వాకాటి కరుణ ప్రకటనలో పేర్కొన్నారు.

## 152 మందిపై పెట్టిన 'ఉపా' కేసులను ఎత్తివేయాలి

- జర్నలిస్టులు, మేధావులపై మతోన్మాదులు, ప్రభుత్వాల దాడులు: ప్రొ. హరగోపాల్




**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** పాత్రికేయులపై మతోన్మాదుల దాడి, మానసిక హింస, యూపీలో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు, రాష్ట్రంలో ప్రజాసంఘాల నాయకులు, మేధావులపై అక్రమంగా పెట్టిన 'ఉపా' కేసులను రద్దు చేయాలని గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేశ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ గత రెండు వారాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక అంశాలపై చాలా మార్పు వచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మతోన్మాదులు చేస్తున్న హింసపై విశాలంగా ఐక్యమై పోరాడాలన్నారు. నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్న నిర్బంధాన్నీ ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలని అన్నారు. నేడు రాష్ట్రంలో ఉద్యమకరులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులపై ఉపా కేసులు పెటన్టడం నియంతృత్వ చర్యలకు పరాకాష్ట అన్నారు. జర్నలిస్ట్ తులసీచంద్, పివోడబ్ల్యు సంధ్య ఇంకా అనేక మంది మహిళలపై మానసిక వేదింపులు, దాడి, ప్రభుత్వ నిర్బంధంకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 152 మంది పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని, ఉపా చటాన్టన్ని రద్దు చేయాలని, ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పివోడబ్ల్యు నాయకురాలు సంధ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్‌బాబు, బిఎస్‌పి రాష్ట్ర అధికారప్రతినిధి సాంబశివగౌడ్, పివోడబ్ల్యు కావేరి, అరుణ, పీడీఎస్‌యు మహేష్, శ్రీకాంత్, ప్రదీప్, సాగర బేగం తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, బిజెపి ఒక్కటికాదని చిన్న పిల్లవాడు కూడా నమ్మడం లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** కెసిఆర్, బిజెపి ఒక్కటికాదని చిన్నదొర నొక్కినొక్కి చెబుతుంటే చిన్నపిల్లవాడు కూడా నమ్మడం లేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణలో లేని బిజెపిని పైకిలేపి, ఇన్నాళ్ల విమర్శలు గుప్పించిన కెసిఆర్, కొడుకు, కూతురు కేసులతో కథం అడ్డం తిరిగేసరికి బిజెపితో జతకట్టారన్నారు. కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం వద్ద మోకరిల్లారు. ఒక్కసారిగా కెసిఆర్ నాలుక బిజెపి నుంచి ఇంకో పార్టీకి మళ్లిందన్నారు. బిజెపికి బీ-టీం కాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి వచ్చే నిధుల వాటా గురించి మాట్లాడలేని కెసిఆర్, మోడీ తొత్తు కాదా అన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్ రూ.వేల కోట్లు తినేసినా కనీసం విచారణ చేయించని బిజెపి ఏమనాలని అన్నారు. బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపినట్లు కాదా? లిక్కర్ స్కాంలో కెసిఆర్ కూతురు అడ్డంగా దొరికినా బేడీలు వేయని బిజెపి అన్నారు. బిఆర్ఎస్‌ను కాపాడుతున్నట్లు కాదా? బిఆర్ఎస్ అంటే బిజెపి రహస్య సమితి అన్నారు. బిఆర్ఎస్ అంటే బరాబర్ బిజెపి టీం అన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు..

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జులై 6, ప్రభాతవార్త:** వేరు వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. యాదాద్రి జిల్లా జమ్మాపురం గ్రామానికి చెందిన గువ్వల తంబితేజా(19)సుచిత్రాలోని లయోలా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకుంటూ ప్రైవేటు వసతి గృహంలో ఉంటున్నాడు. ఈ క్రమంలోగురువారం తెల్లవారుజామున తన స్నేహితుడు కొప్పుల వంశీతో కలిసి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళ్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తంబితేజా అక్కడికక్కడే మృతి చెందగా స్నేహితుడైన వంశీకి తీవ్ర గాయాలు కాగా స్థానికులు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తంబితేజా కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**గుంతలోపడి మరొకరు మృతి..**

విజయవాడకు చెందిన సీలం చంద్రశేఖర్(33) కొంపల్లిలోని జయభేరి సమీపంలో నివాసం ఉంటూ ప్లాట్‌ఫాం65 ట్రేన్స్ టెక్నిషియన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే బుధవారం చంద్రశేఖర్ పనులు ముగించుకొని రాత్రి ద్విచక్ర వాహన ంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని దూలపల్లి టీ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా వాహనం అదుపుతప్పి గుంతలోపడింది. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.గురువారం మృతుడి కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## సిపిఎస్ సంకల్పయాత్రకు టిజిఒ సంపూర్ణ మద్దతు

### సిపిఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:**రాష్ట్రంలో పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలనే డిమాండ్‌తో కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) యూనియన్ ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్న సంకల్ప యాత్రకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవో) సంపూర్ణ మద్దతు ప్రకటించిందని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. తమ యూనియన్ చేస్తున్న సంకల్ప యాత్రకు రాష్ట్రంలోని చాలా సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. తమ సంకల్ప యాత్రకు టీజీవో సెంట్రల్ యూనియర్ అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సంపూర్ణ మద్దతు తెలిపారని చెప్పారు. వారితోపాటు పలు సంఘాల నేతలు తమ యాత్రకు మద్దతు తెలిపినట్టు చెప్పారు. తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, అగ్రికల్చర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మద్దతు తెలిపినట్టు వారు చెప్పారు. సీపీఎస్ ఉద్యోగులకు సామాజిక భద్రత కొరకు చేపట్టే ఈ యాత్ర మరియు ఆగస్టు 12న చేపట్టే ఛలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్దతు తెలపడంతోపాటు.. తమ సంఘాల సభ్యులు పాల్గొంటారని ఆయా సంఘాల నేతలు స్పష్టం చేసినట్టు సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి 31 వరు ఓపీఎస్ సాధన సంకల్పయాత్రను సీపీఎస్ యూనియన్ చేపట్టనున్న విషయం తెలిసిందే. జులై 16 నుంచి 31 వరు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అభీ నహీతో.. కభీనహీ అనే నినాదంతో సంకల్పయాత్రను చేపడుతున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను పరిష్కరించనున్న సర్కారు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



గురువారం సచివాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రియల్ ఎస్టేట్ రంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశం గురువారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన జరిగింది. క్రెడాయ్, నారెడ్కో, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్, తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు అయ్యారు. మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్, కమర్షియల్ టాక్స్, కార్మిక శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు సిఎస్‌కు విన్నవించారు. వాటిని త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్‌లోని కొన్ని అంశాలు రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని, కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించే వరకు మున్సిపల్ శాఖలో కమిటీ వేసి ప్రస్తుతం మాస్టర్ ప్లాన్‌లోని ఆ అంశాలను మార్చాలన్నారు. ఇతర పరిశ్రమల మాదిరిగానే నిర్మాణ స్థలంలో తాత్కాలిక వాటర్ కనెక్షన్‌ను కూడా ఇవ్వాలని ప్రతినిదులు సూచించారు. భవన నిర్మాణ అనుమతితో పాటు టిఎస్‌బిపాస్ కింద బోర్‌వెల్‌కు అనుమతి ఇవ్వాలన్నారు. అదేవిధంగా, భవన నిర్మానానికి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కూడా టిఎస్‌బిపాస్ అప్లికేషన్‌లో భాగంగా ఇవ్వాలన్నారు.

దరఖాస్తు దారులు లేవనెత్తిన సందేహాను పరిష్కరించడానికి జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ కార్యాలయాల్లో టెక్నికల్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరారు. సాధారణ సిస్టం వైఫల్యాన్ని నివారించడానికి ప్రస్తుత, భవిష్యత్తు సిస్టంలకు అనుగుణంగా టిఎస్‌బిపాస్‌లో ఇప్పటికే ఉన్న ఐటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. తనఖా నమోదు, నీటి పారుదల శాఖ ద్వారా హెచ్ఎండిఏ పరిధిలోని వివిధ చెరువుల రీసర్వే తదితర అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని సిఎస్ తెలిపారు.

రాష్ట్రంలో మంచి పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి బిల్డర్ల సోదరభావంతో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం తన వ్యాపారాన్ని సజావుగా నిర్వహించేలా చూడడమే ప్రభుత్వ ప్రయత్నమని ఆమె తెలిపారు. పరిశ్రమకు అనుమతులు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం టిఎస్ఐపాస్, టిఎస్‌బిపాస్ వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కారానికి విధానపరమైన సమస్యలన్ని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ తెలిపారు. టిఎస్ రేరా చైర్మన్ డా.సత్యనారాయణ, సిసిఎల్ కమిషనర్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, జలమండలి ఎండి దానకిషోర్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టళ్లను నడపలేం

## స్పష్టం చేసిన 46 గురుకుల హాస్టళ్ల హెచ్ఎంలు, వార్డెన్లు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిల్లులు చెల్లించకపోవడంతో తాము ఇక హాస్టళ్లను నడప లేమని గిరిజన సంక్షేమ గురుకుల హాస్టళ్ల ప్రధానపాధ్యాయులు, వార్డెన్లు స్పష్టం చేశారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీలను విడుదల చేయకుండా పెండింగ్‌లో పెట్టారని, దీంతో హాస్టళ్ల నిర్వహణ తమవల్ల కాదంటూ 46 గిరిజన సంక్షేమ గురుకుల హాస్టళ్లకు చెందిన హెచ్ఎంలు, వార్డెన్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వీరంతా రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వారు కావడం విశేషం. దీనికి సంబంధించి గిరిజన గురుకులాల హెచ్ఎంలు, వార్డెన్లు ఏకగ్రీవ తీర్మానం చేసి జిల్లా కలెక్టరుకు సమర్పించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటి వరకూ కనీసం టెండర్లు ఖరారు చేయకపోవడంతో సరుకులు సరఫరా కావడం లేదన్నారు. అప్పులు చేసి హాస్టళ్లను నడిపిస్తున్నామని, ఇక ఇలా విద్యార్థులకు భోజనాలు పెట్టడం తమ వల్ల కాదని తేల్చిచెప్పారు. గత ఏడాదికి సంబంధించిన 10 నెలల డైట్ బిల్లులు చెల్లించాలని, అలాగే ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన సరుకులు సరఫరా చేయాలని లేకపోతే హాస్టళ్లను బంద్ చేస్తామని తేల్చిచెప్పారు. అంతేకాకుండా హాస్టళ్లకు సంబంధించిన అత్యవసర పనులు, మరమ్మతులను వెంటనే చేపట్టాలని, ఇన్‌చార్జ్ హెచ్ఎంలు ఉన్నచోట్ల సీఆర్‌టీలను నియమించాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



సిఎం జగన్‌తో తెలంగాణ కాంగ్రెస్ నేత పొంగులేటి

# ఏపి సిఎం జగన్‌తో పొంగులేటి భేటీ

## ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ నేత

**విజయవాడ,జులై 6, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో తెలంగాణా కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం భేటీ అయ్యారు.ఇటీవలే ఖమ్మంలో ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు.ఇప్పుడాయన సిఎం జగన్‌తో తాడేపల్లిలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో భేటీ కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు బీఆర్ఎస్,బిజెపిల నుంచి పలువురు నాయకులను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాల్లో ఉన్నారన్నది కీలకాంశంగా తెలంగాణా రాజకీయ కబురుల్లో ధ్వనిస్తోంది.

ఈ క్రమంలో సిఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె ఈ విషయమై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌ను కలిసిన పరిస్థితి. ఆమెకు మద్దతుగా ఉంటారనుకున్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను అనుసరించి షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం విస్తృతమవుతున్న దశలో సిఎం జగన్ స్వయంగా ఆమెను వారించినట్లు చెబుతున్నారు.ఇది వైఎస్సార్ కుటుంబ ప్రతిష్ఠకు సంబంధించిన విషయంగా ఆయన షర్మిలతో వ్యాఖ్యానించారంటున్నారు.

ఈ నేపథ్యంలో ఎపిలో పలు కాంట్రాక్టులు చేసిన పొంగులేటికి వ్యక్తిగతంగా జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి.2014లో వైకాంగ్రెస్ తరుపున ఆయన ఎకైక ఎంపీగా గెలిచారు.తరువాత క్రమంలో కెసిఆర్ పక్షాన చేరారు.అయితే జగన్‌తో ఉన్న సంబంధాల రీత్యా షర్మిల విషయంలో అభ్యంతరం చెప్పవద్దని జగన్ వద్దకు పొంగులేటి వచ్చినట్లు రాజకీయంగా ప్రచారం జరుగుతుంది, అయితే తన నూతన రాజకీయ ప్రయాణం, ఎపి ప్రభుత్వం నుంచి తనకు రావాల్సిన బిల్లుల విషయం మాట్లాడేందుకు వచ్చారనే కథనం కుడా ప్రచారంలోకి వచ్చింది.

సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన

# కాంగ్రెస్ నేత ఏర్పుల నరోత్తం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత ఏర్పుల నరోత్తం బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో గురువారం బిఆర్ఎస్‌లో చేరారు. ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ కండువా కప్పి నరోత్తంను పార్టీలోకి ఆహ్వానించారు. నరోత్తం గతంలో జహీరాబాద్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు తెలుగుదేశం తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి నాయకుడిగా నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పోరాటం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్న ఆయన బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి,జహీరాబాద్ నియోజకవర్గం మేలు కోసం బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వారి మార్గదర్శకత్వంలో పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు సిఎం కెసిఆర్ వెళ్తారా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** ప్రధానమంత్రి నరేంద్రమోడి 8న రాష్ట్రానికి రానున్నారు. వరంగల్‌లో రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు, టెక్స్‌టైల్ పార్కు, జాతీయ రహదారులకు శంకుస్థాపన చేయనున్నారు. దాదాపు 6,500 కోట్ల రూపాయల పనుల కోసం శంకుస్థాపనలు జరిగే వరంగల్ సభకు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరవుతారా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. దాదాపు ఏడాదిన్నరలో ప్రధాన మంత్రి నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చారు. ఏ అధికారిక కార్యక్రమంలోనూ సిఎం కెసిఆర్ పాల్గొనలేదు. కనీసం స్వాగతం కూడా పలుకలేదు.ప్రతిసారీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రోటోకాల్ మంత్రి హోదాలో ప్రధానికి స్వాగతం తెలిపారు.

గత ఏడాది ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చినజీయర్ స్వామి ఆహ్వానం మేరకు హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌కు వచ్చి సమతామూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరుకాలేదు. జ్వరం కారణంగా హాజరు కాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చారు. తర్వాత అనేక కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం ప్రధాని మోడీ హైదరాబాద్‌కు వచ్చారు. సిఎం కెసిఆర్ ఆయన కార్యక్రమాలలో పాల్గొనలేదు. ఏయిర్‌పోర్టులో రిసీవ్ కూడా చేసుకోలేదు. ఇప్పుడు వరంగల్ పర్యటనకు వస్తున్న మోడీని రిసీవ్ చేసుకునేందుకు మంత్రి తలసాని వెళ్తారా? సిఎం కెసిఆర్ కూడా వెళ్తారా? వేచి చూడాల్సి ఉంది.

# బిహెచ్ఇఎల్ డైరెక్టరుగా కృష్ణకుమార్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ ఇఎల్) నూతన డైరక్టర్‌గా కృష్ణకుమార్ ఠాకూర్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు ఆయన సెంట్రల్ రైల్వేలో మానవ వనరులు మరియు అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఈ మేరకు బిహెచ్ఇఎల్ ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించింది. హెచ్ఆర్ వ్యవహారాలు, పరిపాలనలో ఆయనకు 25 సంవత్సరాల అనుభవం ఉంది. కృష్ణకుమార్ ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీసెస్ (ఐఆర్‌పిఎస్)కు చెందిన 1998 బ్యాచ్ అధికారి. రైల్వేలో వెస్ట్రన్ రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ చైర్మన్‌గా దాదాపు 12 వేల మంది ఉద్యోగులను నియమించిన అనుభం ఉంది.

డిగ్రీ కాలేజీల్లోకాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన

# 2,858 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ పద్ధతిన పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 2,858 పోస్టులకుగానూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఇందులో కాంట్రాక్ట్ పద్ధతిన 527 మంది లెక్చరర్లను,341 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిన, 50 మంది టీఎస్‌కేసీ ఫుల్‌టైమ్ మెంటర్లను హానరేరియం కింద 1940 మందిని గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. అయితే ఈ పోస్టుల కాలపరిమితి 2024,మార్చి 31తో ముగియనుంది. పోస్టుల వివరాలు: లెక్చరర్లు-527, టిఎస్‌కేసీ ఫుల్‌టైమ్ మెంటర్లు-50, గెస్ట్ ఫ్యాకల్టీ-1940, సీనియర్ అసిస్టెంట్-29, డాటా ఎంట్రీ ఆపరేటర్-31, స్టోర్‌కీపర్ -40, జూనియర్ స్టెనో -01, రికార్డు అసిస్టెంట్-38, మ్యూజియం కీపర్-07, హెర్బేరియం కీపర్-30, మెకానిక్-08,ఆఫీస్ సబార్డినేట్-157 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయాల్సి ఉంటుంది.

# 10వ తేదీ నుండి రైతు బీమా నమోదు

## కొత్తగా 4 లక్షల మందికి అవకాశం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెల 10వ తేదీ నుండి రైతు బీమా పథకానికి నమోదు ప్రక్రియను ప్రారంభించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగా అర్హులైన రైతులను ఈ పథకంలో చేర్చేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది. రైతుల నమోదు ప్రక్రియ అగస్టు 5వ తేద వరకూ కొనసాగనుంది. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన దాదాపు 4 లక్షల మంది రైతులకు ఈ బీమా పథకం వర్తించనుంది. 18 నుండి 60 ఏళ్ల మధ్య వయసు ఉన్న రైతులకు ఈ పథకం వర్తింప చేయనుంది. జూన్ 18 వరకూ పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే బీమా పథకానికి అర్హులుగా ఉంటారు. నమోదు చేసుకున్న రైతు సహజ మరణంతో సహా ఏదైనా కారణం వల్ల మరణించినట్లయితే బీమా మొత్తం 5 లక్షల రూపాయలు నామినీకి చెల్లించబడుతుంది. ఇందుకు జీవిత బీమా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. కాగా ఈ పథకం 2018 అగస్టు 14 న ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 5,383.84 కోట్ల రూపాయల చొప్పున బీమా ప్రీమియంను చెల్లించింది. ఈ నేపథ్యంలో వివిధ కారణాలతో మొత్తం 93,170 మంది రైతులు మరణించగా, సంబంధిత కుటుంబాలకు జీవిత బీమా సంస్థ 4,658.50 కోట్ల రూపాయల మేర పరిహారాన్ని అందించింది.

# సమర్థ నాయకత్వం, స్థిరపాలనతోనే రాష్ట్రాభివృద్ధి

## ఎఐ టెక్నాలజీతో మానవ జీవితాల్లో విప్లవాత్మక మార్పులు

## నూతన ఆవిష్కరణల కేంద్రం హైదరాబాద్: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ సమర్థ నాయకత్వం, రాష్ట్రంలో అందిస్తున్న స్థిరమైన పాలన కారణంగానే నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణ ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కెటి.రామారావు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఎఐ) టెక్నాలజీ నేడు మానవ జీవితాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు. ఎఐ టెక్నాలజీ నేడు ప్రపంచంలో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా నిలుస్తుందన్నారు. టి హబ్ ఆధ్వర్యంలో గురువారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన టి ఇన్నోవేషన్ సమ్మిట్ 2023 రెండవ ఎడిషన్‌లో మంత్రి కెటిఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ అందుబాటులోకి వచ్చిన ఎఐ టెక్నాలజీ అపరిమిత ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తుందన్నారు. మాథ్స్, సైన్స్, ఆర్ట్స్‌లలో వస్తున్న ఆవిష్కరణలు మానవ జీవితాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. నేడు హైదరాబాద్ నగరం నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా నిలుస్తుందన్నారు.




ఆవిష్కరణల మీద రూపొందించిన సమాచారాన్ని విడుదల చేస్తున్న మంత్రి కెటిఆర్ తదితరులు

తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుంటుందని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎంతో చర్చించామన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాతి రోజే 2014 జూన్ 3వ తేదీన ట్రిపుల్‌ఐటిలో ఐటి రంగ నిపుణులు, విద్యారంగ నిపుణులతో చర్చలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. పెట్టుబడిదారులు, వ్యాపారస్థులు, నిపుణులు, విద్యా సంస్థలను ఒకే వేదిక మీదకు తీసుకువస్తేనే ఏ రంగమైనా అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ దేశంలో స్టార్టప్ రాష్ట్రంగా ఉందని, గత పదేళ్లలో దేశంలోనే ఇన్నోవేషన్ కేంద్రంగా మారిన విషయాన్ని గుర్తు చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ, అకడమిక్, పాలసీ మేకర్లు, ఇన్నోవేటర్లతో కలిసి పనిచేశామన్నారు. తాను ఏ దేశానికి వెళ్లినా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టిహబ్, విహబ్, టిఎస్ఐసి, ట్రిచ్‌ల ప్రస్తావన తీసుకువస్తానన్నారు. గత 9ఏళ్లలో చేసింది కేవలం ప్రారంభమేనని, భవిష్యత్తులో ఎంతో చేయాల్సి ఉందన్నారు. ఐటి రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతిని సాధించిందని, 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఐటి ఎగుమతులు 56వేల కోట్లు అని, కానీ పదేళ్ల తిరిగే సరికి నేడు తెలంగాణ ఐటి ఎగుమతులు 2.41లక్షల కోట్లని తెలిపారు. ఐటి ఎగుమతుల్లో 31.44శాతం వృద్ధి సాధించిందని అన్నారు. భారత జీతీయ వృద్ధి రేటు ఈ రంగంలో 9శాతమని, దీన్నిబట్టి తెలంగాణలో ఐటి రంగం అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుందన్నారు. ఉద్యోగాల కల్పనలో సైతం తెలంగాణ గత రెండేళ్లుగా దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలుస్తుందని, బెంగళూరును సైతం దాటిందన్నారు. నాస్కాం అంచనాల ప్రకారం గత సంవత్సరం దేశంలోని మొత్తం టెక్నాలజీ ఉద్యోగాల్లో 33శాతం హైదరాబాద్ నగరం నుంచే వచ్చాయన్నారు. 4.50లక్షల కొత్త ఉద్యోగాల్లో 1.50లక్షల ఉద్యోగాలు హైదరాబాద్ నగరం నుంచే వచ్చాయని, 1.46లక్షల ఉద్యోగాలు బెంగళూరు నుంచి వచ్చాయన్నారు. ఈ సంవత్సరం మరింత ఎత్తుకు ఎదిగి దేశంలోని మొత్తం ఐటి ఉద్యోగాల్లో 44శాతం నగరం నుంచే ఉన్నాయన్నారు.

రానున్న రోజుల్లో తెలంగాణ అభివృద్ధి మరింత ఎత్తుకు ఎదుగుతుందన్నారు. ఐటి రంగంతో పాటు వ్యవసాయ రంగంలో సైతం తెలంగాణ రాష్ట్రం భారీ అభివృద్ధిని సాధిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో 2.5శాతం పాపులేషన్ కలిగి ఉందని, కానీ 5శాతం జిడిపిని అందిస్తుందన్నారు. తెలంగాణ జీఎస్‌డిపి 2014లో 5లక్షల 5వేల కోట్లని, కానీ ఈ సంవత్సరం మార్చి నాటికి రాష్ట్ర జీఎస్‌డిపి 13.27లక్షల కోట్లని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు రంజిత్‌రెడ్డిలతో పాటు సాఫ్ట్‌వేర్ సంస్థల ప్రతినిధులు, టి హబ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాది పేద పార్టీ అన్న 'మా తెలంగాణ పార్టీ'పై

# సుప్రీంకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** అనవసర పిటీషన్లతో కోర్టు సమయాన్ని వృథా చేస్తున్నారంటూ 'మా తెలంగాణ' పార్టీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ హైకోర్టులో తప్పుడు పిటీషన్ దాఖలు చేసినందుకు మా తెలంగాణ పార్టీకి రూ.50వేల జరిమానా విధించింది. హైకోర్టు జరిమానాపై ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు విధించిన జరిమానాను మాఫీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటీషన్ వేసింది.

తమ క్లయింట్ ది పేద పార్టీ అని,హైకోర్టు విధించిన జరిమానాను కట్టలేమని మా తెలంగాణ పార్టీ తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం ఆ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీది రిజిస్టర్డ్ పార్టీ కదా అని జస్టిస్ పిఎస్ నరసింహా అన్నారు. ఇష్టానుసారంగా పిటీషన్‌లు వేస్తూ పేద పార్టీ అంటారా? అని ప్రశ్నించారు. పేద పార్టీ అంటూ తప్పు దారి పట్టించినందుకు పెనాల్టీ కట్టాలని ధర్మాసనం మా తెలంగాణ పార్టీని ఆదేశించింది.

# ఎంసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ మార్పులు

## దరఖాస్తుకు 8 వరకు అవకాశం

## 12 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 16న సీట్ల కేటాయింపు

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి షెడ్యూల్ మార్పులు చేశారు. ఇంజనీరింగ్‌లో అదనంగా 14,565 సీట్లకు అనుమతించడంతోపాటు.. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను నేడు విడుదల చేయనున్న నేపథ్యంలో షెడ్యూల్ మార్పులు చేశారు. ప్రాసెస్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి ఈ నెల నేడు(శుక్రవారం), రేపు(శనివారం) అవకాశం కల్పించారు. వారికి 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు. ఈ నెల 12 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 16న సీట్ల కేటాయింపు చేస్తారు. 16 నుంచి 22 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అకాశం కల్పించారు. సెకండ్ ఫేజ్‌ను జులై 24, 25 తేదీల్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 31న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఫైనల్ ఫేజ్‌ను ఆగస్టు 4న దరఖాస్తులు. 5న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 4 నుంచి 6 వరకు వెబ్ ఆప్షన్లు.. ఆగస్టు 9న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఆగస్టు 9 నుంచి 11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన వారు ఆగస్టు 9 నుంచి 11 వరకు కాలేజీల్లో తప్పకుండా రిపోర్ట్ చేయాలని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

# కలిసికట్టుగా, ఐక్యంగా పోరాడుతాం

## ఎఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్

**న్యూఢిల్లీ, జులై 6:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులంతా పూర్తిస్థాయిలో ఐకమత్యంతో ఉంటూ విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ గురువారం పేర్కొన్నది. పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై, పార్టీ విషయాలను బహిరంగంగా మాట్లాడే వారిపై కఠినచర్యలు తప్పని పార్టీ తెలిపింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను సెప్టెంబరు మొదటివారంలో నిర్ణయించనున్నట్లు తెలిపింది. అభ్యర్థుల ఎంపికలో గెలిచే సామర్థ్యాన్నే ప్రామాణికంగా స్వీకరిస్తారు. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై నిర్వహించిన పార్టీ వ్యూహాత్మక సమావేశం తర్వాత ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. ఈ సంవత్సరం ఆఖరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి ఐక్యతతో ఉండి సాధిస్తామని సమావేశంలో పాల్గొన్న నాయకులంతా అంగీకరించారని ఆయన అన్నారు. అయితే.. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్‌పైలట్ మధ్య సయోధ్య కుదిర్చే విషయమై మాట్లాడటానికి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ నిరాకరించారు. తామెప్పుడూ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదని, కానీ, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను తామంతా కలిసికట్టుగా ఉండి ఐక్యతతో ఎదుర్కొంటామని, ఎన్నికల్లో గెలిచితీరుతామని కెసి వేణుగోపాల్ అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎవరి నేతృత్వంలో ఎన్నికలకు వెళుతుందని విలేకరుల ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. పార్టీ వ్యూహాత్మక సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, పార్టీ రాజస్థాన్ ఇన్‌చార్జి సుఖ్‌జిందర్ రాంధ్వా, రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోవింద్ దోసరా పాల్గొన్నారు.

# మణిపూర్‌లో స్కూళ్లు తెరిచిన మరుసటిరోజ మహిళ కాల్చివేత

**ఇంఫాల్, జులై 6:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఉద్రిక్తతలు చల్లారట్లేదు. తాజాగా ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో ఓ స్కూల్ బయట గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళను కాల్చి చంపారు. స్థానిక శిశు నిష్తా నికేతన్ పాఠశాల ఎదుట గురువారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలి పేరు వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా స్కూళ్లు తెరిచిన మరుసటి రోజే ఈ హత్య జరగడం విశేషం. మణిపూర్‌లో అల్లర్ల కారణంగా గత రెండు నెలలుగా విద్యాసంస్థలు మూతబడ్డాయి. జులై 5నే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను తిరిగి తెరిచారు. ఉద్రిక్తతల భయంతో తొలి రోజు విద్యార్థులు అంతంత మాత్రంగానే హాజరయ్యారు. తాజాగా పాఠశాల బయట మహిళను చంపేయడంతో ప్రజలు మరింత భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక థౌబల్ జిల్లాలో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్(ఐఆర్‌బి)కు చెందిన ఓ జవాను ఇంటిని అల్లరిమూక దహనం చేసింది. పోలీసు విభాగానికి చెందిన ఆయుధశాల నుంచి తుపాకులను ఎత్తుకెళ్లడానికి చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టారన్న ఆగ్రహంతో ఈ దుశ్చర్యకు పాల్పడింది. అటు పంగ్బాల్ వద్ద ఉన్న మూడో ఐఆర్‌బి క్యాంపులోకి చొరబడి ఆయుధాలను లూటీ చేసేందుకు మంగళవారం రాత్రి సుమారు 800 మంది గుంపుగా వచ్చారు. వారిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు.

ఈ ఘర్షణల్లో ఓ యువకుడు మరణించాడు. మరోవైపు ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే ఈ పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. ఇంటర్నెట్‌పై నిషేధానికి సంబంధించి మణిపుర్ హైకోర్టు ఇప్పటికే విచారణ జరిపింది. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలా వద్దా అన్నదానిపై ఓ నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ఈ పిటిషన్‌పై తాము జోక్యంచేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిపై మణిపుర్ హైకోర్టులో స్వతంత్ర పిటిషన్‌ను దాఖలు చేయాలని పిటిషనర్‌కు సూచించింది.

# అమ్మకానికి బియ్యం, గోధుమలు

## ఇ-వేలం వేసిన భారత ఆహార సంస్థ

## తెలంగాణతోపాటు, మరో 4 రాష్ట్రాలకు నిల్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశంలోని బియ్యం, గోధుమలను భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) అమ్మకానికి పెట్టింది. అయితే తెలంగాణతో పాటు, మరో 4 రాష్ట్రాల్లో మాత్రం బియ్యాన్ని వేలం నుండి మినహాయించింది. ఈ నేపథ్యంలో బియ్యం, గోధమల అమ్మకానికి సంబంధించి మొత్తం 8 లక్షల టన్నులను ఇ వేలం వేసింది. వీటిని బహిరంగ మార్కెట్‌లో అమ్మకపు పథకం కింద గతంలోనే టెండర్లను పిలిచింది. ఈ మొత్తం 8 లక్షల టన్నుల్లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న 3.86 లక్షల టన్నుల బియ్యం, 4.07 లక్షల టన్నుల గోధుమల అమ్మకానికి గాను బుధవారం ఈ వేలాన్ని నిర్వహించింది. దేశంలో బియ్యం, గోధుమల ధరలను అదుపులో ఉంచాలన్న కేంద్ర ప్రణాళికలో ఇది ఒక భాగమని ఈ సందర్భంగా గురువారం భారత ఆహార సంస్థ అధికారులు పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, ఎగుమతుల కోసం క్లస్టర్ ఆధారిత విధానం వల్ల ఉత్పత్తి వ్యయవాలను తగ్గించడానికి సహాయ పడుతుందని తెలిపారు. ఈ విధంగా ప్రతీ వారం ఈ వేలాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే బుధవారం 8 లక్షల టన్నులకు ఈ వేలాన్ని నిర్వహించింది.

మూడు రాష్ట్రాలు మినహా అన్ని ఇతర రాష్ట్రాలు టెండర్ మొదటి రౌండ్ మాదిరిగానే ఒకే పరిమాణంలో కేటాయించబడ్డాయి. కాగా తొలుత నిర్వహించిన ఈ వేలంలో పంజాబ్ రాష్ట్రానికి 1.5 లక్షల టన్నులను కేటాయించారు. ఇది అమ్మకానికి ఉన్న మొత్తం పరిమాణంలో 39 శాతంగా అధికారవర్గాలు వెల్లడించాయి. పంజాబ్‌లో అధిక నిల్వలకు అధిక కేటాయింపే కారణమని పేర్కొన్నాయి.

ప్రధానంగా గోధుమలను వినియోగిస్తున్న పంజాబ్‌కు గోధుమల విషయంలో గణనీయమైన కేటాయింపును పొందడం గమనార్హం. కాగా మధ్యప్రదేశ్, హర్యానా, అస్సాం, చత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణలో బియ్యం వేలం ప్రక్రియకు భారత ఆహార సంస్థ అవకాశం కల్పించలేదు. రబీ (యాసంగి) వరి సేకరణ కారణంగానే ఆయా రాష్ట్రాల్లో బియ్యం, గోధుమల ఈ వేలం నుండి మినహాయించినట్లు ధికారులు స్పష్టం చేశారు. ఈ వేలంలో బీహార్‌కు 30 వేల టన్నులు, ఉత్తరప్రదేశ్‌కు 15 వేల టన్నులు, ఒడిశాకు 10 వేల టన్నులు, జార్ఖండ్‌కు 17 వేల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 7 వేల టన్నులు, కర్నాటకకు 33 వేల టన్నులు, కేరళ రాష్ట్రానికి 10 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించారు. అయితే వేలం నిబంధనల ప్రకారం గోధుమలు కేటాయించిన రాష్ట్రాలకు బియ్యం కేటాయింపులను నిలిపివేయనుంది.

# 'ముందస్తు' రాదు

## ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ముందస్తు ఎన్నికల గురించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముఠా చేస్తున్న ప్రచారమంతా ఒట్టిదేనన్నారు. అలిపిరి సంఘటనను అడ్డుపెట్టుకుని ముందస్తు ఎన్నికలకు చంద్రబాబు వెళ్లారన్నారు. ఆయన మాదిరిగా సానుభూతిని ఓట్లుతో గెలవచ్చు ననే ఆలోచన తమకు లేదన్నారు. చిన్న అవకాశం దొరికినా దానికి కొండంత ప్రచారం చేసుకుని ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకోవాలనే ఆరాటం ఆయనదన్నారు. తాము ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లోను మళ్ళీ సిఎంగా జగనే వస్తారన్నారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల ప్రచారం చేస్తున్న విపక్షాలు,వాటి అనుకూల మాధ్యమాలపై విరుచుకుని పడ్డారు.జగనన్న సురక్ష కార్యక్రమానికి అనుహ్య స్పందన వస్తోందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఎంఎల్ఏకు ప్రజలు ఈ విషయాన్నే నేరుగా చెబుతున్నారన్నారు.ఏ ప్రభుత్వంలోను సీఎంతో సహా ప్రజలతో కలిసి నడిచిన పరిస్థితులు లేవన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వం సేవలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు బాగా అందుతున్నాయన్నారు.,అందుకే ప్రజలు కుడా తమపై సానుకూలరీతిలో ఉన్నారన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల రాకూడదని ఇప్పటికి చంద్రబాబు కుట్రలు చేస్తునే ఉన్నాడ న్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.



# 9న ఏలూరు నుంచి పవన్ రెండోదశ వారాహి విజయయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి విజయయాత్ర రెండో దశ ఈనెల 9వ తేదీన ఏలూరు నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పార్టీ నేత హరిప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత నెల 14న అన్నవరంలో ప్రారంభమై అశేష జనావళి జేజేలు అందుకున్న వారాహిత యాత్ర రెండో దశ ఏలూరు నుంచి ప్రారంభించడానికి పవన్ కళ్యాణ్ సంకల్పించారని ఆయన పేర్కొన్నారు. పవన్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో రెండో దశ యాత్రకు సంబంధించిన ప్రణాళికపై పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహార్‌తో సుదీర్ఘంగా చర్చించారు. 9వ తేదీన సాయంత్రం 5 గటలకు ఏలూరులో తలపెట్టిన బహిరంగ సభతో యాత్ర ప్రారంభవుతుందని తెలిపారు. ఏలూరుతో పాటు దెందులూరు,తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, తణుకు నియోజకవర్గాల నాయకులను కలిసి స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారు.

# డబ్బింగ్ కంప్లీట్ చేసిన 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ దర్శకత్వంలో చేస్తున్న మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. టీజర్‌తో తన వింటేజ్ స్టైలిష్ మాస్ అవతార్‌లో మెగాస్టార్ కన్పించి ఆశ్చర్య పరిచారు.. ఇటీవల ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. తాజాగా మెగాస్టారన చిరంజీవి డబ్బింగ్ పూర్తిచేశారు. ఈసంద ర్భంగా డబ్బింగ్ స్టూడియో నుంచి ఫొటోలు అభిమానులతో పంచుకున్నారు. సినిమా రూపుదిద్దు కున్న



తీరు చాలా ఆనందంగా ఉంది.. ఈ ఫైర్‌మాస్ ఎంటర్‌టైనర్ కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుం టుంది.. మీ క్యాలెండర్‌లను మార్క్ చేసుకోండి.. థియేటర్లలో కలుద్దాం.. భోళాశంకర్ ఆగస్టు 11 అని మెగాస్టార్ ట్వీట్ చేశారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది. సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. మిగిలిన పాటలు ఒకదాని తర్వాత ఒకటి విడుదలకానున్నాయి.. మహతిస్వరసాగర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లైకా ప్రొడక్షన్స్ కొత్త చిత్రం

సినీ ప్రేమికులకు ఎప్పటికపుడు భారీచిత్రాలు, విజువల్ వండర్స్ చిత్రాలనేకాదు, వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్‌ను అందిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఓవైపు స్టార్ హీరోలు, దర్శకులతో సినిమాలు చేస్తూనే మరోవైపు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో ఈసంస్థ ఎపుడూ ముందుంటుంది.. తాజాగా తమ బ్యానర్‌లో కొత్త సినిమాను రూపొందిస్తున్నట్టు అధికారిక ప్రకటన జారీ చేసింది.. ఈసిఇమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో కాదు. మోస్ట్ హ్యాపెనింగ్ డైరెక్టర్



జూడ్ అంథని జోసెఫ్. రియల్ కాన్సెప్ట్‌తో 2018 వంటి ఓ విభిన్నమైన సినిమాను తెరకెక్కించిన జూడ్ అందరి దృష్టిని ఆకర్షించారు.. ఈ నిజ ఘటనను కళ్లకు కట్టినట్టు చూపించిన అంథని మరో డిఫరెంట్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి రెడీ అయ్యారు. ఈసారి ఆయనతో లైకా ప్రొడక్షన్స్ సంస్థ చేతులు కలిపింది.. కచ్చితంగా ప్రేక్షకుల అంచనాలను పెంచేలా ఓ మెస్మరైజింగ్ మూవీతో రాబోతున్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని లైకా ప్రతినిధులు తెలిపారు.

# శబరీష్ నంద కొత్త చిత్రానికి అమీర్ విషెస్

లేడీ సూపర్‌స్టార్ నయనతార 'ఐరా' , మద్రాస్ టాకీస్ ప్రొడక్షన్స్ 'నవరస' సిరీస్‌లో పనిచేసిన దర్శకుడు శబరీష్ నంద కొత్త చిత్రానికి సైన్ చేశారు.. ఆసక్తికరమైన కథాంశంతో ప్రముఖ తారాగణంతో ఈచిత్రం రూపొందనుంది.. ఇంతకుముందు హాట్‌స్టార్ కోసం విఆర్ ప్రెగ్నెంట్ అనే వెబ్‌సిరీస్ చేశారు శబరీష్ నంద.. దీనికి మంచి స్పందన వచ్చింది.. ఇపుడు దర్శకుడు శబరీష్ ఏఆర్, జెఎస్ఎం ప్రొడక్షన్స్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి చేతులు కలిపారు. విభిన్నమైన స్క్రిప్టుతో ఆకట్టుకునే వసంత్‌రవి చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తు న్నారు. వసంత్‌రవి గత సినిమాలు తరమణి, రాకీ ఇటీవల విడుదలైన ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి.. టాలీవుడ్‌లో పేరు తెచ్చుకున్న మెహ్రీన్ ఫిర్జాదా ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది..



ధనుష్ నటించిన పట్టాస్ చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషించింది. అజిత్‌కుమార్ హీరోగా నటిం చిన విశ్వాసం సినిమాలో కూతురి పాత్రలో కన్పించిన అనిఖా సురేంద్రన్ ఈచిత్రంలో కీలకపాత్రలో కన్పించనున్నారు. సునీల్ ఒక ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కొరియోగ్రాఫర్ కళ్యాణ్ ఈచిత్రంలో బ్యాడ్ పోలీసు పాత్రను చేయబోతున్నారు. ఇంకా పేరు ఖరారు కాని ఈసినిమా పూజ చెన్నైలో జరిగింది. దర్శకుడు అమీర్ పూజాకార్యక్రమంలో పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఈచిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.




**ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన మూవీ బేబీ.. కలర్‌ఫొటో లాంటి నేషనల్ అవార్డు సినిమాను ప్రొడ్యూస్ చేసి సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది. ఇక ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర నిర్మాత ఎస్‌కెఎన్ తన పుట్టినరోజు సందర్భంగా 'బేబీ' విశేషాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**

గత ఐదేళ్ల నుంచి రివర్స్ లెక్కపెడుతున్నా. నాకు పుట్టినరోజు వేడుకలు చేసుకోవటం పెద్దగా ఇష్టం ఉండదు.. ఈసారి బేబీ మూవీ ఉండటంతో ప్రత్యేకమైంది.. ఈసినిమా హై ఇంటెన్స్ ఎమెషనల్ ప్రేమకథ.. సంగీతం కూడా చాలా బాగుంటుంది.. ఈ మధ్యకాంలో ఈస్థాయి చిత్రాల్లో బెస్ట్ మ్యూజిక్ అని చెప్పొచ్చు. సీన్స్, డైలాగులు చాలా కొత్తగా ఉంటాయి. ఈసినిమాలో ఇది వరకు చూడని సీన్లు, చూడని పరిస్థితులు ఉన్నాయి.. ఆ పరిస్థితులను దర్శకుడు తీర్చిదిద్దిన విధా నం నచ్చింది. ఆ విధానం నచ్చే నేను ట్యాక్సీవాలా తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఈ సినిమానే



చేయాలని అనుకున్నా.. ఇది వరకు నేను కాంబినేషన్‌లో చాలా సినిమాలు చేశా కానీ ఈసినిమాను సోలో నిర్మాతగా చేయాలనిఫిక్స్ అయ్యా.. ముగ్గురు మధ్య జరిగే సీన్లలో కొత్త అప్రోచ్ ఉంటుం ది.. ఇంటర్వెల్ ముందు పెద్ద షాక్ ఉంటుంది.. ఈ షాక్ నచ్చే సినిమాను నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. విజయ్ దేవరకొండతో ట్యాక్సీవాలా చేస్తున్నపుడే సాయి రాజేష్ కథ చెప్పాడు.. అపుడే నా తర్వాతి సినిమా ఇదే అని చెప్పా. కరోనాతో రెండేళ్లు సినిమాలు ఎవరూ తీయకపోవటంతో గ్యాప్ వచ్చింది. ఒకటిన్నర సంవత్సరం మేకింగ్‌లో ఉంది..డైరెక్టర్

## నా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు

మారుతి కూడ ఈసినిమాలో ఓ పార్ట్‌నర్.. నేను, బన్నీవాసు , మారుతి, యూవీ క్రియేషన్స్ వంశీ సినిమాల్లోకి రాకుముందు నుంచి స్నేహితులం.. డిస్ట్రిబ్యూషన్ చేసేవాల్లం.. మిర్చితో వంశీ ప్రొడ్యూసర్ అయ్యాడు. 100 పర్సంట్ సినిమాతో వాసు, ఆ తర్వాత మారుతి డైరెక్టర్ అయ్యా డు. మేం అందరం కథలు వింటాం.. ఈసినిమా స్టోరీ అందరికీ బాగా నచ్చింది. నాజీవితంలో అన్ని లవ్ ఫెయిల్యూర్స్,, అందుకే ఎక్కువ ప్రేమకథ సినిమాలు చూస్తుంటా... నాకు రెండేళ్లు ఒకే సినిమాతో ఆ సెట్‌లో ఉండటం అలవాటు.. ఇక నుంచి ఏడాదికి రెండు సినిమాలు తీయాలని అనుకుంటున్నా.. కరోనా టైమ్‌లో ఒకే చేసిన కథలన్నీ ఇక నుంచి రాబోతున్నాయి.. రెండు సినిమాలు థియేటర్లలో ఒకటి సెట్‌లో ఉండాలని ఫిక్స్ చేసుకున్నా.. భవిష్యత్తులో డైరెక్షన్ జోలికి వెళ్లను.. జర్నలిస్టులా కెరీర్ ప్రారంభించటంతో ఓ క్రమశిక్షణ వచ్చింది. ముందు ప్లానింగ్ అయిపోయింది.. నేను ఎపుడూ ప్రొడ్యూసర్‌గా కాకుండా కామన్ ఆడియన్‌గా ఫీలవుతా... బేబీ సినిమాపై నమ్మకం ఉంది.. సినిమా చూసి బయటకు వెళ్లేటపుడునా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు.. బన్నీగారు ప్రత్యేకంగా ప్రమోషన్స్‌కు రావల్సిన అవసరం ఉంది.. ఆయనది నాది విడదీయలేని అనుబంధం.

# ప్రైమ్‌వీడియో 'మైత్రి' ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్

ప్రైమ్ వీడియో తాజాగా తన మైత్రి: ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్‌ను విడుదలచేసింది.. గత ఏడాది ప్రారంభించిన ఈ కలెక్టివ్, భారతీయ మీడియా, వినోద పరిశ్రమ నుంచి మహిళలు తమ అనుభవాలు, సవాళ్లు, విజయాల గురించి చర్చించుకోవటం జరిగింది.. ఒక సానుకూల మార్పు గురించి తమ దృక్పథాన్ని అందించటం కసం సమావేశమయ్యేందుకు ఒక సురక్షితమైన చోటును సృష్టించుటకు చేసిన ప్రయత్నమే ఇది..ఈ సెషన్ దేశవాప్తంగా అనేక వినోద



పరిశ్రమల నుంచి 8మంది ప్రముఖ మహిళలు నటించారు. ఇందులో అనేక భాషల్లో నటించిన మాళిక మోహనన్, ఐశ్వర్య రాజేష్, మధు వంటి బహుమతి గ్రహీతల నుంచి తెర వెనుక చెరగని గుర్తులు వేసిన మహిళల వరకు, రచయిత, షో రన్నర్ మరియు నిర్మాత రేష్మ ఘటల, రచయిత, దర్శకురాలు స్వాతి రఘురామన్, సినిమాటోగ్రాఫర్ యామిని కృష్ణమూర్తి, అపర్ణ పురోహిత్, క్రియేటర్, మైత్రి మరియు హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్ , ప్రైమ్ వీడియో మరియు స్మృతి కిరణ్, మైత్రి క్రియేటర్, క్యూరేటర్ మరియు వ్యవస్థాపకురాలు పోల్కా డాట్స్ బాక్స్ మొదలైన వారు న్నారు. వ్యక్తిగత కథనాలను పంచుకుంటూ పాల్గొన్నవారు చిత్ర పరిశ్రమలో లింగ విభేదాల గురించి స్టీరియోటైపింగ్ , వర్ణవాదం, వయోవివక్ష, మొదలైన వాటితో సహా, మహిళా వృత్తి నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారు.

# అపుడు 'లెజెండ్' ఇపుడు 'రుద్రంగి': జగపతిబాబు

జగపతిబాబు ముఖ్యపాత్రలో నటించిన రుద్రంగి.. అనే సినిమా ప్రేక్షకులకు ముందుకు రాబోతోంది. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో మమత మోహన్‌దాస్, విమల రామన్‌లు నటించారు. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుంది. ఈ క్రమంలో యూనిట్ మీడియాతో ముచ్చటించింది. జగపతిబాబు మాట్లాడుతూ, రుద్రంగి మూవీ ప్యాషన్‌తో చేశానని అన్నారు. డైరెక్టర్ కథ చెప్పిన విధానం, కాన్ఫిడెంట్ నచ్చిందన్నారు. మనసులో ఒకే అనుకున్నానని, కానీ కొత్త ప్రొడ్యూసర్ , కొత్త డైరెక్టర్ చేయగలరా అని అనుకున్నానని అన్నారు. బడ్జెట్ ఎక్కువగా ఉన్న మూవీ నేను అనుకున్న దాని కంటే ఎక్కువ అయ్యిందన్నారు. ఈ



సినిమా పోరాటానికి సంబంధించింది కాదని, వాయిలెంట్ ఫ్యామిలీ డ్రామా అన్నారు. మహిళల మధ్యన, భర్తల మధ్య , భార్యల లవర్స్ మధ్య ఎలా జరుగుతుందనేది కథ అన్నారు. కొత్తగా ఉంటుందన్నారు. ఇందులో నాది వైల్డ్ క్యారెక్టర్ అన్నారు.. ఆ రోజుల్లో ఆ దొరలు, ఆ బానిసలు ఎలా ఉంటారనేది ఉంటుందన్నారు. మూడేళ్లు సినిమాలు లేకుండా ఇంట్లో కూర్చున్నపుడు లెజెండ్ అవకాశం వచ్చిందని, బోయపాటి శ్రీను సాలిడ్ క్యారెక్టర్ ఇచ్చారన్నారు. బాలయ్యగారు నాయకుడు ఎవరు, ప్రతినాయకుడు ఎవరు అని పట్టించుకోరు,, ఆయన కాన్ఫిడెంట్‌గా వెళ్లిపోతుంటారు.. ఆయన నన్న బాగా ఎంకరేజ్ చేశారని అన్నారు. క్యారెక్టర్‌లో మంచి దుమ్ము ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అజయ్ సామ్రాట్, నిర్మాత రసమయి బాలకిషన్ మాట్లాడారు.

# 'విటి13' యాక్షన్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ 'విటి13' టీం కొన్ని రోజులుగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఒక ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న మూడో షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది.. ఈచిత్రానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ రివీల్ చేసి పోస్టర్‌లో వరుణ్‌తేజ్ యుద్ధవిమానం ముందు నిలబడి ఉన్న ఐఎఎఫ్ అధికారిగా కన్పించారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసెన్స్ పిక్చర్స్



కలిసి రూపొం దిస్తున్న ఈ యాక్షన్ డ్రామా టైటిల్‌ను త్వరలో అనౌన్స్ చేయనున్నారు. భారీ అంచనాలున్న ఈచిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చేసేందుక మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మాజీ మిస్ యూని వర్స్ మానుషి చిల్లార్ ఈచిత్రంలో రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ 7 ఎకర్స్‌లో శరవేగంగా జరుగుతోంది.. ఒక మేజర్ యాక్షన్ సీక్వెన్స్‌ను భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నారు. వరుణ్‌తేజ్ డాషింగ్‌గా కన్పిస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. నందకుమార్ అబ్బినేని సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రెజీనా 'నేనేనా' రిలీజ్‌కు రెడీ

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుపెట్టారు రెజీనా కసాండ్రా... తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస ఆఫర్లను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్‌బేస్‌ను పెంచుకున్నారామె.. ముఖ్యంగా రొటీన్ లవ్‌స్టోరీ, కొత్త జంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్‌సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు సాధించు కున్నారు.. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే సినిమా చేస్తున్నా



రు. కార్తీక్‌రాజు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో అక్షరగౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్‌సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల చివరి వారంలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. జాంబిరెడ్డి సినిమాతో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌పై ఈచిత్రం తెరకెక్కింది.

# ఇవి ఇతరులతో పంచుకుంటే ఇబ్బందులే!



ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు, అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.



మరి, సౌందర్య సంరక్షణల భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతోపంచుకోకూడదో తెలుసుకుందామా..

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిఫ్‌స్టిక్/లిప్‌గ్లాస్/మేకప్ బ్రష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగపడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే....** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం. వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.


**లిఫ్‌స్టిక్‌లిప్‌గ్లాస్...** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరిని వారే ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు...** ఐషాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి....** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు.. మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికరక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు....** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా క్రిములు, వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు.. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

**ఇవి కూడా..** లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్ పాలిష్,



హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు, మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. ❑

# కలల సాధన సాధ్యమే !

ఆమె సాధారణ విద్యార్థి. కష్టపడి ఉద్యోగం సాధించినా.. బాబు పుట్టాక దాన్నీ మానేశారు. గృహిణిగా ఏడేళ్లు కొనసాగాక ఆవిడ మనసు వ్యాపారం వైపు మళ్లింది. ఇంట్లో మామూలుగా మొదలై అదిప్పుడు దాదాపు రూ. 200 కోట్ల వ్యాపారమైంది. అంతేనా స్టార్టప్‌లకు వ్యాపార పాఠాలూ చెబుతున్నారామె. ఇదంతా ఎలా సాధ్యమైందంటే హరిణి ప్రయాణాన్ని తెలుసుకోవాల్సిందే !



ప్రముఖ బ్యాంకులో ఉద్యోగం. మంచి స్థాయికీ ఎదిగారు హరిణి శివకుమార్. కానీ తన కలల పంట అయిన బాబుకి డౌన్‌సిండ్రోమ్ అని తెలిశాక కెరియర్ లక్ష్యాల్ని పక్కన పెట్టేశారు. కామర్స్‌లో డిగ్రీ చేసిన ఆమె పిల్లాడి కోసం స్పెషల్ ఎడ్యుకేషన్‌లో పిజి చేశారు. ఢిల్లీ, బెంగళూరు. హైదరాబాద్. వంటి నగరాలెన్నో బాబు చికిత్స కోసం తిరిగారు. వాడికి అయిదేళ్లు వచ్చాయి నోరు తెరిచి చెప్పలేక పోయినా.. అమ్మ కదా ! బాబుకి ఏదో సమస్యని అర్థమైంది. వైద్యుల దగ్గరికి తీసుకెళితే సబ్బులు, షాంపూల్లోని రసాయనాలు, కృత్రిమ సువాసనలు అలర్జీలే కాదు. మానసికంగా ఉద్రేక పరుస్తున్నాయన్నారు. దీంతో సహజ ప్రత్యామ్నాయాల కోసం వెదికారామె. అవేమీ సంతృప్తినివ్వలేదు. విదేశాల నుంచి తెప్పించుకోవడం కష్టమైంది. లాభం లేదనుకొని పరిశోధనలు చేసి, సొంత తయారీ ప్రారంభించారు. వాటిని స్నేహితులు, బంధువులకీ బహుమతిగా ఇస్తే.. వాళ్లకీ నచ్చి చేసివ్వమనేవారు.

**నాన్న మనసు కదిలి...** ఈమెది చెన్నై. అప్పటిదాకా ఏదో వ్యాపకంగా హరిణి ఇలా చేస్తోంది అనుకున్నా ఆమె నాన్న. కానీ స్కిన్‌కేర్ ఫార్ములేషన్, కాస్మెటిక్ సైన్స్ కోర్సులు కదివి, 2017లో 'సోప్‌వర్క్స్ ఇండియా' పేరుతో కంపెనీ నమోదు కూడా చేయించేసరికి సీరియస్‌గానే ప్రయత్నిస్తోందని అర్థమైంది. ఆయనకు దీంతో ఆయనా ఆమెతో చేతులు కలిపారు. 2019లో సంస్థ పేరునీ 'ఎర్త్ రిథమ్'గా మార్చారు. 'నిజానికి నా నిర్ణయం అంత తేలికేమీ కాదు. బాబు కోసమే ఉద్యోగాన్ని వదిలేశా. వాడి సంరక్షణ కోసం పడిన తాపత్రయమే సంస్థగా మారింది. అందరికీ సహజ ఉత్పత్తులు అందించాలనుకున్నా. మరి వ్యాపారమన్నాక కాలు బయటపెట్టాలిగా. వాడు నాతో తప్ప ఎవరితోనూ మాట కూడా కలిపేవాడు కాదు. వాడికి అన్యాయం చేస్తున్నానా అన్న ఆలోచనా వచ్చింది. వాడికి ఇబ్బంది అయితే ప్రత్యామ్నాయాలు వెదుకుదామనుకుంటూనే కొనసాగా. ఆశ్చర్యంగా వాడిలో చాలా మార్పు వచ్చింది. ఇతరులతో మాట్లాడటం, కలిసి పోవడం మొదలుపెట్టాడు. నా ఆలోచనలో మంచి ఉంది కాబట్టే, నాకిలా మేలు జరిగింది. అనిపించింది' అని గుర్తు చేసుకుంటారు హరిణి.

**పెట్టుబడులొచ్చాయి...** మొదట సబ్బులే.. తర్వాత క్రీములు షాంపూ.. రకరకాలు తీసుకొచ్చారు. అమెజాన్, నైకా వంటి వెబ్‌సైట్లలో అమ్మకం మొదలుపెట్టి, సొంత వెబ్‌సైట్‌నీ రూపొందించుకున్నారు. 'కొవిడ్‌లో ఆరోగ్య స్పృహ, సహజ ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్ మాకు కలిసొచ్చింది. వ్యాపారం పెరుగుతోంది పెట్టుబడి ఎలా అనుకున్నప్పుడు ఎన్నో సంస్థలు ముందుకొచ్చాయి. నా ఒక్కదానితో మొదలైన సంస్థలో ఇప్పుడు వందలమంది పనిచేస్తున్నారు. అభివృద్ధి వేగంగానే జరిగింది. అంతమాత్రాన నా ప్రయాణం సులువేమీ కాదు. మంచి విద్యార్థిని కాదు. ఉద్యోగం మాని సబ్బులు తయారు చేస్తున్నప్పుడు 'ఇంతా చేసి సబ్బులముకుంటా' అన్న ప్రశ్నలెన్నో. నేనవేమీ పట్టించుకోలేదు. బాబు కోసంసబ్బుల తయారీ, మార్కెటింగ్ గురించి రిటైలింగ్ కోర్సు..ఇలా ఒక్కోటీ నేర్చుకుంటూ వచ్చా. ఇంటి వద్ద, ఎగ్జిబిషన్లలో నా ఉత్పత్తులను పరిచయం చేశా. ఇవాళ దాదాపు రూ.200 కోట్ల సంస్థగా ఎదగడం ఆనందంగా ఉంది' అనే హరిణి.. పర్యావరణంపై ప్రేమతో జీరో ప్లాస్టిక్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఫోర్బ్స్ జాబితాలోనూ స్థానం సంపాదించిన ఈమె. స్టార్టప్ సమ్మిట్‌లలో, వ్యాపార కళాశాలల విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పెద్ద చదువులు, వనరులు లేవని వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. ఆత్మవిశ్వాసం, సాధించాలన్న పట్టుదల ఉంటే చాలు.. కలల సాధన సాధ్యమే! అందుకు నేనే ఉదాహరణంటూ యువతలో ఉత్సాహాన్నీ నింపుతున్న హరిణి టెడెక్స్ స్పీకర్ కూడా! ❑

# తక్కువతో ఎక్కువ ఆనందం..




మనలో చాలామందికి చూసిందల్లా కొనేయటం అలవాటు. అమ్మాయిలంటేనే నగలు, చీరలు, మేకప్ సామాన్లు ఇలా ప్రతీది కొనాలని పిస్తుంది. డబ్బు పొదుపు చేయటం అంటే సంపాదించి నట్టే అంటారు కదా! అందుకే ఖర్చు విషయంలో జాగ్రత్త వహించాలి.

మంచి అనుభవాలతో.. వస్తువులు పోగుచేసుకోవటం కన్నా జ్ఞాపకాలు, అనుభవాలను పోగుచేసుకోవటం ఉత్తమం. కంటికి కనిపించినవన్నీ కొనేస్తుంటే డబ్బు వృథాతోపాటు చెత్తలా పేరుకుపోతాయి. కొన్ని వస్తువులు తాత్కాలికంగా ఆనందం ఇవ్వొచ్చు. కానీ దీర్ఘకాలంలో ఉపయోగం లేదు.

- తక్కువతో.. మనకు నిజంగా ఏది అవసరం. ఏది కాదు అనే పూర్తి అవగాహన ఉన్నప్పుడే జీవితంలో విజయవంతమవుతామట. చెప్పులు, దుస్తులు ఇలా ఏ వస్తువైనా సరే అవసరం ఉన్న మేర, అన్ని కాలాలకు నప్పేవి కొనుక్కుంటే ఉపయోగం ఉంటుంది.
- పనికిరానివి తీసేసి.. ముందుగా మనకు అవసరం లేవనుకున్నవాటిని తొలగించండి. ఇల్లు ఎంత శుభ్రంగా, ఎంత తక్కువ సామానుతో ఉంటే అంత అందం మనకు అవసరంలేని వాటిని అవసరమైన వాళ్లకు ఇవ్వాలి. ఎక్కువ ఖర్చు పెడతున్నామనే అంచాన మనకు పూర్తిగా ఉండాలి. పెట్టుబడులపై దృష్టి పెట్టాలి. విలువ తెలిసుకుని.. ఏ వస్తువు కొన్నా దాంతో బహుళ ప్రయోజనాలుండేలా చూసుకోండి. ఉదాహరణకులిప్ టింట్ ఉందనుకోండి. దాన్ని చీక్స్‌పై బ్లష్ చేసుకోడానికి ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా కళ్ల మీద ఐషాడో గానూ వాడుకోవచ్చు. అలా ఏ వస్తువు కొన్నా ఆలోచించి కొంటే ఉత్తమం. ❑

# తినకపోయినా.. ఏమిటిలా !



తిన్నది కొంచెమే అయినా భుక్తాయాసం ! గంటలు గడుస్తున్నా కడుపులోని తిండి కదలని భావన. అలాగని భోజనం మానస్తే మరుసటి రోజుకి నీరసం. చాలాసార్లు తిండి పడలేదనుకుంటాం కదా! ఆహారవేళలు పాటించకపోవడం.. సరిపడని నిద్ర.. ఇలా దీనికి బోలెడు కారణాలు. ఈ కడుపుబ్బరం నుంచి ఉపశమనం కావాలా.. నిపుణుల సూచనలివిగో !

- తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు అనే సూత్రాన్ని పాటించడమే దీనికి మంచి మందు. అలాగే బాగా మెత్తగా నమిలి తినడం అలవాటు చేసుకుంటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఏమీ తోచక ఏదో ఒకటి తినడం.. ఎక్కువ కారం, నూనె, తీపి పదార్థాలు తీసుకోవడం వల్ల కూడా కడుపులో యాసిడ్లు తయారై కడుపుబ్బరానికి దారితీస్తాయి. కాబట్టి, వీటికి వీలైనంత దూరంగా ఉండండి.
- బీన్స్, చిక్కుడు, క్యాబేజీ, పచ్చి ఉల్లి పాయలు, క్యాలిఫ్లవర్, పచ్చి కూరగాయలు, కాఫీ, టీ, గ్లూటెన్ ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. బదులుగా కొబ్బరినీళ్లు, అనాస వంటివాటికి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. వీటిలోని పోషకాలు జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి.
- ద్రవపదార్థాలను తరచూ తీసుకోవడమూ మంచిదే! అయితే తినడానికి ముందు తినే సమయంలో మాత్రం మంచినీరు, జ్యూస్ వగైరా దూరంగా ఉంచండి. లేదంటే ఆరుగుదలపై ప్రభావం పడుతుంది. తిన్నాక కనీసం అరగంట వరకూ నీటిని తీసుకోకపోతే కడుపుబ్బరం దరిచేరదు.
- గ్యాస్ సమస్య ఉంటే ఉడికించని వాటికి దూరంగా ఉండటమే మేలు. కొద్దిరోజులపాటు తేలికగా అరిగే ఆహారం. పెరుగన్నానికి పరిమితమవండి. తిన్నది తేలిగ్గా జీర్ణమవడమే కాదు. మంచి బ్యార్టీరియా ఉత్పత్తీ పెరుగుతుంది. ఆహార వేళలు పాటించడం, నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం పూర్తిచేయడం వంటివీ సాయపడే అంశాలే. ఇంకా నడక, సైక్లింగ్, డ్యాన్స్.. నచ్చిన వ్యాయామానికీ రోజూ అరగంట చోటిస్తే ఏ కాలంలోనైనా కడుపుబ్బరానికి దూరంగా ఉండొచ్చు. ❑

# నీచు వాసనా.. పోయేదెలా ?



మాంసాహార వంటకాల పాత్రలను ఎంత శుభ్రం చేసినా వాసన పోదు. మరెలా అంటా?

- వెనిగర్‌కు మొండి మరకలు, జిడ్డు, దుర్వాసనలను తొలగించే శక్తి ఉంది. మాంసం వండిన పాత్రలను ముందు నీటితో శుభ్రం చేయండి. ఆపై కాస్త వెనిగర్ చల్లి కొంతసేపాగి వేడినీటితో కడిగితే సరి.
- నిమ్మలో కూడా వెనిగర్ లాగే యాసిడ్ గుణాలుంటాయి. నీటిలో నిమ్మరసం పిండి దాంతో పాత్రలను శుభ్రం చేయచ్చు. నిమ్మచెక్కతో రుద్దినా చాలు.
- బకెట్ నీళ్లల్లో బేకింగ్ సోడా వేసి దానిలో కడిగిన పాత్రలను ముంచి తీసినా దుర్వాసన రావు
- పాత్రలను నీటితో కడిగాక.. కాఫీపొడిలో కొద్దిగా నీరు, డిస్‌వాష్ లిక్విడ్ వేసి శుభ్రం చేస్తే వాసన పోతుంది.
- శనగపిండితో రుద్ది గోరువెచ్చని నీటితో గిన్నెలను కడిగి చూడండి. ఇదీ సత్ఫలితాన్నిచ్చేదే. ❑


**చెలిచిట్కా**



పప్పులను పెనంపై వేసి రెండు మూడు నిమిషాలు వేయించి, చల్లార్చి, గాలి చొరబడని డబ్బాలో వేసి మూత పెడితే చాలాకాలం నిల్వ ఉంటాయి. ❑

# మిల్క్ చాక్లెట్..

కాలం కరిగిపోతుంది. చాక్లెట్లు కూడా.. నోట్లో వేసుకుంటే కరిగిపోతాయి. చాక్లెట్లనగానే మనకు బయటినుంచి కొనుక్కుని రావడం మాత్రమే తెలుసు, కానీ కాస్త సమయం కరిగిస్తే.. ఇంట్లో కూడా తయారు చేసుకో వచ్చు. చాక్లెట్లతో పాటే తీపి జ్ఞాపకాలను కూడా చప్పరించే యొచ్చు. అదెలాగో చూడండి మరి!




**మిల్క్ చాక్లెట్... కావలసినవి..**

కోక పౌడర్ – 2 కప్పులు, చక్కెర– అరకప్పు, గోధుమ పిండి– పావు టీ స్పూన్ బటర్–ముప్పావుకప్పు, నీరు– కప్పు,

**తయారీ:** కోకో, బటర్‌ను ప్రాసెసర్‌లో మెత్తని పేస్టు చేయాలి. ఇప్పుడు పెనం వేడి చేసి పావు కప్పు నీరు పోసి వేడి చేసి అందులో కోకో, బటర్ మిశ్రమం పేస్ట్ ఉన్న పాత్రను ఉంచాలి. కోకో మిక్స్ బాగా కరిగిన తర్వాత ఆ పాత్రను నేరుగా స్టవ్ మీద పెట్టి వంట మీద కలుపుతూ వేడి చేయాలి? మరిగే స్థాయికి వచ్చిన తర్వాత దించేసి మిశ్రమాన్ని మిస్కర్‌తో బాగా చిలకాలి. ఇప్పుడు పాలను మరిగించి పిండి, చక్కెర వేసి కరిగే వరకు కలపాలి. ఇందులో కోకో మిశ్రమాన్ని చాకోటెల్ మౌల్ నుంచి వేరు చేయాలి. వెంటనే వేరుపడకపోతే ట్రేని గోరువెచ్చని నీటి మీద తేలేటట్లు కాలుగైదు సెకన్ల పాటు ఉంచితే చాక్‌లెట్‌లు ట్రే నుంచి విడివడుతాయి. ❑

# అసమాన సాధ్వి రుక్మిణి

లీలామానుషరూపుడైన శ్రీక్రిష్ణుడి భక్తురాలుగా రుక్మిణి ఆయనను ఆరాధించి, అన్యుని వివాహమాడని పడతి, భీష్మక మహారాజు పుత్రిక విదర్భ రాజైన ఆయన వద్దకు పలు ప్రదేశముల నుండి బ్రాహ్మణులువచ్చి శ్రీ క్రిష్ణుడి గురించి చెప్పే మహిమలు విన్న రుక్మిణి ఆయననే వరించాలనే నిర్ణయం తీసుకుంది. కానీ గొల్లవాడైన క్రిష్ణుడు ఏ విధంగానూ, తన సోదరిని వరించుటకు అర్హుడుకాడని రుక్మిణి సోదరుడైన రుక్మి తిరస్కరణలతో ద్వేషముతో చేది దేశపు రాజైన శిశుపాలునికి ఇచ్చి వివాహము చేయ పూనుకొనెను. ఈ విషయం గ్రహించిన రుక్మిణి మనస్తాపము చెంది, అన్న తనమాట వినడని తెలుసుకుని, అగ్నిద్యోతనుడు అనే బ్రాహ్మణునిచే శ్రీక్రిష్ణుడు తనను పరిణయమాడవలెనని లేఖ రాసి ఆయనకు అందచేసింది. ఆ బ్రాహ్మణుడు రుక్మిణి మనవాంఛని వద్దంటే ఆమె ప్రాణ త్యాగముకైనా వెనుదీయదని, ఆమె అనురక్తిని క్రిష్ణుడికి సమగ్రంగా విన్నవించాడు. ఆ సమయంలో శిశుపాలుడతో వివాహ ఏర్పాట్లుచేసి గౌరీ పూజకు తరలిస్తున్న రుక్మిణిని శ్రీ క్రిష్ణ భగవానుడు తన రథముపై ఆమెను తీసుకుపోయే ప్రయత్నంలో అడ్డుకున్న అన్న రుక్మిని పరాభవించి ఆయనను పారద్రోలాడు. ఆ తరువాత రుక్మిణీ కల్యాణం శ్రీ కృష్ణునితో జరిగి ఆమె ఆయన 8 మంది భార్యలలో పట్ట మహిషిగా కీర్తి పాత్రురాలై మహాభాగవత మహిళగా పూజలందుకుంది. పురాణకాలంలోనే రుక్మిణి ధైర్యంవహించి, తండ్రి అన్నల అభీష్టాన్ని కాదని తావలచిన వాడిని విభుడిగా చేసుకున్న సాహసి, మహిపతివ్రత. నారదుడు దేవ పారాజితం తెచ్చి శ్రీ క్రిష్ణుడికి ఇవ్వగా, ఆయన తన ప్రియసతి అయిన సత్యభామకు కాక పరమభక్తురాలైన రుక్మిణికే ఇవ్వడం ఒక భాగవత విశేషంగా అనుకోవాలి. అలాగే అహంకారంతో ఏకంగా భర్తనే నారధునికి అమ్మివేసిన సత్యభామని శ్రీ క్రిష్ణతులాభార ఘట్టంతో సంపదలకు తూగని ఆ భగవంతుడిని అవలీలగా ఒకే ఒక తులసీదళంతోతూచి, ఆయనను వశం చేసుకున్న తరుణి రుక్మిణి పాతివ్రత్యమహిమ. ఎంత చెప్పినా తరగనిది. సవతి సత్యభామ గర్వాన్ని సులువుగా అణచి వేసిన అతివ రుక్మిణి భక్తికి అవధులులేవు. గుజరాత్‌లోన, ద్వారక శ్రీ క్రిష్ణ దేవాలయానికి కొంత దూరంలో రుక్మిణి ఆలయం ఉంటుంది. ఆమెకి అలా జరగడానికి కారణం దూర్వాసుడి కోపకారణంగా చెబుతారు. రుక్మిణీ, కృష్ణుడు దూర్వాస మహామునితో, కలసి రథ ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలో దాహం వేసిన రుక్మిణి దూర్వాసుడికి మంచినీరు ఇవ్వని తరుణంలో ఆయన కోపించి



క్రిష్ణుడి ఆలయానికి దూరంగా ద్వారకలో రుక్మిణీ అమ్మవారి దేవాలయం ఉండేలా శపించాడనే కథనం ఉంది. ఆంధ్రమహాభాగమతంలో శ్రీ క్రిష్ణుడి దేవేరి, రుక్మిణి గాధలు ఆసక్తిదాయకం. పురాణ పుణ్యచరితంగా రిక్మిణీ కల్యాణం శుభప్రదం.

**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం

# పిల్లలకు భిన్న రుచులుంటాయి..

పిల్లల పెంపకం పెద్ద సవాలే అయినా.. అది బ్రహ్మవిద్య మాత్రం కాదు. మన పిల్లల్ని సమర్థంగా తీర్చిదిద్దాలనే పట్టుదల ఉంటే ఇక ఆ బాధ్యత నెరవేర్చడం సులువేనంటున్నారు మనోవిశ్లేషకులు. అందుకు కొన్ని సలహాలూ సూచనలూ కూడా ఇస్తున్నారు. చిన్నారుల్ని వృద్ధిలోకి తేవడానికి అవి ఎంతగా ఉపకరిస్తాయో మీరే చూడండి.

మీకు బలమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, పిల్లల ఆలోచనలు అందుకు విరుద్ధంగా ఉంటే అవి కూడా ఆలోచించండి. కేవలం మీరు నమ్మిన ప్రకారం లేదనే నెపంతో మాత్రం అభ్యంతరం చెప్పొద్దు. కన్నబిడ్డలైనా సరే భిన్న రుచులు ఉంటాయి కదా !



- నేర్చుకునే క్రమంలో పిల్లలకు కొన్ని సంగతులు అర్థం కాకపోవచ్చు. కొన్ని తప్పులు దొర్లొచ్చు. తికమక పడి కొన్ని పనులను వాయిదా వేయొచ్చు. అలాంటప్పుడు ఓర్పుగా, నేర్పుగా చెప్పాలి. క్రమంగా నైపుణ్యాలు అలవడతాయి. ఆవేశాలూ అసహనాలూ తెచ్చుకుంటే మరింత చేటే తప్ప లాభం లేదు.
- క్రమశిక్షణ పేరుతో ఎక్కువెక్కువ నియామాలు ఒకేసారి పెట్టొద్దు. ఏది మంచో, ఏది కాదో చెబుతుండండి. కానీ స్వేచ్ఛ కూడా అవసరమని మర్చిపోవద్దు. హానికరం కాదనుకున్న విషయాల్లో వాళ్ల కోరికలు, ఇష్టాలను వ్యతిరేకించొద్దు. ఆయా అంశాల పై
- అపసవ్యంగా ప్రవర్తించినప్పుడు కోపతాపాలు రావడం సహజమే. అలాంటప్పుడు తిట్టి కొట్టాలనుకోవద్దు. మెల్లగానే అర్థమయ్యేట్టు చెప్పండి. మాట వినకపోవడం వల్ల లేదా తొందరపాటు చర్య వల్ల ఎంత అనర్థమో, ఎన్ని నష్టాలో చెప్పండి. అందువల్ల ఇంకోసారి జాగ్రత్తగా ఉంటారు.
- భాషలో దోషాలు, వ్యక్తీకరణలో అపసవ్యత లాంటివి గమనించినప్పుడు హేళన చేయొద్దు. పరుషంగా మాట్లాడి గాయపరచొద్దు. ఆ లోటుపాట్లను సౌమ్యంగా చెప్పండి. ఆలోచించి మార్చుకుంటారు.
- చిన్నారి లంచ్ బాక్స్ తినకుండానే తిన్నానని చెప్పడం, హోంవర్క్ చేయకుండానే చేశాననడం, తోటి పిల్లలతో గిల్లికజ్జాలు, పాకెట్ మనీని దుర్వినియోగం చేసి పుస్తకం కొన్నానని చెప్పడం లాంటి అబద్ధాలెన్నో ఎదురవుతాయి. అలాంటప్పుడు దండించి ప్రయోజనం లేదు. మీ పట్ల భయం స్థానంలో భక్తి కలిగేలా చేశారనుకోండి. ఆ అబద్ధాల వెనుక చిన్నారుల అంతరంగం, నిస్సహాయత, దిగుళ్లూ దుఃఖాలూ అర్థమవుతాయి. స్నేహంగా ఉంటూనే సరిచేయాలి. ఆయా లోపాలను ఎలా చక్కబెట్టుకోవచ్చో అవగాహన కలిగిస్తే ముమ్ముందు నిజాయితీగా ఉంటారు. ❑

# ధోనీ బర్త్‌డేకు భారీ కటౌట్లు




**హైదరాబాద్:** మహేంద్రసింగ్‌ధోనీ అంటేనే మిస్టర్‌కూల్ అని అందరూ ఠక్కున చెపుతారు. ఈ కెప్టెన్సీ హీరో 42వ ఏట శుక్రవారం అడుగిడుతున్నాడు. ఈతనికి దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ ఆతని బర్త్‌డే వేడుకలకు భారీ ఏర్పాట్లుచేస్తున్నారు. టీమిండియా జెర్సీ బ్యాట్‌పట్టుకుని ఉన్న ధోనీ ఉన్న కటౌట్‌లను భారీ ఎత్తున ఏర్పాటుచేస్తున్నారు. నగరంలోని ఆర్టీసీక్రాస్‌రోడ్స్ ప్రాంతంలో 52 అడుగు లపొడవైన కటౌట్‌ను అభిమానులు ఏర్పాటుచేస్తున్నారు. ఇక అంధ్రప్రదేవ్‌లో కూడా 77 అడుగుల పొడవు ఉన్న ధోనీ కటౌట్‌ను ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఏపిలోనినం దిగామలో ఈకటౌట్ పెట్టినట్లుసమాచారం. సినీ హీరోలకు తీసిపోనివిధంగా ధోనీకి కటౌట్ ఏర్పాటుచేయడం ఆతనికి క్రేజ్ ఏంటనేది తెలుపుతోంది. ఇక క్రికెటర్లకు ఇప్పటివరకూ ఏర్పాటుచేసిన వాటిలో ఇదే అదిపెద్ద కటౌట్ అంటూఫ్యాన్స్ చెబుతున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ డ్రెస్‌లో ధోనీ ఉన్నట్లుగా ఈకటౌట్ ఉంది. దీనికి సంబంధించిన సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ కటౌట్‌లకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ధోనీ క్రేజ్ మామూలుగా లేదంటూ నెటిజన్లు కామెంట్లుచేస్తున్నారు. ధోనీ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచాడు. మిస్టర్‌కూల్‌ధోనీ సారథ్యంలో టీమిండియా 2007 టి20 ప్రపంచకప్, 2011 వన్డేప్రపంచకప్, 2103 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లు గెలిచింది. మూడు ఐసిసి టైటిళ్లను సాధించిన ఏకైక భారత కెప్టెన్‌గా ధోనీ కీర్తినార్జించాడు. 2004లో టీమిండియాలో కీపర్‌బ్యాటర్‌గా అరంగేట్రంచేసిన ధోనీ సుమారు 15ఏళ్లపాటుఅంతర్జాతీయ కెరీర్‌లో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. ధోనీ కెరీర్‌లో 90 టెస్టుల్లో 4876 పరుగులు, 350 వన్డేల్లో 10,773 పరుగులు, 98 టి20ల్లో 1617 పరుగులుచేసాడు.

# 350వ విక్టరీతో నొవాక్‌జకోవిచ్



**వింబుల్డన్:** అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 350వ విజయం సాధించి రోజర్‌ఫెదరర్, సెరెనా విలియమ్స్‌కు సమం అయ్యాడు. వింబుల్డన్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో థాంప్సన్‌పై 6-3, 7-6, 7-5 సెట్ల తేడాతో జకోవిచ్ గెలిచాడు. దీనితోమూడో రౌండ్‌కు చేరాడు. ఇప్పటివరకూ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో రోజర్ ఫెదరర్ 369 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. మ్యాచ్ తర్వాత జకోవిచ్ మాట్లాడుతూ వయసు గురించి తానెప్పుడూ పట్టించుకోలేదని, ఎల్లవేళలా కుర్రాడిగానే భావిస్తానని, నాపిల్లలే అలాగుర్తుచేస్తారని అన్నాడు. వారితో గడిపే సమయం ఎంతో బాగుంటుందని, వారిప్రేమ కల్మషం లేనిదన్నాడు. ప్రతిసారి టోర్నీ బరిలోకి దిగితే ఇప్పటికీ కుర్రాడిగానే భావించి ఆడతానన్నాడు. అప్పుడే రిఫ్రెషింగ్‌గా అనిపించి మరింత ఉత్సాహంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని జకోవిచ్ అన్నాడు.

# వందోటెస్టు రికార్డు సాధించిన స్టీవ్‌స్మిత్




**లండన్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో ఆస్ట్రేలియా కష్టాల్లోపడింది. లంచ్‌విరామసమయానికి ఆసీస్ నాలుగు వికెట్లనష్టానికి 91 పరుగులేచేసింది. మిచెల్‌మార్ష్ ఐదు ట్రావిస్‌హెడ్‌పదిపరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆసీస్ బ్యాటింగ్‌లో మార్నరస్‌లబుషేన్ 21, స్టీవ్‌స్మిత్ 22 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లుతీస్తే మార్క్‌వుడ్, క్రిస్‌వోక్స్ చెరొక వికెట్‌తీసారు. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్ ఇపుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండో టెస్టులో సెంచరీతో మెరిసాడు. మూడో టెస్టులో మాత్రం 22 పరుగులకే ఔట్‌అయ్యాడు. స్మిత్ ఔట్ అయినా అరుదైన రికార్డుసాధించాడు. యాషెస్ చరిత్రలో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో మూడోస్థానంలో నిలిచాడు. స్మిత్‌కంటేముందు ఆసీస్ దిగ్గజం అలెన్‌బోర్డర్ 3222 పరుగులు చేసిన రికార్డును స్మిత్ అధిగమించాడు. 3226 పరుగులు సాధించాడు. స్మిత్‌కంటేముందు జాక్‌హాబ్స్ 3636 రెండోస్థానంలో ఉంటే ప్రథమ స్థానంలో ఆస్ట్రేలియన్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 5028 పరుగులు చేసి ఎవ్వరూ సాధించలేనిస్థాయిలో ఉన్నాడు. కాగా స్మిత్‌కు ఇది వందో టెస్ట్‌మానయచ్. ఆసీస్‌తరపున ఈమైలురాయిని గతంలో14 మందిచేరుకోగా స్మిత్ 15వ క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. 100వ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి మరింత స్పెషల్‌గా మార్చుకోవాలని స్మిత్ ధీమాతో ఉన్నాడు. ఈమ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే సిరీస్‌నుసైతం సొంతంచేసుకుంటుంది. స్మిత్‌జట్టులోకి వచ్చాక ఆసీస్ ఇంగ్లండ్‌లోయాషెస్ సిరీస్ గెలిచిందిలేదు. దీనితో ఈమ్యాచ్‌లో ఎలాగైనాగెలిచి చిరకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని స్మిత్ భావిస్తున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకూ 99 టెస్టులు ఆడిన స్మిత్ 32 సెంచరీలు 37 అర్థసెంచరీల సాయంతో 59.56 సగటున 9113 పరుగులుచేసాడు.

# మార్క్‌వుడ్ షాట్‌కు ఖవాజా మైండ్ బ్లాంక్

## ఆసీస్ మూడో టెస్టులో ఆటతీరేవేరు

**లండన్:** ఇంగ్లండ్‌పేసర్ మార్క్‌వుడ్ షాట్‌కు ఉస్మాన్‌ఖవాజా మైండ్ బ్లాంక్ అయింది. యాషెస్ సిరీస్‌లోభాగంగా లీడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు మూడో టెస్టు ఆడుతున్నాయి. తొలిరోజు ఆటలోభాగంగా టాస్‌గెలిచిన స్టోక్స్ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. స్టోక్స్ నమ్మకాన్ని నిజంచేస్తూ ఇంగ్లండ్ బౌలర్లు తొలిసెషన్‌లోనే చెలరేగిపోయారు. లంచ్‌విరామసమయానికి నాలుగు వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బతీసారు. స్టువర్ట్ బ్రాడ్ రెండు వికెట్లు తీసినప్పటికీ హైలైట్ అయిందిమాత్రం మార్క్‌వుడ్ అనిచెప్పాలి. యాషెస్‌సిరీస్‌లో మార్క్‌వుడ్‌కు ఇదే తొలిమ్యాచ్. తొలిమ్యాచ్‌లోనే గంటకు 90 మైళ్ల వేగంతో బంతులు విసురుతూ ఆసీస్‌కు ఛాలెంజ్ విరుసుతున్నాడుఈనేపథ్యంలోనే



ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఔట్‌చేసిన విధానం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఖవాజాను ఔట్‌చేసిన 13వ ఓవర్‌లో మార్క్‌వుడ్ ప్రతి బంతిని గంటకు 90 మైళ్ల వేగంతో విసిరాడు. గుడ్‌లైన్ అండ్ లెంగ్త్‌తో వేసిన మార్క్‌వుడ్ చివరి బంతిని ఇన్‌స్వింగర్‌చేసాడు. బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని ఖవాజా కాళ్ల సందుల్లోనుంచి వెల్లి లెగ్‌స్టంప్‌ను గిరాటేసింది. 96.5 మైళ్ల వేగం అంటే గంటకు 152 కిలోమీటర్లవేగంతో వచ్చిన బంతి దెబ్బకు స్టంప్ ఎగిరి కిందపడింది. ఇక యాషెస్ సచరిత్రలో మార్క్‌వుడ్‌వేసిన బంతి రెండో ఫాస్టెస్ట్ డెలివరీగా నిలిచింది. అంతకుముందు ఆసీస్ స్టార్ మిచెల్ జాన్సన్ 2013 యాషెస్ సిరీస్‌లో గంటకు 97 మైళ్లవేగం అంటే 156.7 కిలోమీటర్లవేగంతో విసిరాడు. ఇప్పటికీ రికార్డు యాషెస్‌చరిత్రలో అలాగే ఉంది. అంతకుముందు స్టువర్ట్‌బ్రాడ్ వార్నర్‌ను నాలుగే నాలుగుపరుగులకు ఔట్‌చేసాడు. వందో టెస్టు ఆడుతున్న స్టీవ్‌స్మిత్ 22 పరుగులవద్ద ఔట్‌కాగా మార్నస్ లబుషేన్‌ను 21 పరుగులకు, క్రిస్‌వోక్స్ పెవిలియన్‌చేర్చాడు. లంచ్ అంనతరం బ్యాటింగ్ ఆరంభించిన ఆసీస్ మరో వికెట్ నష్టపోకుండా జాగ్రత్తగా ఆడుతోంది. ప్రస్తుతం 33 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 123 పరుగులుచేసింది మిచెల్‌మార్ష్ 30, ట్రావిస్‌హెడ్ 17పరుగులతో ఉన్నారు.

# విండీస్ టి20 జట్టులోకి తిలక్‌వర్మ!



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌కు వెళుతున్న భారత్ జట్టులో తొలిసారి తెలుగు కుర్రోడు తిలక్‌వర్మకు ఛాన్స్ లభించింది. బిసిసిఐ చీఫ్‌సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అజిత్ అగార్కర్‌జట్టు ఎంపికలో తనదైన మార్కుచూపించాడు. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతోకూడిన జట్టును ఎంపికచేసారు. సీనియర్ బ్యాటర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లిలకు మరోసారి టి20లనుంచి విశ్రాంతి కల్పించగా టీమిండియాకు హార్దిక్ పాండ్య నాయకత్వం వహించనున్నాడు. ఐపిఎల్ 2023లో ఆకట్టుకునేప్రదర్శనచేసిన యువప్లేయర్లు తిలక్‌వర్మ, యశస్వి జైస్వాల్‌లను వెస్టిండీస్‌తో టెస్టులకు కూడ ఆఎంపికచేయగా తిలక్‌వర్మకు మాత్రం టీమిండియానుంచి పిలుపు అందడం ఇదే తొలిసారి. గత ఐపిఎల్‌సీజన్‌లో రాజస్థాన్‌రాయల్స్ తరపున ఓపెనర్‌గా జైస్వాల్ చెలరేగిపోయాడు. ముంబయి ఇండియన్స్ విజయాల్లో తిలక్‌వర్మకీలకంగా ఉన్నాడు. యువపేసర్లు ముకేష్‌కుమార్, ఉమ్రాన్ మాలిక్‌లకు కూడా సెలక్టర్లు విండీస్ టూర్‌కు అవకాశం కల్పించారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన రుతురాజ్ గైక్వాడ్, రింకూసింగ్, జితేశ్‌శర్మ, నితీష్‌రాణాలకు మాత్రం నిరాశే ఎదురయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 3న ఇరుజట్ల మధ్య తొలి టి20 మ్యాచ్‌జరగనుంది. తర్వాత రెండు మ్యాచ్‌లు గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలోను, చివరి రెండుమ్యాచ్‌లె ఫ్లోరిడాలోజరగనున్నాయి.

# అంతర్జాతీయ క్రికెట్‌కు బంగ్లా కెప్టెన్ గుడ్‌బై




**ఢాకా:** మూడునెలల్లో వన్డేప్రపంచకప్‌జరగనుండగా అర్హతసాధించి, జట్లు ఆటగాళ్లను సమాయత్తం చేస్తుంటే కొన్ని జట్లు క్వాలిఫయర్స్‌తో తలపడుతున్నాయి. ఈసమయంలో బంగ్లాదేశ్ వన్డే జట్టు కెప్టెన్ తమిమ్ ఇక్బాల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వీడ్కోలుపలుకుతున్నట్లుప్రకటించాడు. దీనితో బంగ్లాక్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిప్రకారం బంగ్లాదేశ్ 17 పరుగుల తేడాతో ఓడింది. మ్యాచ్ తర్వాత మీడియాతో తమిమ్ భావోద్వేగానికి గురయ్యాడు. తమ జట్టుకు కొత్తకెప్టెన్‌ను ఎంపికచేయాల్సిన తరుణం వచ్చిందన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. తమిమ్ ఇక్బాల్‌స్థానంలో కొత్తకెప్టెన్‌ను బంగ్లా క్రికెట్‌బోర్డు ఇంకా ప్రకటించలేదు. మళ్లీ షకిబ్ అల్‌హసన్‌కుగాని లిటన్‌దాస్‌కు కానీ కెప్టెన్సీ దక్కే ఛాన్స్ ఉంది. బంగ్లా ఆఫ్ఘనిస్తాన్ రెండోవన్డే మ్యాచ్ జులై 8న జరగనుంది. బంగ్లాదేశ్‌జట్టుకు 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తమిమ్ ఇక్బాల్ అనతికాలంలో స్టార్‌గా ఎదిగాడు. అదే ఏడాదిజరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంలో తమిమ్ కీలక పాత్రపోషించాడు. గత ఏడాది ఇదే సమయంలో అంతర్జాతీయ టి20 కెరీర్‌కు వీడ్కోలుపలికాడు. ఇప్పటివరకూ 70 టెస్టులు, 241 వన్డేలు, 78 టి20లను ఆడి మొత్తం 15వేలకుపైగా పరుగులుచేసాడు. అంతర్జాతీయంగా ప్రస్తుతం యాక్టివ్‌క్రికెటర్లలో వన్డేల్లో అత్యధికపరుగులుచేసిన మూడో ఆటగాడు తమిమ్‌ఇక్బాల్. కోహ్లీ 12,898, రోహిత్‌శర్మ 9825 పరుగులుమాత్రమేచేసారు.

# లిక్విడిటీ కోసం అదానీ వాటాల కుదింపు



**ముంబై, జులై 6:** చాలా కాలంగా అదానీ గ్రూప్ నిధుల కోసం వేటాడుతూనే ఉంది. హిండెన్‌బర్గ్ నివేదికతో కొన్నిరుణాలను ముందస్తుగా చెల్లించడంతో నిధులు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇతర వ్యాపార యూనిట్లలో పెట్టుబడి పెట్టడానికి లిక్విడిటీ బఫర్‌ను రూపొందించడానికి గ్రూప్ ప్రమోటర్లు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో అదానీ కంపెనీలో తమకు ఉన్న హోల్డింగ్‌లను తగ్గించడాన్ని కొనసాగించడంపై దృష్టి సారిస్తున్నారు. అదానీ ప్రమోటర్లు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్ల విలువైన హోల్డింగ్‌లను అమెరికాకు చెందిన జిక్యూజి భాగస్వాములకు విక్రయించారు. సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సి న పశ్చిమాసియా ఆధారిత ఫండ్‌తో చర్చలతో సహా అదనపు వాటాల విక్రయం గురించి వారు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లతో చర్చలు జరుపుతున్నారు. ప్రైమరీ అండ్‌సెకండరీ సేల్ ప్రాతిపదికన వాటాల విక్రయం చేయాలని ప్రమోటర్లు సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు అంతర్గత తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చితపెట్టుబడి వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరాలకు తగిన నగదు నిల్వలు ఉండేలా చూసుకునే క్రమంలో ఈ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది. తద్వారా లిక్విడిటీ బఫర్ కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, వివిధ కంపెనీలలో ఈక్విటీని నింపడానికి, కంపెనీలు రుణంపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఉపయోగించపడుతుందని వారు భావిస్తున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎసిసి లిమిటెడ్ మినహా అన్ని గ్రూప్ లిస్టెడ్‌కంపెనీల్లో అదానీ కుటుంబానికి 60శాతానికిపైగా వాటాలున్నాయి.

# టాటా గ్రూప్‌లో 38 మంది తొలగింపు

**ముంబై, జులై 6:** క్రమశిక్షణ విషయంలో అసలు రాజీపడని సంస్థ టాటా గ్రూప్. గత నెలలో ఉద్యోగాలు పొందేందుకు కొందరు తాయిలాలు తీసుకున్న విషయం బయటకు రావడంతో టిసిఎస్ చర్యలు చేపట్టింది. దేశీయ స్టీల్ దిగ్గజం టాటా స్టీల్ గత ఆర్థిక సంవత్సరంలో దుష్ప్రవర్తనకు పాల్పడిన 38 మంది ఉద్యోగులను తొలగించిందని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కంపెనీ ఎజిఎంలో తెలిపారు.




వీరిలో 35 మంది సైతిక ప్రవర్తన కారణంగా తొలగించబడగా, మిగిలిన ముగ్గురిని లైంగిక దుష్ప్రవర్తన కారణంగా ఉద్యోగాల నుంచి టాటా స్టీల్ తొలగించిందని వెల్లడించారు. విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత లోపాలను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లామని టాటా గ్రూప్ చైర్మన్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 875 ఫిర్యాదులు అందగా వాటిలో 158 విజిల్‌బ్లోయర్‌లకు సంబంధించినవి. 48 భద్రతకు, 669 హెచ్‌ఆర్ అండ్ ప్రవర్తన సంబంధమైనవిగా వెల్లడైంది. ఉద్యోగులు తాము ఎదుర్కొనే ఎలాంటి సమస్య గురించైనా ఫిర్యాదు చేసేందుకు తాము ప్రోత్సహిస్తున్నామని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా వెల్లడించారు. గత కొన్ని వారాలుగా టాటా గ్రూప్ కంపెనీ అయిన టిసిఎస్‌లో 100 కోట్ల రూపాయలకుపైగా విలువైన ఉద్యోగాల కుంభకోణం బయటపడిన సంగతి విదితమే. ఆర్‌ఎంజి గ్లోబల్ హెడ్, ఇఎస్ చక్రవర్తి, ఇతర ఉన్నత హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాలకు బదులుగా స్టాఫింగ్ సంస్థల నుంచి కమీషన్‌లను స్వీకరిస్తున్నట్లు కంపెనీలోని ఒక విజిల్‌బ్లోయర్ కంపెనీ సిఇఒ, సిఒఒకి లేఖ రాయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో టిసిఎస్ ఆరు స్టాఫింగ్ సంస్థలపై వేటు వేసింది.


# 37% పెరిగిన పేటిఎం లాభాలు

**న్యూఢిల్లీ, జులై 6:** పేటిఎం బ్రాండ్ ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రోత్సాహక పనితీరు ప్రదర్శించింది. ఏప్రిల్-జూన్‌లో స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) 37శాతం పెరిగి రూ.4.05 లక్షల కోట్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.2.96 లక్షల కోట్లుగా నమోదైంది. కంపెనీ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాపారస్తులకు జరిగిన చెల్లింపుల విలువను జిఎంవిగా పేర్కొనే విషయం విదితమే. కాగా పేటిఎం ద్వారా పంపిణీ అయిన రుణాలు 2.5 రెట్లు పెరిగి 14,845 కోట్ల రూపాయలకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో 5,554 కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ కాగా, వీటి పరిమాణం కూడా 85 లక్షల నుంచి 51శాతం పెరిగి 1.28 కోట్ల రూపాయలకు చేరినట్లు తెలియచేసింది.





# లక్షలు దాటుతున్న మెటా థ్రెడ్స్ యూజర్లు

**వాషింగ్టన్, జులై 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అధీనంలోని ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ 'ట్విట్టర్'కి పోటీగా సోషల్ మీడియా దిగ్గజం మెటా ఓ కొత్త యాప్‌ను పరిచయం చేసిన విషయం విదితమే. థ్రెడ్స్ పేరుతో విడుదలైన ఈ యాప్ ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రస్తుతం ఐఒఎస్, ఆండ్రాయిడ్ వినియోగదారులు ఉపయోగించవచ్చు. నివేదికల ప్రకారం, థ్రెడ్స్ యాప్ విడుదలైన కేవలం 2 గంటల్లో 20 లక్షల మంది, 4 గంటల్లో 50 లక్షల మంది అకౌంట్స్ ఓపెన్ చేశారు. ఈ విషయాన్ని మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా వెల్లడించారు. ట్విట్టర్ మాదిరిగా ఉండే ఫీచర్స్ కలిగిన మెటా కొత్త యాప్ ఇన్‌స్టాగ్రామ్‌ను అనుసంధానంగా ఉంటుంది. కావున ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు తమ యూజర్ నేమ్ కొనసాగించొచ్చు. పరిస్థితులను చూస్తుంటే థ్రెడ్స్ యాప్ ఖాతాదారుల సంఖ్య త్వరలోనే ట్విట్టర్‌ను అధిగమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న అకౌంట్స్ కొత్త యాప్‌లోనూ అనుసరించే అవకాశం ఉంది.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 6:** దేశీయ సాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. తాజాగా మరో సరికొత్త మైలు రాయిని అందుకున్నాయి. రిలయన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ముందుకు నడిపించాయి. దీంతో బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.300 లక్షల కోట్లు దాటింది. చివరికి సెన్సెక్స్ 339.60 పాయింట్లు పెరిగి 65,785.64 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 98.80 పాయింట్లు పెరిగి 19,497.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25 పైసలు పెరిగి 82.50 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెంకో గోల్డ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. చివరి రోజైన గురువారం మార్కెట్ ముగిసే సమయానికి 59 రెట్ల అధికంగా బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబి కేటగిరీలో 137 రెట్లు, ఎన్ఐఐ కోటాలో 62 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 14 రెట్లు చొప్పున బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా రూ.405 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.301-317గా కంపెనీ నిర్ణయించింది.



# ప్రభుత్వానికి బ్యాంకు ఆఫ్ ఇండియా డివిడెండ్


**న్యూఢిల్లీ, జులై 6:** గత ఆర్థిక సంవత్సరానికి గాను పిఎస్‌యు, బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఒఐ) ప్రభుత్వానికి డివిడెండ్ చెల్లించింది. షేరుకి రూ.2 చొప్పున ప్రభుత్వానికి రూ.668 కోట్లకుపైగా అందించింది. బ్యాంకు ఎండి రజనీష్ కర్ణాటక ఆర్థిక సర్వీసుల కార్యదర్శి వివేక్ జోషి సమక్షంలో డివిడెండ్ చెక్కును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అందచేశారు. 2023 మే 30న బ్యాంకు డైరెక్టర్ల బోర్డు షేరుకి 20 శాతం చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు అంగీకరించింది. గతేడాది బిఒఐ నికర లాభం 18శాతానికిపైగా పెరిగి 4,023 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు యేడాదిలో 3,405 కోట్ల రూపాయలు మాత్రమే ఆర్జించింది. మార్చితో ముగిసిన గతేడాది బ్యాంకు నిర్వహణ లాభం 34శాతం పెరిగి 9,988 కోట్ల రూపాయలకు చేరింది.




# వాణిజ్యం

## ఫార్మసీ బిజినెస్‌లోకి రిలయన్స్!

**న్యూఢిల్లీ, జులై 6:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని భారీ వ్యాపార సమ్మేళనం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వివిధ రంగాలకు విస్తరిస్తోంది. పెద్ద పెద్ద అంతర్జాతీయ బ్రాండ్‌లను భారత్‌కు తీసుకొస్తోంది. వాటితో భాగస్వామ్యం చేసుకుని విభిన్న వ్యాపారాల్లోకి అడుగు పెడుతోంది. ఈ సారి యుకెకి చెందిన వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనే భారీ ఫార్మాస్యూటికల్ కంపెనీతో ఒప్పందాన్ని చేసుకుంటోంది. వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనేది యునైటెడ్ కింగ్‌డమ్ కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీ ఓలియన్ డాలర్ల కంపెనీ. దీన్ని కొనుగోలు చేసిన మెడికల్ స్టోర్‌లు, ఫార్మా వ్యాపారాన్ని భారతదేశానికి తీసుకురావడానికి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎత్తుగడలు వేస్తోంది. ఈ మేరకు వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని దానికి సంబంధించిన అంతర్జాతీయ మెడిస్టోర్‌లను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం యుకే కంపెనీకి అంబానీ భారీ మొత్తంలోనే ఆఫర్ చేసినట్లు ఒక నివేదిక వెల్లడించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ బ్రిటన్, యుఎస్‌లో ఉన్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ చైన్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి యుఎస్ ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐఎన్‌సి సంస్థతో ఒక కన్సార్టియంను ఏర్పాటు చేస్తోంది. ఫార్మా బ్రాండ్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి వాల్‌గ్రీన్స్‌తో భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్న రిలయన్స్, ఇందుకోసం భారీ మొత్తాన్ని ముట్టజెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాల్‌గ్రీన్స్ కంపెనీ విలువ సుమారు 6.5 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారతీయ కరెన్సీలో దాదాపు రూ.53,600 కోట్లు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.